నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 28 జూలై 2023
1

పోలీసుల చొరవ.. రహదారిపై చెట్టు తొలగింపు



నవతెలంగాణ-ఆత్మకూర్

భారీ వర్షాలకు ఆత్మకూర్ మండల కేంద్రం నుండి తిరుమలగిరి గ్రామానికి వెళ్లే రహదారి పై చెట్టు పడి పోయింది. వెంటనే పోలీసులు చొరవ చూపారు. ఎస్సైలు ప్రసాద్,రాజేష్ రెడ్డి,పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకుని చెట్టును కొట్టించి పక్కకు తొలగింపజేశారు. సీఐ రవిరాజు ఆధ్వర్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి మండలంలోని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను, చెరువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. వర్షానికి గూడెప్పాడ్ నుండి పరకాలకు వెళ్లే రహదారిపై విట్స్ కళాశాల ముందు పడిపోయిన యాడ్స్ బోర్డును బాటసారులకు ఇబ్బంది కలుగకుండా బాటసా రుల సహాయంతొ రోడ్డు ప్రక్కన పెట్టించిన 100 డయల్, పోలీస్ సిబ్బంది పట్ల మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. పోలీస్ సిబ్బంది అలువాల రమేష్, శ్రీనివాస్,కర్నాకర్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పూసుకువెల్లి గ్రామాలకు నీరు చేరిక

కాళేశ్వరంలో పునరావాస కేంద్రాన్ని తరలింపు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపురం మండలంలోని గోదావరి పరివాహ ప్రాంతమైన పూసుకు పెళ్లి గ్రామానికి గురువారం సాయంత్రం నీరు చేరింది. దీంతో గ్రామ ప్రజలను కాళేశ్వరం పునరావాస కేంద్రానికి తరలించి అధికారులు భోజనం ఏర్పాట్లు చేశారు.

తడిసి ముద్దైన ఉమ్మడి వరంగల్ జిల్లా

పోటెత్తిన వరద..
వరంగల్, హన్మకొండ జలమయం
జలదిగ్బంధంలో గ్రామాలు
స్థంబించిన రాకపోకలు
పొంగిపొర్లుతున్న ప్రాజెక్టులు
ముంపుకు గురైన మురికివాడలు
ముంపు ప్రాంతాలలో పర్యటించిన మంత్రులు, అధికారులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

మూడు రోజులుగా కురుస్తున్న అతిబారీ వర్షాలతో ఉమ్మడి వరంగల్ జిల్లా తడిసి ముద్దైంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గోదావరి నది పరవళ్ల తొక్కుతోంది. ఈ రెండు జిల్లాల్లో అటవీ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వాజేడు మండలంలో బొగతా జలపాతంలో చిక్కుకున్న 80 మంది పర్యాటకులను ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం రెస్క్యూ టీంతో వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొరంచ వాగులో చిక్కుకున్న నైన్‌పాక గ్రామానికి చెందిన ఆరుగురిని హెలీకాప్టర్‌లో రక్షించారు. వరద పరిస్థితిని సీఎం కేసీఆర్, సీఎస్ శాంతకుమారి సమీక్షించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రామప్ప, లక్నవరం, పాకాల, చలివాగు, ఘనపురం, మల్లూరు రిజర్వాయర్లు అలుగుపారుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో ఉమ్మడి జిలాల వ్యాప్తంగా అనేక చోట్ల రాకపోకాలు స్తంభించిపోయాయి. వరంగల్, హన్మకొండ నగరాలు జలమయ మయ్యాయి. పలుకాలనీలు మునిగిపోయాయి. నాలాలు పొంగి



పొర్లి కాలనీలను ముంచెత్తాయి. వరంగల్ పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి.ప్రావిణ్య అత్యవసర పని ఉంటే తప్ప ఇంటి నుంచి బయటికి రాకూడదని ప్రజలను హెచ్చరించారు. వరంగల్, హన్మకొండ ముంపు ప్రాంతాల్లో మంత్రులు దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, పోలీసు కమిషనర్ రంగనాథ్, జిల్లా కలెక్టర్ పర్యటించారు. నగరంలో పలుచోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలను ఆయా కేంద్రాలకు తరలించారు.

పలు ప్రాంతాలు జలమయం

భూపాలపల్లి జిల్లాలో మొరంచవాగు పొంగిపొర్లడంతో మొరంచవాగు గ్రామం వరదమయమైంది. దీంతో అధికారులు అప్రమత్తమై వారిని ఆ గ్రామం నుంచి 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చిట్యాల మండలం నైన్‌పాక గ్రామానికి చెందిన ఆరుగురు వాగులో చిక్కుకోగా వారిని హెలికాప్టర్ ద్వారా రక్షించారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో మానేరు వరద ఉధృతికి తహశీల్దారు కార్యాలయం మునిగి పో యింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. సమ్మక్క, సారలమ్మ గద్దెలు సైతం వరదలో మునిగిపోయాయి. మేడారం



గోదావరి పరవళ్లు

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి 13.94 మీటర్లకు చేరింది. 14.82 మీటర్లకు అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. కన్నాయిగూడెం మండలం సమ్మక్క బ్యారేజీకి 7,30,000 క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లోగా చేరుతుంది. 59 గేట్లను తెరిచి ఈ వరదను దిగువ ప్రాంతాలకు వదిలారు. వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి నీటి మట్టం 14.9 మీటర్లకు చేరింది. వాజేడు మండలంలోని బోగతా జలపాతానికి వెల్లొద్దని పర్యాటకులకు హెచ్చరికలు జారీ చేసినా వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన సుమారు 80 మంది పర్యాటకులు బొగతా జలపాతానికి చేరుకున్నారు. ఈ విషయం తెలియగానే ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం రెస్క్యూ టీంతో వెళ్లి వారిని రక్షించారు.

గ్రామానికి చెందిన 16 మంది జంపన్న వాగులో చిక్కుకోగా రెస్క్యూ టీం రక్షించింది. ప్రాజెక్టు నగర్‌ను వరద ముంచెత్తడంతో ఆ గ్రామస్తులు సమీపంలోని గుట్టపైకి వెళ్లి సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారు.

జలదిగ్బంధంలో వరంగల్, హన్మకొండ

వరంగల్, హన్మకొండ నగరాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నగరం యావత్తు జలమయమైంది. నగరంలోని అనేక కాలనీలు వరద ముంపుకు గురై ఇండ్లలోకి వరదచేరడంతో నగరవాసులు తీవ్ర ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. భద్రకాళి చెరువు, వడ్డెపల్లి, చిన్నవడ్డెపల్లి చెరువుల్లో భారీ వరద చేరడంతో అలుగుపారుతున్నాయి. వడ్డెపల్లి చెరువు గరిష్ట నీటిమట్టానికి వరద చేరడంతో న్యూ ఢిల్లీ రైల్వే మార్గంపైకి వరద చేరింది. దీంతో రైల్వే అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ రైళ్లను నిలిపివేసి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. బొందివాగు ఉప్పొంగ డంతో హంటర్‌రోడ్డు పరిసర ప్రాంతాలు, ఆ ప్రాం తాల కాలనీలు వరదమయమయ్యాయి. హన్మకొం డలోని తహసీల్దార్ కార్యాలయం నీటమునిగింది. భద్రకాళి చెరువు మత్తడి పడడంతో కాపువాడ, ములుగురోడ్డు, కాకతీయ కాలనీ, పెద్దమ్మగడ్డ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. వడ్డెపల్లి చెరువుకు మత్తడి పడడంతో వడ్డెపల్లి, పరిమళకాలనీ, జవహర్‌కాలనీ, సప్తగిరి కాలనీ, ప్రశాంత్‌నగర్, బ్యాంకు కాలనీ వరద ముంపుకు గురయ్యాయి. నయీంనగర్ నాలా ఉప్పొంగడంతో అమరావతి నగర్, టీవి టవర్, సమ్మయ్య నగర్, కిషన్‌పుర, పోచ మ్మకుంట తదితర ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు చేరింది. వడ్డెపల్లి చెరువు వరదకట్ట సమీపం లోని సిద్ధార్థనగర్‌లోకి భారీ వరద చేరింది. ఇటీవల నిర్మించిన నాలా ఎత్తులో నిర్మించడంతో దాని దిగువన ఉన్న డ్రైనేజీల నుంచి వచ్చే వరద ఇటీవల నిర్మించిన నాలాలోకి వెల్లడం లేదు. దీంతో ప్లాట్లు సమీపంలోని ఇండ్లలోకి వరద నీరు చేరింది. హంటర్‌రోడ్డు, ఉర్సు జంక్షన్, హన్మకొండ చౌరస్తా, శివనగర్, వరంగల్ అండర్ రైల్వేగేటు ప్రాంతం, సుబేదారి బ్యాంకు కాలనీ ప్రాంతంతో పాటు పలు ప్రాంతాలు వరదమయమయ్యాయి. సీపీఐ, సీపీఐ(ఎం) వేసిన గుడిసె కేంద్రాలు వరద ముంపుకు గురయ్యా యి. గోపాల్‌పూర్, నిమ్మాయచెరువు, కోట చెరువు, బందం చెరువు, పెగడపల్లి వరద ముంపుకు గుర య్యాయి. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరెందర్ నివాసం ఉంటున్న శివనగర్‌లో భారీ వరద చేరింది.

స్తంబించిన రాకపోకలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చెరువులు, కుంటలు మత్తడి పడడం, వాగులు వంకలు పొంగిపొర్లడంతో జాతీయ రహదారులతో పాటు ప్రధాన రహదారులపైకి వరద చేరింది. దీంతో రాకపోకలు స్తంబించి పోయాయి. హన్మకొండ నుంచి ములుగు, పరకాల, పరకాల నుంచి ములుగు, భూపాలపల్లి, హన్మకొండ నుంచి కరీంనగర్, వరంగల్ నుంచి వర్ధన్నపేటతో పాటు మండల కేంద్రాల నుంచి గ్రామాలకు కూడా రాకపోకలు నిలిచిపోయాయి. హన్మకొండ, హసన్‌పర్తి ప్రధాన రహదారి చింతగట్టు వద్ద వరద చేరడంతో ఆర్‌టీసీ బస్సుతో పాటు ఒక కారు వరదలో చిక్కుకున్నాయి. వారిని పోలీసులు, కార్పోరేషన్ సిబ్బంది బస్సు, కారులోని ప్రయాణికులను క్షేమంగా తీసుకువచ్చారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ చెరువు ఉధృతంగా ప్రవహించడంతో 163 జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా పస్రా నుంచి ఏటూరునాగారం, ములుగు నుంచి పస్రా మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని అటవీ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పోలీసు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా చెరువులు, కుంటలు పొంగిపొ ర్లుతున్న ప్రాంతాలలో గస్తీ నిర్వహించి వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకున్నారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు

మరో మూడు రోజుల పాటు బారీ నుంచి అతిభారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇందులో భాగంగా వరంగల్, హన్మకొండ, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్టు కొనసాగుతుంది. ఈ క్రమంలో శుక్రవారం రోజు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు.

ముంపు ప్రాంతాల్లో మంత్రులు, అధికారులబ పర్యటన



వరంగల్, హన్మకొండ నగరాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ధర్మసాగర్ మండలం రాంపూర్ ప్రాంతంలో 163వ జాతీ య రహదారిపై వరద చేరడాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ స్వయంగా పరిశీలించారు. వరద నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. మంత్రి దయాకర్‌రావు, హన్మకొండ, వరంగల్ ముంపు ప్రాంతాలను సందర్శించారు. వారి వెంట ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌తో పాటు హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యలున్నారు. మేయర్ గుండు సుధారాణి, వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ ముంపు ప్రాంతాలను సందర్శించి అధికారులను అప్రమత్తంగా ఉండి బాదితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలను ఆదేశించారు.



ఏజెన్సీ అతలాకుతులం

తెగిపోయిన బంధాల ఎర్ర చెరువు
ఆటో డ్రైవర్ భార్య, ఇద్దరు పిల్లలు గల్లంతు,
మూగజీవాలు మృత్యువాత
16 మంది చిరు వ్యాపారులను కాపాడిన రెస్క్యూ టీం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తాడ్వాయి మండలంలోని మేడారం జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చింది. వరద నీరు గ్రామాల్లోకి చేరుకొని మేడారం, నార్లాపూర్, పడిగాపూర్, ఎలుబాక, కాల్వపల్లి, కన్నెపల్లి, ఊరటం, గోనెపల్లి పలు ఆదివాసి గిరిజన గ్రామాలు జలదిగ్బంధనం చేశాయి. కాల్వపల్లి గ్రామం, నార్లపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎల్బాక, పడిగాపూర్, గ్రామాలు పూర్తిగా జలమయమయ్యాయి. ప్రాజెక్ట్ నగర్ గ్రామం లో ఆటో డ్రైవర్ రహీం భార్య ఇద్దరు పిల్లలు గల్లంత య్యారు. బంధాల ఏజెన్సీలో ఎర్ర చెరువు (కొత్త చెరువు) ప్రవాహానికి కొట్టు కుపోయింది. నాని లక్ష్మయ్య, నాలి జయబాబు, రాంబాబు, సూరయ్య, చిన్న లక్ష్మయ్య, పెద్ద లక్ష్మయ్య, ఆగబోయిన సుధాకర్, నాలి రామారావు, పోచాపూర్ గ్రామానికి చెందిన అల్లెం పెద్ద బాలయ్య, జిగట రమేష్, వాసం రవి, రామయ్య రైతు లకు చెందిన పశువులు మత్యువాతపడ్డాయి. లింగాల బంధాల గ్రామపంచాయతీ ఏజెన్సీలో లక్షల విలువ చేసే జొన్న పంట దెబ్బతింది. లింగాలలో పిడుగు పడి నూనెం రామయ్య కు చెందిన పశువులు మత్యువాత పడ్డాయి. జడ్పీ చైర్మన్ నాగజ్యోతి ముంపు ప్రాంతాలను పరిశీలిస్తూ పోలీసు, రెవెన్యూ, వాతావరణ శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నారు. మేడారంలో హరిత హెూటల్ వాణిజ్య వ్యాపారాలు పూర్తిగా మునిగిపోయాయి. మేడారం గద్దెల వరకు వరద నీరు చేరుకుంది. లింగాల స్తూపం నుండి బోటిలింగాల మీదుగా గుండాలకు వేసిన డబుల్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. కాటాపూర్ లో రామాలయం, పెరిక వాడ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్రాస్ రోడ్డు వద్ద పలు ఇండ్లు దెబ్బతిన్నాయి. జంపన్నవాగు ప్రాంతంలో చిక్కు కున్న చిరు వ్యాపారులు, వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన స్థానికులను స్థానిక తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ స్థానిక అధికారులు మేడారం సర్పంచ్ చిడం బాబురావు, నార్లాపూర్ సర్పంచ్ చిన్నక్క, ఊరటం సర్పంచ్ గొంది శ్రీధర్, తదితరుల చొరవతో ఎన్‌డిఆర్ఎస్ (రెస్క్యూ టీం) బందాలు చేరుకొని 16 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

జలదిగ్బంధనంలో మేడారం

మేడారం... జాతర సమయంలో జన జాతరగా ఉంటే నేడు భారీ వర్షాల కారణంగా జల జాతరగా మారింది. వరద నీరు మేడారం గద్దెల ప్రాంతానికి చేరుకుంది. దీంతోమేడారం రెడ్డిగూడెం పోరాటం కన్నెపల్లి పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. సమ్మక్క సారలమ్మ జాతర వద్ద వ్యాపార సముదాయాలు మొత్తం నీట మునిగి నష్టాన్ని మిగిల్చాయి. మేడారం ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్, మీడియా పాయింట్ ఏరియాలో కూడా భారీ స్థాయిలో నీరు చేరింది. మేడారం వ్యాపారులు ప్రజలు నార్లాపూర్ లేదా వరంగల్ మార్గంలో రావడానికి జంపన్న వాగు అడ్డు రావడంతో ఇబ్బంది పడుతున్నారు.

ఉగ్రరూపం దాల్చిన మోరంచ వాగు

జలదిగ్బంధంలో గ్రామస్తులు...
వరదల్లో చిక్కుకున్న 6గురిని
రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం
పరిస్తితిని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తు న్నాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపో గా చాలా ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామం జలదిగ్బంధమైంది. ఈ క్రమంలో భారీ వరదలపై వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిని కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కరుణాకర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు ఎప్పటికప్పుడు, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మోరంచ పల్లిలో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు హెలికాప్టర్‌ను పంపించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ మిలటరీ అధికారులతో సీఎస్ శాంతికుమారి సంప్రదింపులు జరిపి సహాయక చర్యల్లో హెలికాప్టర్‌ని వినియోగించారు. కాగా బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని మొరంచవాగు ఉగ్రరూపం దాల్చింది. భూపాలపల్లి -పరకాల ప్రధాన రహదారిపై మొరంచపల్లి వద్ద సుమారు 15 అడుగుల ఎత్తులో ఉధతంగా ప్రవహిస్తోంది. వరద నీరు ఇండ్లలోకి చేరడంతో బాధితులు బిల్డింగ్‌లు, చెట్లపైకి ఎక్కి ప్రాణాలను రక్షించు కున్నారు. అంతకంతకు వరద ప్రవాహం పెరిగిపోవడంతో భయాందోళనలకు గురయ్యారు. గ్రామంలో1500 మంది ప్రజలు వరదల నుంచి తమను కాపాడాలంటూ సోషల్ మీడియా ద్వారా వేడుకున్నారు. గ్రామంలోని బాధితులు, చిట్యాల మండలం నైన్ పాక మోరంచవాగులో చిక్కుకున్న బాధితులను కాపాడడానికి రెండు హెలికాప్టర్లు













కావాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. ఆయన ఆదేశాలతో వరదల్లో చిక్కుకున్న ఆరుగురినిరెండు హెలికాప్టర్ల ద్వారా ఎన్డీఆర్ఎఫ్ బృందం సురక్షితంగా వరంగల్‌కు చేర్చి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడారు.

పులిహోర, తాగు నీరు పంపిణీ..

మోరంచపల్లి వరద నీటిలో చిక్కుకున్న బాధితుల కోసం ప్రత్యేకంగా ఆహారంతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు భూపాలపల్లి జిల్లా అధికారులు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల ద్వారా బయటకు వచ్చిన వారికి వెంటనే ఆహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి పంపిణీ చేశారు. వరద నీటిలో చిక్కుకున్న వారిని ఇండ్లపైకి తరలించి తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించారు. వారికి కూడా ఆహారం, తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. గ్రామస్థులందరిని సురక్షిత ప్రాంతాల్లో ఉంచేందుకు రెస్క్యూ టీం ప్రత్యేక దృష్టి సారించింది.

జాతీయ రహదారిపై నిలిచిన రాకపోకలు..

మొరంచ ఉగ్రరూపం దాల్చడంతో భూపాలపల్లి పరకాల జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం ట్రాఫిక్ తో ఉండే జాతీయ రహదారి బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుండి వేలాది వాహనాలు ఎక్కడికి అక్కడే స్తంభించిపోయాయి.



మత్యువులోనూ వీడని బంధం..

వరదలో చిక్కుకుని అన్నదమ్ములు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర

రక్తసంబంధంలోనే కాదు.. మత్యువులోనూ ఆ అన్నదమ్ముల అనుబంధం వీడలేదు. బంధువుల దశదినకర్మకు వెళ్లి వస్తూ.. కానరాని లోకాలకు వెళ్లారు. వరదలో చిక్కుకొని ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో పెను విషాదం నింపింది. ఈ హృదయవిచారకర సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధి పోచంపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిండి యాకయ్య (40), పిండి శ్రీను (35) గ్రామాల్లో కూలి నాలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన పిండి బుచ్చాలు-లచ్చుమ్మ దంపతులకు సంతానం లేకపోవడంతో తన తమ్ముడు సోమనర్సయ్య-సాయమ్మ దంపతుల కుమారుడైన శ్రీనును దత్తత తీసుకున్నారు. అన్నదమ్ములు యాకయ్య, శ్రీను ఇద్దరు సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి పట్టణ కేంద్రంలో తమ బంధువైన కదారి యాకయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం ఆయన దశదినకర్మకు వారి భార్యలు అయినా ఉపేంద్ర, రాధిక లతో కలిసి వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని వారిరువురు భార్యలు వెంటనే పోచంపల్లికి వచ్చారు. సాయంత్రం వర్షం పడుతుండడంతో అన్నదమ్ములు ఇద్దరు అక్కడే ఉండి స్వగ్రామానికి ఆలస్యంగా బయలుదేరారు. జగద్గిరిగుట్ట- తొర్రూరు వెళ్తున్న బస్సు ఎక్కి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో గంట్లకుంట-పోచంపల్లి రోడ్డు భారీ వర్షాలకు తెగిపోయి బస్సు వెళ్ళే పరిస్థితి లేకపోవడంతో డ్రైవర్ బస్సును వెనక్కి తిప్పారు. బస్ డ్రైవర్ బోళ్ల దేవేందర్ చెప్పినా వినకుండా అన్నదమ్ములిద్దరూ ఇంటికి రావడం కోసం బస్సు దిగి, కాలినడకన రోడ్డు దాటే ప్రయత్నం చేశారు. వరద ఉధృతి బాగా ఉండడంతో అన్నదమ్ములు ఇద్దరు వరదలో కొట్టుకుపోయారు. అన్నదమ్ముల ఆచూకీ కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టారు. వారిరువురి మతదేహాలు గురువారం లభ్యమయ్యాయి. తండ్రి బుచ్చాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కన్నారం వాగులో...

బైకుతో సహా వ్యక్తి గల్లంతై మృతి

నవతెలంగాణ-వేలేరు



మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలవల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతుండడంతో కన్నారం వాగులో బైకుతో సహా గల్లంతైన వ్యక్తి మతి చెందిన విషాదకర సంఘటన గురువారం చోటుచేసుకుంది. మతుడు కన్నారం గ్రామానికి చెందిన పొన్నాల మహేందర్ (32) తండ్రి రాజేశం గా గుర్తించినట్లు ఎస్సై హరిత తెలిపారు. మతుడు కన్నారం నుండి సమీప గ్రామానికి గురువారం ఉదయం 7 గంటలకు బైక్ పై వెలుతున్న క్రమంలో వాగు దాటుతుండగా వరద ఉధతికి బైకుతో సహా కొట్టుకు పోవడంతో ప్రమాదం జరిగింది.

20 దుక్కిటెద్దులు మృత్యువాత

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బంధాల ఎర్ర చెరువు తెగి పోయి వరద ఉధతికి నాలి జయబాబు, నాలి రామారావు, నాలి ఎర్రయ్య, నాలి లక్ష్మయ్య, ఆగబోయిన సుధాకర్, చిన్న లక్ష్మయ్య, రామయ్య, నాలి రాంబాబు అని ఆదివాసి రైతులకు చెందిన 20 దుక్కిటెద్దులు కొట్టుకొని పోయి మత్యువాత పడ్డాయి. మూడు దుక్కిడెద్దులు గల్లంతయ్యాయి. కాగా 17 పశువులు మృతదేహాలు లభించాయి.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- ములుగు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు పరిస్థితులు, వరద ప్రభావితప్రాంతాల పరిస్థితులు, రక్షణ చర్యలపై ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలంతో సమీక్షించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా ములుగు, భూపాలపల్లి బండారు పల్లి సమీపంలోని రాళ్ల కుంట వాగు వద్ద దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్డును అధికారులతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో రికార్డు స్థాయిలో వర్షం నమోదయిందనీ,



ఏడాది పాటు కురవాల్సిన వర్షం ఒక్కరోజులోనే కురిసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మాకు సూచనలు చేస్తున్నారన్నారు. ముత్యంధార జలపాతం వద్ద చిక్కుకుపోయిన, పర్యాటకులను సురక్షితంగా రక్షించిన కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులను అభినందించారు. తాడ్వాయి, గోవిందరావుపేట్ మంగపేట,ఏటూరు నాగారం, పస్ర ప్రాంతాల్లో రహదారులు తెగిపోయి, వాగుల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, జిల్లా ప్రజలు గమనించి జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నప్పటికీ పలుచోట్ల కొందరు వరద ప్రవాహంలో కొట్టుకపోవడం దురదృష్టకరమని, వారి కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామన్నారు. ఇక్కడ కురుస్తున్న భారీ వర్షాలతో పాటు, ప్రాజెక్టులు నిండడం, ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద కారణంగా లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామనీ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డిఆర్ఎఫ్, ఆర్మీ హైహెలికాప్టర్లు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. జిల్లా యంత్రాంగం అంతా సిద్ధంగా ఉందని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. అధికారులు. ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నామని, ఎవరు ఆందోళన చెందొద్దని భరోసా ఇచ్చారు. ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల చైర్మన్ పోరిక గోవింద నాయక్, ఆర్డీవో కే సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొండాయిూ గ్రామం జలమయం

చేతులెత్తేసిన రిస్క్యూటిమ్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

జంపన్న వాగు వరద బీభత్సానికి కొండాయి, దొడ్ల మల్యాల గ్రామాలు పూర్తిగా జలమయమయ్యాయి. గుడిసెలు వాగుల్లో కొట్టుకుపోతున్నాయి. గ్రామంలో కొంతమందికి పక్కా భవనాలు ఉండగా చుట్టుపక్కల వారు భవనాలను ఎక్కారు. క్రమేనా ఆ భవనలు కూడా మునుగుతుండడంతో ప్రజలు అర్ధనాదాలు పెడుతున్నారు. వరద కొంచెం తగ్గుముఖం ఉన్నప్పుడే చాలామంది గిరిజ నులను రెస్క్యూటిమ్ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద బీభత్సం ఎక్కువ కావడంతో వారు కూడా చేతులెత్తేశారు. భవనాలపై ఉన్న వారి పరిస్థితి విషమిం చింది. సుమారు 50 మంది భవనాలపై ఉన్నట్లు తెలిసింది. కాగా ఎమ్మెల్యే సీతక్క వారిని రక్షించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఐటీడీఏ పీవో చొరవతో అధికార యంత్రాంగం కూడా చాలామందిని చిన్నబోయిన పల్లి ఎటుర్నాగారం పునరావాస కేంద్రాలకు తరలించి సదుపాయాలు కల్పిస్తున్నారు.



నలుగురు గల్లంతు : కొండాయి వద్ద జంపన్నవాగు ఉధతికి కరకట్ట తెగిపోవడంతో ఆకస్మత్తుగా వచ్చిన వరదకు కొండాయి గ్రామానికి చెందిన రషీద్, షరీఫ్, అజ్జు, మహబూబ్‌ఖాన్ తోపాటు మరో ఇద్దరు గిరిజనులు గల్లంతు అయినట్లు సమాచారం. వీరి ఆచూకి కోసం ఎన్‌డీఆర్ఎఫ్ దళాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. వారి ఆచూకి ఇంకా తెలియాల్సి ఉంది. మండలంలోని బూటారం గ్రామం చుట్టూ జంన్నవాగు ఉధతంగా ప్రవహించడంతో బూటారం గ్రామంలోని 80 కుటుంబాలను ఖాళీ చేయిస్తున్నట్లు సర్పంచ్ ఈసం రామ్మూర్తి తెలిపారు. వారిని క్రాస్‌రోడ్డులోని వైటీసీ పునరావాస కేంద్రానికి తరలిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. వాగు ఉధతి ఎక్కువ కావడం వల్ల తరలించినట్లు వెల్లడించారు. కావాల్సిన ఏర్పాట్లు చేశామన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ, భూపాలపల్లి, ములుగు
శుక్రవారం 28 జూలై 2023

చలివాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారులోని మధ్యతరహా చలివాగు ప్రాజెక్టును ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి పరిశీలించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఫోన్లో మాట్లాడి పలు సూచనలు చేశారు. గత 30 ఏళ్ల క్రితం ఇదే పరిస్థితి వచ్చిందని, మరల తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సమద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండిపోయి భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. మైలారం గ్రామంలో పెద్ద చెరువులో సమద్ధిగా నీరు రావడంతో సమీపంలోని దళిత కాలనీలోని ఇండ్లలోకి నీరు రావడంతో దళిత కాలనీ వాసులతో మాట్లాడి ధైర్యాన్ని ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గీ రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, ఎస్కే గౌస్, బెరుగు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరానికి భారీ వరద ,మెడిగడ్డ బ్యారేజీ 85గేట్లు ఎత్తివేత

చివరి ప్రమాద హెచ్చరిక జారీ

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు మహాదేవపూర్ కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రవాహం పెరుగుతుంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఇంజినీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 821280 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు పూర్తిగా 85 గేట్లు తెరిచి అదే స్థాయిలో 821280 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 97.50 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి 13. 20 మీటర్ల లెవల్ తో ప్రవహిస్తోంది. దీంతో అధికారులు చివరి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు నిండు కుండాను తలపిస్తున్నాయి. దీంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.



వరదలకు ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం

వరద బాధితులను తక్షణం ఆదుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

నవతెలంగాణ - హన్మకొండ

గ్రేటర్ వరంగల్ లోని కాలనీలను వరద నీరు ముంచెత్తడానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం హనుమకొండ,వరంగల్ పరిధిలోని పలు కాలనీలలో సీపీఐ నాయకులు సందర్శించారు. స్థానికులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... వరంగల్ నగరంలో ప్రతిసారీ వర్షాకాలంలో కాలనీలన్నీ నీట మునుగుతున్నా వాటిని నివారించే శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. నగరంలో చెరువులు, నాళాలు ఆక్రమించుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ ను స్మార్ట్ సిటీ గా ప్రకటించి అర కొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ కార్పరేషన్ కు ఏటా రూ. 300 కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా నగరంలోని కాలనీలను వరద ముంచెత్తకుండా అవసరమైన నిధులు కేటాయించి, సైడ్ డ్రెయిన్ లు, నాలాలను పటిష్ఠం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, దేవా, గుంటి రాజేందర్, శివ, అమతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రానున్న 24గంటలు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు గ్రామాల్లోనే రాత్రి బస చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు మరో 24 గంటలలో భారీ నుండి అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నందున జిల్లా నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డిఓ, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు,సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టెలికాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తు రానున్న 24 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నదని, లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు. రోడ్లనుండి వరదలు ప్రవేశించే చోట్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వారికి భోజన ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. చేరువులు, కెనాల్ నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలనిసూచించారు. అధికారులు గ్రామాల్లోనే నైట్ హాల్ట్ చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటకి రాకుడదని అన్నారు. అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004257109ను సంప్రదించాలన్నారు. వెంకటఆపురం మండలం వీరభద్రవరం గ్రామ సమీపంలోని ముత్యం ధార జలపాతం వద్ద ఇతర జిల్లా నుండి వచ్చి చిక్కుకున్న పర్యాటకులు 80 మందినీ రక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ విజయభాస్కర్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సీఈఓ ప్రసూన రాణీ , డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డిసిఓ సర్దార్ సింగ్, డీసీఎస్ఓ అరవింద్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.



మోరంచపల్లి గ్రామస్థులను రక్షించేందుకు పటిష్ట చర్యలు

పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

మోరంచపల్లి గ్రామస్తులను సంరక్షించేందుకు ప్రభుత్వం పట్టిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం ఉదయం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకున్న మోరంచపల్లి గ్రామం వద్ద జరుగుతున్న రిస్కీ ఆపరేషన్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో పునరావాస కేంద్రాల్లో కల్పించాల్సిన వసతులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకున్న మొరాచపల్లి గ్రామంలో వరదనీరు తగ్గుతుందని, వరద నీటిలో చిక్కుకున్న గ్రామస్తులు అందరిని ఫైర్ సర్వీస్ అధికారులు తమ పడవల ద్వారా, మరి కొంతమందిని 2 హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తుల కోసం రెండు పునరవాసా కేంద్రాలను ఏర్పాటు చేసి తాత్కాలిక వసతి కల్పించామని, గ్రామస్తులకు అవసరమైన త్రాగునీరు ఆహారం తదితర ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన జాతీయ రహదారి మరమ్మతులు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలలో 24 గంటల పర్యవేక్షణ కు మెడికల్ క్యాంపులు ఎర్పాటు ఇద్దరు ఏఎన్ఎం లు అందుబాటులో ఉంచాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన గ్రామంలో సానిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతం మందాల లో ముందస్తు చర్యలు చేపట్టాన్నారు. జిల్లా యంత్రాంగం మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మొత్తం 13 పునరవాసా కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 1500 మంది ప్రజలను తరలించామని అన్నారు. పునరావాస కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించి, మెడికల్ బందాలు క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

అధైర్యపడొద్దు అండగా నేనుంటా

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం భరోసా

నవతెలంగాణ- హన్మకొండ

అధైర్యపడకండని, అండగా ఉంటా అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ నగరంలోని రాంనగర్, రాజాజీ నగర్, నాయింనగర్, పెద్దమ్మ గడ్డ, అలంకార్, రామన్నపేట, హంటర్ రోడ్ వద్ద నీట మునిగిన కాలనీల్లో ఆయన పర్యటించారు. ముంపు బాధిత కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. నగరంలోని పలు కాలనీలు జలమయం అవడంతో సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా ఆయన కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్‌యాదవ్‌తో కలసి పాల్గొన్నారు. నీట మునిగిన ప్రజలను డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సాయం, బోట్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారికి నేరుగా వారి ఇంటి వద్దకే ఆహార పదార్థాలు ప్రత్యేకంగా అందజేశారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ... ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ శ్రేణులకు సైతం సహాయక చర్యల్లో పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు. ముంపు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేలా అధికారులను ఆదేశించారు. ఆయా పునరావాస కేంద్రాలను తనిఖీ చేసి బాధితులకు ఆహార పదార్థాలను స్వయంగా అందజేశారు. ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా ముందస్తు చర్యలు, సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ



సంఘటనలు చోటు చేసుకుంటే తనకు గాని కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన 18004251980, 9701999645 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రాదించాలని సూచించారు. ఆయన వెంట కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తును ధైర్యంగా ఎదుర్కొందాం

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రకతి విపత్తు వల్ల జరిగిన వరదలను ధైర్యంగా ఎదుర్కొందామని వరద బాధితులకు అధికారులతో సహా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో మండలంలోని దయ్యాలవాగు మరియు గుండ్ల వాగు ప్రవాహ ఉధతిలో ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించడంతోపాటు పునరావాస కేంద్రంలో బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అవసరమైతే తప్ప బయటకు రాకుండా వర్షాలు తగ్గేవరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల వలన, వరదల వలన నీట మునిగిన ప్రాంతాలను పర్యటించి నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించాలని అన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని దయ్యాల వాగు పసరా గ్రామంలోని గుండ్ల వాగు ఉధతి వల్ల నీట మునిగిన ఇండ్లకు నష్టపరిహారం కల్పించాలని అన్నారు. వరదల వల్ల కొట్టుకుపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు.బలక్షవరం జలాశయం నిండడం వలన వరద ఉధతి పెరిగే అవకాశం ఉన్నదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలలో మాత్రమే ఉండాలని సూచించారు. వరదల వలన జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి ప్రజలను ఆదుకోవాలని అన్నారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం



ఏర్పాటు చేయాలని కోరారు. తక్షణమే జిల్లా యంత్రాంగం పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీస్ విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు సహాయక చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గోవిందరావుపేట మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.



దర్శనాలు వాయిదా వేసుకోవాలి

నవతెలంగాణ -తాడ్వాయి

వర్షాలు విస్తారంగా కురిసి, బీభత్సంగా ఉన్న కారణంగా మేడారం వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులు దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మేడారం ఈవో రాజేంద్రం లు భక్తులను కోరారు. వరద నీరు మేడారం గద్దెలు, మేడారం ఎండోమెంట్ ఆఫీస్ వరకు చేరుకున్నాయని తెలిపారు. వర్షాలు తగ్గి మామూలు పరిస్థితులు వచ్చేవరకు మేడారానికి సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనకు వచ్చే భక్తులు రాకూడదని తెలిపారు.

ఏర్పాటుకు గ్రామసభలు

నవతెలంగాణ-వెంకటాపురం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మండలంలోని 3 మద్యం దుకాణాల ఏర్పాటుకు నేడు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాబు గురువారం ప్రకటణ లో తెలిపారు. మండలంలో ని అలుబాక, చొక్కాల, వెంకటాపురం హబీటెషన్ లో మద్యం దుకాణాల ఏర్పాటుకు పేసా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వరదలు, గనుల పరిస్థితులపై డైరెక్టర్ (పా) ఆరా

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భారీ వర్షాల కారణంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనుల వద్ద వరద పరిస్థితులు, కార్మికుల అవసరాలు తదితర అంశాలపై సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర రెడ్డి అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గని పరిసర ప్రాంతాల్లో ఉన్న నదులు, కుంటలు, చెరువులు మూలంగా ప్రవహిస్తున్న వరద నీటిని గురించి అడిగి తెలుసుకున్నారు. గనులలో చేరిన నీటి పరిస్థితి ని, వాటిని బయటికి పంపించే ఏర్పాట్లను జీఎం లను అడిగి తెలుసుకున్నారు.

మానేరు నది ప్రవాహంలో చిక్కుకున్న రైతులు సేఫ్

నవతెలంగాణ - కాటారం

మండలంలో గంగారం గ్రామం మానేరు పరివాహక ప్రాంతం వరదల్లో చిక్కుకున్నది. నలుగురు రైతులు సేఫ్ గా బయటకు వచ్చారు. మానేరు సమీపం పంట పొలాలాల్లో ఉన్న మోటార్లను ఇంటికి తరలించేందుకు గ్రామానికి చెందిన రైతులు అజ్మీర రాజు నాయక్, సంతోషం రాజు, చకినాల రాజయ్య, బూత్కూరు శేఖర్లు గురువారం ఉదయం ట్రాక్టర్ పై వెళ్లారు. అకస్మాత్తుగా మానేరు నది ఉదతం పెరిగి పంట పొలాల నుంచి నీరు ప్రవహించింది. దీంతో నలుగురు రైతులు మానేరు ప్రవాహంలో ట్రాక్టర్‌తో సహా చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్‌రావు ఎన్‌డీఆర్‌ఏ బందాన్ని రప్పించి డ్రోన్ కెమెరాతో వారిని గుర్తించి రక్షించారు.

పునరావస చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

టిపిసిసి సభ్యులు గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ - శాయంపేట

రాష్ట్ర వ్యాప్తంగా 11 రోజులుగా వర్షాలు కురుస్తున్న ప్రభుత్వానికి సోయి లేదని, ఇండ్లలోకి వరద నీరు చేరిన నిర్వాసితులకు పునరావస చర్యలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని మైలారం గ్రామంలోని పెద్ద చెరువు వరద నీరు సమీప దళిత కాలనీలోని ఇళ్లలోకి చేరింది. విషయం తెలుసుకున్న ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కురుస్తున్న అధిక వర్షాలతో దళిత కాలనీలోని 100 ఇండ్లలోకి బుధవారం రాత్రి నీరు ప్రవేశించడంతో పండించిన పంట, బియ్యం, నిత్యవసర వస్తువులు తడిచి ముద్దయ్యాయని అన్నారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్, తాసిల్దార్లతో చర్చించి పునరావాస కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మోరంచ పల్లి గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకొని ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారని, సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం



పునరావాస చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వచ్చి షెల్టర్ చూసి పునరావసకేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని 300 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు. మైలారంలో వర్షాలకు 15 ఇండ్లు కూలిపోయాయని, ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడమే కాక, తక్షణ సహాయంగా 10,000 అందించి ఆదుకోవాలని కోరారు. చిన్నకొడపాక చెరువు, ధర్మరావుపేట ఊర చెరువు, టేకుమట్ల రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్య బ్రిడ్జి కూలిపోయిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యాయత్నం...

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నెయిల్ పాలిష్ (గోర్ల పెయింట్) తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చికిత్స చేయించి వారి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి చూసింది. కేజీబీవీలో కల్పన, పూర్ణ విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు. వీరిద్దరూ తమ ఇంటికి వెళ్లేందుకు ఉపాధ్యాయులను మంగళవారం పర్మిషన్ అడగగా వారు ఒప్పుకోలేదు. బుధవారం సాయంత్రం గురుకుల పాఠశాలలో వీరిద్దరూ నెయిల్ పాలిష్ త్రాగారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థులను పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అక్కడినుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరిస్థితి ఆరోగ్యంగా కుదుటపడడంతో తల్లిదండ్రులకు అప్పగించారు. ఇదే విషయమై పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవిని వివరణ కోరగా విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు పర్మిషన్ అడగగా చదువులో వెనుకబడిపోతారని పర్మిషన్ ఇవ్వలేదని, దీంతో విద్యార్థులు నెయిల్ పాలిష్ తాగినట్లు తెలిపారు. సత్వరమే వారికి చికిత్స అందించామని, వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

వరద బాధితులకు తాత్కాలిక పునరావాసం ఏర్పాటు

ఎంపీపీ మలహాల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో అరేవాగు,తిగలవాగు,మానేరు వరద పోటెత్తడంతో నీట మునిగిన మల్లారం, చిన్నతూండ్ల, రావుపల్లి, దుబ్బపేట గ్రామాల్లోని వరద బాధితుల కోసం మల్లారంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను తాత్కాలిక పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసి బాధితులకు సహాయక చర్యలు చేపట్టినటు ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వరద బాధితలు ఎవరు అధైర్య పడవద్దని పరిస్థితిని జిల్లా ఉన్నతాధికారుల దష్టికి తీసుకపోయి సహాయక చర్యలు వేగవంతం చేస్తామన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బ్యాక్ వాటర్ ప్రవహించడంతో ఇండ్లలోకి భారీగా వరదలు చేరాయని వరదల్లో చిక్కుకున్న బాధిత కుటుంబాలను సురక్షమైన ప్రాంతాలకు



తరలిస్తున్నట్లు తెలిపారు.అత్యవసర సమయంలో రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారం ఎంపిటిసి ప్రకాష్ రావు,సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య పాల్గొన్నారు. కాగా వరదల్లో చిక్కుకొని నిత్యవసర సరుకులతోపాటు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ చిన్నతూండ్ల, మల్లారం, దుబ్బపేట వరద బాధితులు కన్నీటి పర్యంతమైయ్యారు. తాము లక్షల్లో నష్టపోయాని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చెరువులకు జలకళ

నవతెలంగాణ-వేలేరు

మండలవ్యాప్తంగా గత రెండురోజులుగా కురుస్తున్న ఎడతెరపిలేని వర్షాల వల్ల మండలంలోని 14 గ్రామాల పరిధి వాగులు వంకలు పొంగిపొర్లి చెరువులు నిండుకుండలను తలపిస్తూ జలకళను సంతరించుకున్నాయి. కొన్ని చెరువులు మత్తళ్లు పోస్తూ పరవళ్లు తొక్కుతున్న పరిస్థితి ఉంది.



వరద బాధితులకు సాయంగా

ఎర్రజెండా రిస్కీ టీం

నవతెలంగాణ-హన్మకొండ

నగరంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో హన్మకొండ లోని పలు కాలనీలు ముంపునకు గురై ప్రజలు వరదల్లో జలదిగ్బంధంమయ్యాయి. దీంతో సీపీఐ(ఎం) హన్మకొండ సౌత్ మండల రిస్కీ టీమ్ సభ్యులు కోట చెరువు, ఇందిరమ్మ కాలనీ, బంధం చెరువు, దీన్ దయాళ్ నగర్ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందించారు. బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చారు. కోట చెరువు, ఇందిరమ్మ కాలనీ, బంధం చెరువు ప్రాంతంలో ఎర్ర జెండా నీడన జీవనం కొనసాగిస్తున్న గుడిసెలు పూర్తిగా జలమయమయ్యాయి. ఇంటి లోని సామాగ్రి ఫర్నీచర్ అంతా పాడైపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కన్వనర్ చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలయ్య, చుక్కయ్య మంద సంపత్ గురువారం సందర్శించి మాట్లారు. ఇండ్లలోకి పాములు, తేల్లు వస్తున్నాయని భాదితులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని, కూలిపోయిన ఇళ్లను ఉచితంగా పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కోరారు. నిత్యావసరాలు, తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమర స్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



వరుస రెస్క్యూ ఆపరేషన్స్

నవతెలంగాణ - ములుగు

కొద్ది రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు ములుగు జిల్లా జల సముద్రాన్ని తలపిస్తున్నది. అనుకోని విధంగా భారి వర్షాలు కురవడంతో ప్రజలు ఒక్కసారిగా ఇబ్బందులకు గురయ్యారు.ములుగు జిల్లా పోలీస్ అనేక రెస్క్యూ ఆపరేషన్స్ చేపడుతున్నారు. పస్రాలోని అభ్యుదయ కాలనీలో ప్రజలతో పాటు జీవ రాసులు జలనిర్బంధమయ్యాయి. కాగా ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం వారిని సంరక్షించడంలో కషి చేశారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పస్రా సిఐ శంకర్,డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ ఫోర్స్ టీం వారిని రక్షించి సమీపంలో గల జిల్లా పరిషత్ స్కూల్ కు తరలించారు. సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డిఎస్పి రవీందర్ అధ్వర్యంలో ఘట్టమ్మా దేవాలయం సమీపంలోని వాగులో 50 మంది ప్రయాణికులతో ములుగు వైపు వస్తున్న బస్సు ప్రవాహంలో ఇరుక్కోగా జిల్లా డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ ఫోర్స్ టీం వారిని సురక్షితంగా కాపాడి ములుగు బస్సు ప్రాంగణంలో దిగబెట్టారు. మేడారంలో కూడా వాగులో చిక్కుకున్న పలువురిని డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ ఫోర్స్ టీం రక్షించారు. జిల్లా ఎస్పీ ప్రతి రోజు పలుమార్లు జిల్లా పోలీస్ యంత్రంగంతో ముందస్తు రక్షణ చర్యలపై సమీక్షలు జరుపుతున్నారు.



గాంధీనగర్ వద్ద వరద పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ వద్ద గణపసముద్రం సరస్సు వెలుగు వరద ఉధతిని ఎస్ఈ మోహన్‌రావు గురువారం పరిశీలించారు. భారీ వర్షాలతో సరస్సు ఉదతంగా మత్తడి పోస్తుండడంతో గాంధీనగర్ వద్ద పరకాల ములుగు ప్రధాన రహదారి కోతకు గురి అయింది. విషయం తెలుసుకున్న అధికారులు వరద ఉధతిని పరిశీలించారు. గణపసముద్రం సరస్సు వద్ద ఐబి సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నట్లు మోహన్ రావు తెలిపారు. గణప సముద్రం సరస్సు కట్టకు ఎలాంటి ప్రమాదం ఉండదని ఆయన తెలిపారు. ఆయన వెంట ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ ఈ బసవ ప్రసాద్‌గౌడ్, ఏఈఈలు సుమన్‌రావు, బి అరుణ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



వరద సహాయక చర్యల్లో కార్పోరేటర్ కావటి కవిత

నవతెలంగాణ-వరంగల్

భారీ వర్షాల కారణంగా నగరంలోని 12 వ డివిజన్ మార్కండేయ కాలనీ వరద ముంపుకు గురైంది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ తక్షణమే స్పందించి వరద సహాయ చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో కాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగించి కాలనీలోకి వరద నీరు రాకుండా చర్యలు తీసుకున్నారు. కార్పొరేటర్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు సోద రాజు, ప్రధాన కార్యదర్శి కాశెట్టి వేణు, కాలనీ అధ్యక్షుడు బూర రమేష్ సహాయ చర్యల్లో పాల్గొని కాలనీవాసులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని భరోసా నిచ్చారు

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నరసింహులపేట

నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తొర్రూర్ డీఎస్పి ఆదేశాల మేరకు స్కూల్‌లో సైబర్ జాగ్రుకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్తవ్యక్తుల మాటలను నమ్మరాదని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నల్లబెల్లి

నిరుపేద కుటుంబానికి చెంది తెల్లరేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ పథకానికి అర్హులు, వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. మండలానికి చెందిన నాన్నబోయిన కోమలకు 1,50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారునికి అందించారు. ప్రత్యేక చొరవత సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెద్ద బోయిన రాజన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం

జలదిగ్బంధంలో గ్రామాలు, పట్టణాలు, కాలనీలు
రాకపోకలకు, విద్యుత్ సరఫరాకు అంతరాయం
కూలిన ఇండ్లు, భారీ వృక్షాలు, విద్యుత్ స్థంబాలు
వరద బాధితులకు పలువురి పరామర్శలు
సహాయక చర్యల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు


బచ్చన్నపేటలో...


చిన్నగూడూరులో నీట మునిగిన గంగమ్మ ఆలయం...

నవతెలంగాణ-బచ్చన్నపేట

నేషనల్ హైవే 163 బీ పనుల నేపథ్యంలో రహదారుల్లో కల్వర్టుల ప్రాంగణంలో ఇరువైపులా చేపట్టిన తాత్కాలిక రహదారులు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆరహదారులు తెగిపోవడంతో నిత్యం జనగామ, సిద్దిపేట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎన్నో ఏళ్ల క్రితం చేపట్టాల్సిన పనులను నిర్వీర్యం చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పనులకు ఆమోదం తెలపడంతో నిత్య ప్రయాణికులతో పాటు, పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాలలో జీవనం గడుపుతున్న బడుగు, బలహీన వర్గాలు ఈ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తమ స్వప్రయోజనాలకు కాకుండా సామాన్య ప్రజల ప్రయోజనాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పనులు చేపట్టాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

మునిగిన గంగమ్మ ఆలయం...

చిన్నగూడూరు : భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ఆకేరు వాగు చెక్ డ్యామ్ నుండి ఉధృత ప్రవాహం పెరిగి గురువారం ఉదయం గంగమ్మ గుడి పూర్తిగా మునిగి చివరి గోపురం మాత్రమే కనిపించింది. 40 సంవత్సరాల క్రితం ఈ విధంగా ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి పోయిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. మళ్లీ ఇప్పుడు ఈ విధంగా ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యాన్ని చూపరులు అధిక సంఖ్యలో సంఘటన స్థలానికి వచ్చి చూస్తున్నారు. బ్రిడ్జిని ఆనుకొని నీటి ప్రవాహం పోవడంతో పోలీస్, రెవిన్యూ అధికారులు బ్రిడ్జి మీదనుండి వాహనాలు వెళ్ళనీయకుండా అటు ఇటు బారిగేట్స్ ఏర్పాటు చేశారు.

అత్యవసర సమయంలోను వెళ్లలేని పరిస్థితి..!

ఆకాశానికి చిల్లుబడిందా అనే మాదిరిగా బుధవారం కురిసిన వర్షానికి మండల వ్యాప్తంగా చెరువులు, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చిన్నగూడూరు పగిడిపల్లి మధ్యలో ఉన్న జిన్నేల వాగు ఎటు చూసినా నీళ్ల ప్రవాహంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. చెరువులన్నీ నిండి మత్తళ్లు తొక్కడంతో జిన్నెల వాగు ఎప్పుడూ లేని మాదిరిగా ప్రవహిస్తుంది. గుండంరాజుపల్లి, పగడిపల్లి గ్రామాలు మూడు మార్గాల్లో కూడాఎటు వెళ్లకుండా నీటి ప్రవహంతో ఉంది. అత్యవసర సమయంలో ఎటు వెళ్ళ లేని పరిస్థితిలో గ్రామస్తులు ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆకేరు వాగు చెక్ డ్యామ్ నుండి ఉదత ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆకేరు వాగు పరివాహక ప్రాంతాలు, మండల వ్యాప్తంగా వాగులు, వంకలు, కుంటలు ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అత్యవసర సమయంలో మా దృష్టికి గాని, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రానున్న రెండు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది : ఏఈఓ రామకృష్ణ

నరసింహులపేట : వ్యవసాయ పనులు రైతు సోదరులు రెండు రోజులు ఆగి చేసుకోవాల్సిందిగా కోరనైనది. వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి నాట్లు వేసే కూలీలు ఇంటి దగ్గరే ఉండవలెను. నీటి ప్రవాహం ఎక్కువగా వస్తున్నందున చేపలు పట్టడానికి వెళ్లకూడదు. రైతు సోదరులు వ్యవసాయ పనుల నిమిత్తం విద్యుత్ మోటార్ల దగ్గరికి బావుల దగ్గరికి వెళ్ళకూడదు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ సూచించారు.

ప్రమాద స్థాయికి చేరుకున్న ఆకేరువాగు

మండలంలోని కొమ్ములవంచ గ్రామ పరిధిలోని ఆకేరువాగు ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పైనుండి వస్తున్న నీటి ప్రవాహానికి ఆకేరు వాగు నిండుకుండలా మారింది. ఆనకట్టకు ఉన్న షట్టర్లు గతంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించడంతో వాటిని రిపేరు చేయించడం కోసం పలుమార్లు రైతులు గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ విన్నవించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పలువురు అధికారులు నిపుణులు కూడా మార్చి నెలలో సందర్శించి నెల రోజుల్లో ఆనకట్ట షెట్టర్లు పూర్తిగా అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు అవి రిపేరు చేయించకపోవడంతో గేట్లు ఎత్తే పరిస్థితి లేక ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉంది. దీనిపై అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముంపు కుటుంబాలను పరామర్శించిన బలరాం నాయక్

కేసముద్రం రూరల్ : అకాల వర్షంతో కేసముద్రం పట్టణంలో ముంపు ప్రాంతాలకు గురైన ప్రాంతాలను మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పరిశీలించారు. మహబూబాబాద్ నియోజక వర్గ కేసముద్రం మండల కేంద్రంలో రాత్రి వచ్చిన అకాల వర్షం వల్ల ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇళ్లలో నీరు నిలిచి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు వెంటనే మాజీ కేద్రమంత్రి పోరిక బలరాం నాయక్‌కి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వారి ఇళులు పరిశీలించి కలెక్టర్ ఎస్పీకి ఫోన్ ద్వారా సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ప్రజలకు మరింత ఇబ్బంది కలుగుతుందని,మళ్ళీవర్షం వస్తే ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇళ్ళల్లో నీరు వెళ్తుందని తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చిదురాల వసంత్ రావు, వార్డు సభ్యులు తరల సుధాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, సీనియర్ నాయకులు బాలు నాయక్, ఎండి తాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అల్లం గణేష్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, ఎండి రషీద్ ఖాన్, ముజ్జు, రాకేష్,సమీర్, హరికృష్ణ ఉన్నారు.

అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

కేసముద్రం మండలం గ్రామంలో వరద ప్రాంతాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎంపిపి వొలం చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనా థ్‌రెడ్డి, నీలం దుర్గేష్, నజీర్ అహ్మద్, కముటాం శ్రీను, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సుధాకర్, వార్డు మెంబర్లు తరాల వెంకన్న, నర్సింగం, వెంకటేశ్వర్లు, భారాస నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో పర్యటించిన జెడ్పీ చైర్మన్ కోరం

బయ్యారం : బయ్యారం మండలంలోని కంబాలపల్లి, సుద్ధరేవు, అల్లిగూడెం, పంది పంపుల గ్రామాల మధ్య గల వంతెనలు పొంగి పొర్లుతుండటంతో గురువారం ఆయా గ్రామ పంచాయతీల్లో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి సర్పంచ్ లక్ష్మణ్ రావు, కొత్తగూడెం సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు పూసం రమేష్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, రావూరి సతీష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు చెరువులు కుంటలు

కొడకండ్ల : గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు, చెరువులు కుంటలు మత్తడిలు పోస్తుండడంతో పంట పొలాలపై ఇసుక మేటలు వేయడంతో పాటు వరి నాట్లు వేసిన రైతుల పంట పొలాలు కొట్టుకపోయాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జీవితాండాలు ఇల్లు నేలమట్టం కాగా చెరువు ముందు తండాలో ఇంటి గోడ కూలగా లక్ష్మక్క పెళ్లిలో అనసూయ ఇల్లు కూలిపోయింది. నిలిబండ తండాలో పాఠశాల కాంపౌండ్ వాల్ కూలిపోయిన గ్రామంలో ఒక ఇల్లు నేలమటమైంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ పాఠశాలల్లోని చెట్లు పడిపోగా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పెద్ద చెట్టు కూలిపోయింది. రోడ్లపై ఈదర గాలులకు చెట్లు అడ్డం పడగా జెసిబి సహాయంతో అధికారులు తీసివేయగా మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో హరిజన కాలంలో చెట్లు కూలిపోయి కరెంటు స్తంభాల మీద పోవడంతో 18 గంటల పాటు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పై నుండి వస్తున్న భారీ వర్షానికి తీవ్రంగా వరద ఉధృతి బయన్నవాగు రిజర్వాయర్లు చేరడంతో రిజర్వాయర్ మత్తడి పోస్తుంది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో పాత గోడలు కూలిపోవడంతో పాటు ఏళ్ల తరబడి ఉన్న ఇల్లు నేలమట్టమయ్యాయి. భారీ వర్షాలకు పంటలు దెబ్బ తినడంతో పాటు గ్రామాలలో తీవ్ర నష్టం వాటిల్లింది. తక్షణమే అధికారులు సర్వేలు చేపట్టి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ జ్యోతి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్ర ప్రజలతో పాటు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ జ్యోతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు వాగులు మత్తడి పోస్తున్నందున ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాలను పారిశుధ్యం లేకుండా పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు సూచించారు. మండల అధికారులతో పాటు గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరస్వామి తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శేషాద్రితోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మత్తడిని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని రామవరం గ్రామంలో మత్తడి పోస్తున్న చెరువును స్థానిక సర్పంచ్ శిరీష, ఎంపీటీసీ మన్నెమ్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు చెరువుల వద్ద కుంటల వద్ద వాగుల వద్ద ప్రజలు ఎవరు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను సూచించారు.

వరద బాధితులను తక్షణం ఆదుకోవాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

వరంగల్ : గ్రేటర్ వరంగల్‌లోని కాలనీలను వరద నీరు ముంచెత్తడానికి కారణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం హనుమకొండ, వరంగల్ పరిధిలోని పలు కాలనీలలో సీపీఐ నాయకులు సందర్శించారు. లోతట్టు ప్రాంతాలలో భారీగా వరద నీరు చేరుకోవడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరంగల్ నగరంలో ప్రతిసారీ వర్షాకాలంలో కాలనీలన్నీ నీట మునుగుతున్నా వాటిని నివారించే శాశ్వత చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమించుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్‌ను స్మార్ట్ సిటీగా ప్రకటించి అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ కార్పరేషన్‌కు ఏటా రూ. 300 కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా నగరంలోని కాలనీలను వరద ముంచెత్తకుండా అవసరమైన నిధులు కేటాయించి, సైడ్ డ్రెయిన్‌లు, నాలాలను పటిష్ఠం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, దేవా, గుంటి రాజేందర్, శివ, అమృతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి రేకుల ఇంటిపై కూలిన వేపచెట్టు

నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన పోశెట్టి పైడి ఇంటిపై భారీ వేప చెట్టు తెల్లవారు జామున పడిందని ఆ సమయంలో ఆ రూములో ఎవరు లేకపోవడంతో ఎటువంటి హాని జరగలేదని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పైడి కోరారు. స్థానిక సర్పంచ్ నానేబోయిన రాజారం, సీఐ సూర్య ప్రసాద్, స్థానిక ఎస్సై నగేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పునరావాస చర్యలు చేపట్టిన సర్పంచ్ రాజారాం

భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నవారిని, ఇండ్లు కూలిపోయిన, వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చినవారికి ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యగా గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు వేదికలో బుధవారం పునరావాసాలు కల్పించారు. అనంతరం గ్రామంలోని వీధులలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులతో కలిసి తిరుగుతూ గుంతలు ఏర్పడిన ప్రదేశాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సిబ్బంది సహాయంతో చర్యలు చేపట్టారు. ఇండ్లు కూలిన కుటుంబాలను పరామర్శించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ వరద నీరు...

భారీ వర్షాలకు ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ వరద నీరు చేరి చెరువులో ఆరోగ్య ఉప కేంద్రం కట్టినట్టుగా కనిపిస్తుంది. వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు మందులు తీసుకోవడానికి కూడా ప్రజలు వెళ్లలేక, చుట్టూ చెరువుల తలపించడంతో వ్యాధిగ్రస్తులు ఎలా వెళ్లాలో సరైన దారి లేక అనేక అవస్థలు పడుతున్నారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వెళ్లడానికి సరైన మార్గాన్ని నిర్మించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

మండలంలోని అర్షనపల్లి ఊర చెరువు కట్ట బుధవారం రాత్రి తెగిపోవడంతో కట్టకింది పొలాలలో వరదనీరు వరి మేట పెట్టడంతో ఎవరి పొలాలు ఎక్కడ ఉన్నాయో అర్థంకానీ పరిస్థితి నెలకొంది. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలోని దేవతల కుంట చెరువు కట్టకు గండిపడి పూర్తిగా తెగిపోవడంతో నీరంతా పొలాలలోకి చేరింది. విషయం తెలుసుకున్న తహసిల్దార్ దూలం మంజుల చెరువులను పరిశీలించి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం చెరువు కట్టలను మరమ్మత్తు చేపించారు.

ఎడతెరిపి లేని వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

రాయపర్తి : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి రాయపర్తి, కొండూరు, సన్నూరు, పెర్కవేడు తదితర గ్రామాల్లోని చెరువులు నిండుకుండలా నిండి ప్రమాదపుటంచులో ఉన్నాయి. ముఖ్యంగా మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయరులో అధిక మొత్తంలో వరద నీరు వచ్చి చేరడంతో సంబంధిత అధికారులు గేట్లను ఎత్తివేశారు. దాంతో మైలారం చెరువు, రాగన్న గూడెం వనం వారి మాటు స్థాయికి మించి నీరు ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాయపర్తి-కొండూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఇరు పక్కలా ఉన్న భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో దూర ప్రయాణాలకు వెళ్లే వాహనాలు కొంతసేపు నిలిచిపోయాయి. స్థానిక తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్సై విజయ్ కుమార్ గ్రామాల్లో తిరిగి పరిస్థితులను సరి చేసే ప్రయత్నం చేశారు.


సంగెంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...


ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరు వాగు...


సంగెంలో ప్రమాదం జరగకుండా చెరువు మత్తడికి గండి...


చిన్నగూడూరులో ఎమ్మెల్యే రెడ్యానాయక్...

ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ/సంగెం : మండలం ఏలుగూరురంగంపేట చెరువు గండిపడడంతో వట్టే వాగు వరద ఉధృతి పెరిగింది. తద్వారా చుట్టూ పక్కల ఉన్న గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే పెద్ది తెలుసుకొని చుట్టూ నివసిస్తున్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా మండలకేంద్రంలో వరద నీటితో మునిగిన (హెచ్‌పీ) పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి రక్షణా చర్యలు వెంటనే చేపట్టాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ చైర్మన్, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


వర్ధన్నపేటలో చెరువు మత్తడికి గండి...


మహబూబాబాద్‌లో మాజీ కేంద్ర మంత్రి...

పాకాల చెరువు మత్తడిని సందర్శించిన ఎమ్మెల్యే పెద్ది

ఖానాపురం : మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నీటి ప్రవాహంతో నిండి మత్తడి పోస్తుంది. వరద ఉద్రిక్తతకు చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని వెంటనే చెరువు కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పాకాల చెరువు బుధవారం రాత్రి మత్తడి పోసింది. గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాకాల మత్తడి, పాకల కట్టపై ఉన్న గట్టమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, జెడ్పిటిసి బత్తిని సప్న శ్రీనివాస్, వైస్ ఎంపిపి రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ గొర్రె కవిత రవి, వెంకట్ రెడ్డి, మస్తాన్, తక్కలపల్లి బాబురావు ఉన్నారు.


వర్ధన్నపేటలో కూలిన ఇల్లు...


బయ్యారంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య...

కూలిన ఇండ్లను పరిశీలించిన ఎంపీపీ

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలో పలు ఇండ్లు పూర్తిగా, పాక్షికంగా నేలమట్టం అయ్యాయి. గురువారం రోజు ఉదయం ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు నేలమట్టమైన ఇండ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు. గత రాత్రి ఉరుములు, మెరుపులు ఈదురుగాలుల బీభత్సానికి భారీ వర్షాలతో ఖానాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలోని ఇండ్లగోడలు కూలిపోయాయి. మరికొందరి ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. స్థానిక ఎంపీపీ బాధితుల ఇండ్లను పరిశీలించి వర్ష తీవ్రతకు నిరాశ్రయులైన వారి పరిస్థితులను నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మండల అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు ప్రభుత్వ భవనాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వర్షం వలన నష్టపోయిన ఇండ్ల బాధితులకు అండగాఉండాలని ఎమ్మెల్యే ఎంపీపీకి సూచించారు. వర్షం వలన కూలిన ఇండ్లకు సబ్సిడీ కింద బాధితుల ఇండ్లపై కప్పు కొనుటకు పరదాలు అందిస్తామని ఎంపీపీ బాధితులకు హామీ ఇచ్చారు.ఎంపీపీ వెంట ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు మర్రి రామస్వామి, బోడ పూలునాయక్, జన్ను సురేష్, పిసరి వెంకన్న, చిన్నపెల్లి ఎల్లయ్య, మర్రి సాలయ్య, శ్రీను పాల్గొన్నారు.


గూడూరులో...


కొడకండ్లలో కూలిన ఇండ్లు...




కొడకండ్లలో మంత్రి దయాకర్ రావు...

ఎల్గూరు రంగంపేట చెరువును సందర్శించిన ఎమ్మెల్యే చల్లా

సంగెం : మండలంలోని ఎల్గూరు రంగంపేట చెరువును పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రానున్న రెండురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు ఎవరూ కూడా వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ కందగట్ల నరహరి, సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఇజ్జగిరి స్వప్న అశోక్, ఎంపీటీసీ జనగాం పద్మ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కొడకండ్ల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ...

ప్రమాదం జరగకుండా చెరువు మత్తడికి గండి...

ఎల్గూరురంగంపేట చెరువుకు నీటిప్రవాహం ఉధృతంగా వస్తుండడంతో చెరువు కట్టకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా చెరువు మత్తడికి గండి పెట్టారు. మండల ఏఈ, డిఈ సలహా మేరకు ముమ్మిడివరం సర్పంచ్ యిజ్జగిరి స్వప్న అశోక్ జెసిబి తో గండి పెట్టించారు. దీంతో ప్రస్తుతానికి చెరువుకు ఎటువంటి ప్రమాదం లేదని అధికారులు తెలిపారు.

ప్రమాదపు అంచుల్లో కోనారెడ్డి చెరువు...

వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలం కేంద్రానికి చెందిన అతి పెద్ద కోనారెడ్డి చెరువు ముప్పునకు అతి చేరువలో ఉంది. వరదలతో పాటు వర్షం నీరుతో నిండుకుండలా మారింది. దీంతో ఎప్పుడు చెరువు కట్ట ముప్పునకు గురవుతుందో నని ప్రజలు భయాందోళనలో జీవిస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇదేవిధంగా భారీ వర్షాలు కురవడంతో వరద నీరుతో పాటు వర్షపునీరుకు కోనారెడ్డి చెరువు కట్టకు బుంగపడి కట్ట తెగిపోవడంతో వేల ఎకరాల పంట నష్టం జరగడంతో పాటుగా వరదలకు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి కోతకు గురై ముప్పు వాటిల్లింది. దీంతో జాతీయ రహదారిపై 48 గంటలపాటు రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. ఆ ముప్పు నుంచి తేలుకోక ముందే మరో మారు కోనారెడ్డి చెరువుకు పొంచి ఉండడంతో రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కమిషనర్ గోడిసెల రవీందర్, ఇరిగేషన్ అధికారులు స్పందించి జెసిబిల సహాయంతో చెరువు మత్తడిని తొలగించి కోనారెడ్డి చెరువు కట్టకు ముప్పు వాటిల్లకుండా వరద నీరును బయటకు పంపించి ప్రయత్నం చేస్తున్నారు.


నల్లబెల్లిలో సర్పంచ్, అధికారులు...

ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరు వాగు...

వర్ధన్నపేటలో ఆకేరు వాగు పైనుంచి వరద నీరు భారీగా వస్తుండడంతో ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎన్నడూలేని విధంగా చెక్ డ్యామ్ను మించి 5ఫీట్ల ఎత్తుతో ప్రవహిస్తుండడంతో అది చూసేందుకు జనాలు తండోపతండాలుగా తరలివస్తున్నారు.

వర్షాలకు కూలుతున్న నివాసాలు...

వర్ధన్నపేట పట్టణ కేంద్రంతో పాటు ఇల్లంద, నల్లవెల్లి గ్రామాలలో పదుల సంఖ్యలో ఇండ్లు కోల్పోయాయి. బాధిత ప్రజలు నిరాశలులై ఆదుకునే వారికోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఇల్లు కూలి నిరాశ్రయులైన వారిని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లంద గ్రామంలో కొన్ని గృహాలలోకి వరద నీరు వచ్చి చేరడంతో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ నాయకులు వారికి ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. తప్పనల్లవెల్లి గ్రామంలో ఇల్లుకోల్పోయి బోరున విలపిస్తున్న తమను ఎవరు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.


ఖానాపురంలో కూలిన ఇళ్లు...


నల్లబెల్లిలో కూలిన చెట్టు...

కొనసాగుతున్న పాకాల వాగు పై వరద ఉధృతి...

గూడూరు : గూడూర్, కేసముద్రం, నెక్కొండ మండలాలకు పాకాల వాగు ఉధృతి కొనసాగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కేసముద్రంకు వెళ్లేవారు గూడూరు దామరవంచ చక్రు తండా మీదుగా వెళ్తున్నారు. దామరవంచ బ్రిడ్జి వద్ద కూడా వరద ఉగ్రరూపం దాల్చింది. పాకాల వాగు సమీపంలో నిర్మించిన ప్రభుత్వ గోదాముల చుట్టూ వరద ఉధృతి చుట్టుముట్టింది. గోదాముల్లో సిడబ్ల్యూఎస్, కేసముద్రం మార్కెట్ యార్డ్ పరిధిలో రెండు కంపార్ట్మెంట్లలో దాన్యం మక్కలు నిల్వ చేశారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు సిడబ్ల్యూఎస్ మార్కెట్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గోదాముల వద్ద చుట్టుముట్టిన వరదకు వరద నీరు పరిస్థితి గురించి కలెక్టర్ శశాంక అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గూడూరు మండల కేంద్ర సమీపంలోని ముసలమ్మ బాడవ వద్ద వరద ఉధృతి వద్ద చేపలు పడుతున్న ప్రజలను పోలీసులు అక్కడి నుంచి పంపించారు. భీముని పాదం జలపాతం వద్ద తాత్కాలికంగా పర్యటకులకు బ్రేక్ చేశారు. తహసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్ భీముని పాదం వద్ద గేటు వద్దకు వెళ్లి పర్యవేక్షించారు. ఏజెన్సీ గ్రామాలలో ఉట్ల, మట్టేవాడ, దొర వారి తిమ్మాపురం, నెలవంక, కొంగరగిద్ద, మచ్చర్ల, దామరవంచ, గోవిందాపురం, అపరాజపల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవెల్ వద్ద పోలీసులు, రెవిన్యూ సిబ్బంది భారీగేట్లను ఏర్పాటు చేశారు. గూడూరు మండలంలో లోతట్టు ప్రాంతాల్లో జలమయం కావడంతో సర్పంచ్ నూనెవత రమేష్ జేసీబీతో నిలిచిన నీరు పోయే విధంగా చర్యలు చేపట్టారు.


నల్లబెల్లిలో జలదిగ్బంధంలో పీహెచ్‌సీ...



సరుకులు పంపిణీ చేసిన బలరాం నాయక్

మహబూబాబాద్: భారీ వర్షాల మూలంగా గృహాలలోకి నీళ్లు వచ్చే ఉపాధి లేకుండా నష్టపోయిన పేదలకు నిత్యావసర ఎంతో ఉపయోగపడతాయనిమాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంద కోమరమ్మ కాలనీ, ఎమ్మార్పీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీను మాజీ బలరాం నాయక్ పరిశీలించి వారి సమస్యలను తెలుసుకొని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమస్యలు వివరించారు. కాలనీ ప్రజలకు పట్టణానికి రాకపోకలు బంద్ కావడంతో బలరాం నాయక్ స్వయంగా 30 క్వింటాళ్ల బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులను 1000 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబాద్ అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బీరన్న,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రియాజ్ అన్సారీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్,నాయకులు సుర్నేని రాము, భూక్యా శ్రీనివాస్, రాంకుమార్, రాకేష్, ముజ్జు,అరుణ్ నాయక్ పాల్గొన్నారు.


నెక్కొండలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...


ఖానాపురంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూజలు...

వర్షాలతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వమే ఆదుకోవాలి : దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలను ప్రభుత్వ గుర్తించి వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకుడు ఇట్టే దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కాచికల్ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న రాగిపెల్లి యాకయ్య ఇల్లు ముందు నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో కురిసిన వర్షాలకు చాలామంది పేద వాళ్ల ఇండ్లు కూలి పోయాయని, రైతులు పత్తి, మిరప పంటలు నష్టపోయారని వారిని గుర్తించి ఆదుకోవాలన్నారు. ఇల్లు కూలిపోయిన పేదలకు తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు సుధాకర్, మద్దెల యాదగిరి, అన్నపురం కష్టయ్య, ముత్యం వెంకన్న, గంజి యాకూబ్, సారంపల్లి యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాకయ్య, శ్రీను కుటుంబాలకు అండగా ఉంటాం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

వరదల్లో చిక్కుకుని మృతి చెందిన అన్నదమ్ములు పిండి యాకయ్య, పిండి శ్రీను కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండల పరిధిలోని పోచంపల్లి గ్రామ శివారులో గంట్లకుంట-పోచంపల్లి రోడ్డు తెగిపోయింది.ఆ వరదలో అన్నదమ్ములు ఇద్దరు కొట్టుకుపోయి మృత్యువాత పడ్డారు. తక్షణ సాయం కింద మంత్రి రూ. 50 వేలు అందజేశారు. ప్రభుత్వం తరపున వారికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామ చంద్రయ్య శర్మ, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సర్పంచ్ సుదగాని యాదలక్ష్మి మనోహర్, బొమ్మరబోయిన రాజు, రసాల సమ్మయ్య, ఉప సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : మంత్రి ఎర్రబెల్లి













నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. గురువారం మండలంలోని దర్దేపల్లి వాగు ఉధృతి ప్రవాహాన్ని మంత్రిఎర్రబెల్లి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ భారీ వర్షాలతో అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు మత మతల్లు పోస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్టాల్లో పాలు పంచుకోవాలని ఆదేశించారు. లో లెవెల్ కల్వర్టులతో వరదల ఉధృతి ఉండటం వల్ల ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని సమస్య తీవ్రతను గుర్తించి లో లెవెల్ కల్వర్టుల వద్ద హై లెవెల్ వంతెనలను నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, పాలకుర్తి, దర్దేపల్లి సర్పంచులు వీరమనేని యాకాంత రావు, ఇమ్మడి ప్రకాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, మునావత్ రమేష్ నాయక్, నాయకులు గజ్జి సంతోష్, బండి కిరణ్, కమ్మగాని మధు తదితరులు పాల్గొన్నారు.

10 గ్రామాలకు రాకపోకలు బంద్

భారీ వర్షాలతో వరదల వల్ల గురువారం పాలకుర్తి, దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల, రాఘవాపురం, గూడూరు, గోపాలపురం, వల్మిడి, ముత్తారం, బమ్మెర, పెద్ద తండా బి, బిఖ్యా నాయక్ పెద్ద తండా గ్రామాలకు మధ్య ఉన్న లో లెవెల్ కల్వర్టులు వరదల ప్రవాహం ఉధృతంగా ఉండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు ఎవ్వరూ బయటికి రాకూడదని అధికారులు కోరుచున్నారు.వరదలకు పంటలు కొట్టుకుపోవడంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని ముత్తారంలో వరద నీరు ముత్తారం గ్రామ సమీపంలో ఉన్న కుంటలోకి చేరడంతో రోడ్డుపై నుండి వరద ఉధృతి ప్రవహిస్తుందని స్థానికులు తెలిపారు. కుంటకట్టకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారు. పాలకుర్తి, శాతాపురంతో పాటు పలు గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు స్తంభాలపై పడడంతో విద్యుత్ వైర్లు తెగి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకుఅంతరాయం కలిగింది.స్థానికులు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో ఈదురు గాలులతో కూలిన చెట్లను తొలగించారు. వరదలతో లో లెవెల్ కల్వర్టుల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, నివారణ చర్యలు చేపట్టేందుకు పాలకులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జనగామలో భారీ వర్షాలు

జనగామ : జనగామ జిల్లాలో గత 5 రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెరువుకుంటలన్నీ నిండుకుండలా మారాయి. భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లన్నీ గండ్లు పడి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అత్యధికంగా జాఫర్గడ్ మండలంలో 258.3 మీమీ, చిల్పూర్ మండలంలో 194.0 మిమీ, పాలకుర్తి మండల కేంద్రంలో 190.0 మీమీ, జనగామలో 116.0మీమీ వర్షపాతం నమోదైంది. జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డుపైకి నీరువచ్చి చేరింది. నెహ్రూ పార్క్ పై నుండి కురుమవాడ మీదుగా సెయింట్ మేరీపాఠశాల వరకు పెద్దఎత్తున వరద తాకిడి వచ్చింది. దీంతో హైదరాబాద్ రోడ్డుపై రవాణా స్తంభించింది. అలాగే సిద్దిపేటకు వెళ్లే రహదారి బచ్చన్నపేట మండలం కట్కూరు సోలోమేలు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు పైపులు కొట్టుకు పోయాయి. దీంతో సిద్దిపేటకు బస్సులు పూర్తిగా బంద్ అయ్యాయి. అలాగే హనుమకొండకు వెళ్లాల్సిన రహదారి మీదికొండ వద్ద రాఘవపూర్ చెరువు మొత్తం అధికంగా పోవడంతో బస్సులను దారి మళ్ళించారు.గండిపడ్డ రోడ్డును జిల్లా కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. అలాగే హుస్నాబాద్‌కు వెళ్లవలసిన రోడ్డు వడ్లకొండ వాగు పైన పూర్తిగా పైపులు పుట్టుకపోవడంతో రహదారి దెబ్బతింది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన సీపీఎం బృందం

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలో జల మయమైన లోతట్టు ప్రాంతాలను సీపీఎం బృందం గురువారం పరిశీలిచింది. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్‌లు మాట్లాడుతూ పట్టణంలో నుండి విడుదలవుతున్న మురికి నీటిని బయటికి పంపడంలో ప్రణాళిక మున్సిపల్ పాలకవర్గం విఫలమైందన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమై ఇంట్లో ఉన్న బియ్యం నిత్యవసర వస్తువులు పూర్తిగా తడిసి ముద్దయినాయన్నారు. వర్షం నీరు ఇండ్లలోకి చేరడంతో విష సర్పాలు ఇండ్లలోకి వచ్చాయన్నారు. ఇండ్లు మునిగిపోయిన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. వర్షానికి కూలిపోయిన ఇండ్లకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, వర్షానికి తడిసి ముద్దయిన ఇండ్లకు పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అధికారులు సందర్శించి తగు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సమీకరించి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, నాయకులు భాషాపాక విష్ణు, కచ్చ గళ్ళ వెంకటేష్ దేవులపల్లి యాదగిరి, కొన్నే శాంత, పార్నంది మల్లమ్మ, గడ్డం జ్యోతి, దండం పోచమ్మ, ఊడుగుల నర్సమ్మ, ఉడుగుల వజ్రమ్మ, యాదగిరి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా చెరువు కుంటలు...

జిల్లాలో 953 చెరువులు ఉండగా వాటిలో ఇప్పటివరకు 865 పైగా చెరువులు నిండి మొత్తలు దుంకుతున్నాయి. మిగిలిన చెరువులు 75శాతం పైగా నీరు వచ్చినట్లుగా, ప్రస్తుతం వస్తున్న వరద నీటికి రెండు మూడు రోజుల్లో చెరువులన్నీ నిండే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ శివలింగయ్య

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు.జిల్లాలో ఎడతెరిపి లేకుండాకురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లు గోడలు కూలీ ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఎడతెరిపిలేని వానలు ఎర్రబారుతున్న మొక్కజొన్న, ప్రతి

పాలకుర్తి రూరల్ : చెరువులు,కుంటలు,లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.పత్తి, మొక్కజొన్న చేనులు ఎర్రబారుతున్నాయి. మెట్టపంటలో అంతర్ కృషి చేయుటకు వీలుకాక పోవడంతో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి పంట పాడైతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈనెల 17వ తారీకు బోనాల పండుగ సెలవు నాటి నుండి దాదాపు ఈ వారం వర్షాలు, ఇతరత్రా కారణంగా విద్యాసంస్థలకు సెలవులు కొనసాగుతున్నాయి. దీనివల్ల విద్యా సంవత్సరంలోని పని దినాలు పిల్లలు కోల్పోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

పొంగి పొర్లుతున్న వాగులు వంకలు

లింగాలఘనపురం : ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నెల్లుట్లలో ఐదు, వడ్డిచర్లలో ఐదు, కుందారంలో 2, లింగాలఘనపురం 1, నేలపోగుల 1, కొత్తపల్లి 2, గ్రామాల్లో ఇల్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు, కుందారం-పాలకుర్తి వెళ్లే వాహనాలను, గుమ్మడవెల్లి వెళ్లే వాహనాలను దారి మళ్లించినట్లు తహశీల్దార్ వినయలత తెలిపారు.మండల కేంద్రంలో ఊర చెరువు, పటేల్ గూడెంచెరువు,నవాబుపేట చొప్పనిచెరువు, నెల్లుట్ల పెద్ద చెరువు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నెల్లుట్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ముందస్తుగా సర్పంచ్ స్వరూపరాణి భూపాల్ రెడ్డి ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన నీరుపేద కుటుంబమైనా వడ్లకొండ ఎల్లయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూర్ చేయాలని ఎంపిటిసి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు పై కూలిన చెట్టు

మండల కేంద్రం సమీపంలో జనగామ-మోత్కురు ప్రధాన రోడ్డు పై పెద్ద చెట్టు అడ్డంగా గురువారం పడిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ విజయమనోహర్ ఎంపిటిసి భిక్షపతిల ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలిగించారు.

నెల్లుట్ల పెద్ద చెరువు మత్తడిలో చేపలు వేట

మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలో ఆర్టీసీ కాలనీ నెల్లుట్ల పెద్ద చెరువు గురువారం మత్తడి పడుతుంది. దీంతో నేషనల్ హైవే వరంగల్ టు హైదరాబాద్ హైవే కింది నుండి మత్తడి పోతుంటే ఐదు నుండి కిలోలు 10 కిలోలు చేపలు పడుతున్న బాటసారులు, పరిసర ప్రాంత ప్రజలు జనగామ పట్టణవాసులు చేపల వేటలో జాతర తలపించింది.

వరద ఉదతి నివారణకై సహాయక చర్యలు

స్టేషన్‌ఘన్‌పూర్ : వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని మీదికొండ గ్రామం కూడలి వద్ద, రాఘవాపూర్ చెరువు వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న రహదారిని జిల్లా కలెక్టర్ శివ లింగయ్య , డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం పరిశీలించారు.ప్రజారవాణాకు ఇబ్బందులకు గురి కాకుండా సహాయక చర్యలు చేపట్టారు. వీరి వెంట ఏసీపీ రఘుచందర్, తహశీల్దార్ పూల్ సింగ్, సీఐ రాఘవేందర్, ఎస్సై నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

163 బి నేషనల్ హైవే రహదారిని పరిశీలించిన ఏసిపి

బచ్చన్నపేట : జనగామ నుండి సిద్ధిపేట్ వరకు నూతనంగా అభివృద్ధి చేబోయే జాతీయ రహదారి పనుల్లో భాగంగా రహదారిని విస్తరించే క్రమంలో ప్రక్కన తాత్కాలిక రహదారి గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెగిపోవడంతో జనగామ సిద్దిపేట మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎసిపి దేవేందర్ రెడ్డి ఆ రహదారిని పరిశీలించిన క్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రాబోయే రోజుల్లో అప్రమత్తత ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలాగే రాబోవురెండు మూడు రోజుల వరకు ప్రజలు ఎటువంటి ప్రయాణాల రాకపోకలు చేయవద్దని మండల అధికారులు సూచించారు.

కుండపోత వర్షాలకు ఇల్లు, చెట్లు నేల మట్టం

నర్మెట్ట : మండలంలోని ఎడతెరిపి లేకుకుండ వర్షాలు కురవడంతో మండలంలోని ఇసికబాయ్ తండా, వెల్దండ గ్రామాల్లో ఇండ్లు కులినయి, రోడ్డులో చెట్లు నేలమట్ట మయ్యాయి. చెరువులు, కుంటలు కట్టలు తెంచుకొని ఊర్లలోకి వరద నీరు చేరింది. రోడ్లు తెగి ప్రజలు ప్రయాణం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని ఇసుకబాయి తండాలో కూలిన ఇళ్లను తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడీవో ఖాజా మోహిన్‌ద్దిన్ పరిశీలించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

మహబూబాబాద్ : భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందరాదని, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తారని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. భారీ వర్షాలకు జిల్లాలోని పాకేరు, మున్నేరు, ఆకేరు నదులు వరద ప్రవాహంతో ఉప్పొంగుతున్న దష్ట్యా జడ్పి ఛైర్పర్సన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, లతో కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు సందర్శించి పరిశీలించారు. ముందుగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జమండ్లపల్లి రహదారిపై నుండి ప్రవహిస్తున్న వరద నీటిని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావులతో కలిసి పరిశీలించారు.అనంతరం జడ్పి ఛైర్పర్సన్ ఆంగోత్ బిందుతో కలిసి బయ్యారం రహదారిలో బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న పెద్దవాగు చెరువు వరదను, వరద ముంపుకు గురైన నామాల పాడు కాజ్ వేను మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి వద్ద నూకల నరేష్ రెడ్డి తోకలిసి ఆకేరు నది ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండి నివేదికలు అందించేందుకు రెవిన్యూ, పోలీస్, పంచాయతీ, ఇరిగేషన్, ఫైర్ అధికారులకు విధులు కేటాయించి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.వ్యవసాయ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పశువులు, గొర్రెలు, మేకలను మేతకై విడిచి పెట్టరాదని కాపరులకు తెలియజెప్పారు.మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లరాదన్నారు.ముంపు ప్రాంతాల ప్రజలను, శిథిలావస్థకు చేరిన ఇండ్లలోని ప్రజలను 300 మందిని, సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని, ఆరు మాసాలు దాటిన గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్యం అందించేందుకు పి.హెచ్.సి.లకు తరలించాలని అదేశించామన్నారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలయిన సిగ్నల్ కాలనీ, ధర్మన్న కాలనీ, నిజం చెరువు ప్రాంతాల్లో సందర్శించి అధికారులతో, ప్రజాప్రతినిధులుతో మాట్లాడారు. ఎటువంటి ఆందోళన చెందరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, నీటిపారుదల అధికారులు సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసీల్దార్ లు ఇమ్మనియెల్, రమేష్, రామ్ ప్రసాద్, ఎంపీడీఓలు ధన్ సింగ్, చలపతి రావు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో మానుకోట

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. 12 గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో పట్టణం అంధకారమైంది. మహబూబాబాద్ పట్టణం చుట్టూ ఉన్న నిజాం చెరువు, కంబాల చెరువు, బంధం చెరువు, జానాల చెరువు, కృష్ణ స్వామి కుంట, రామ్ బద్రు చెరువులు నిండుకుండలుగా మారి మత్తడి పోశాయి. మానుకోట పట్టణంలో సుమారు 25 కాలనీలు వరద బీభత్సం సృష్టించింది మహబూబాబాద్ పట్టణానికి ఇతర మండలాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. మహబూబాబాద్ పట్టణంలో బంధం చెరువు పొంగి పొల్లడంతో కొరివి రహదారిలో ఓవర్ బ్రిడ్జి వద్ద మత్తడి మీరు రోడ్డుపై నుంచి రెండు పర్లాంగుల దూరంగా మూడు ఫీట్ల పైనుంచి పోయాయి. ఈ క్రమంలో మహబూబాబాద్ కొరవి ఖమ్మం మరిపెడ రాకపోకలు మూడు గంటలపాటు స్పందించాయి. అలాగే మానుకోట శివారులో నిజాం చెరువు పొంగి పొర్లడంతో మహబూబాబాద్ పట్టణ శివారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రహదారిపై నుంచి మూడు పర్లాంగుల దూరంలో మూడు ఫీట్ల నీళ్లపొంగి ప్రవహించడంతో మహబూబాబాద్ పట్టణానికి కేసముద్రం గూడూరు మండలాలకు, మహబూబాబాద్ నుంచి కేసముద్రం వెళ్లే తాళ్లపూసపల్లి రహదారిలో చెరువుల పొంగడంతో కాలువట్టు పైనుంచి నీళ్లు పోయి రాకపోకలు స్పందించి పోయాయి. మహబూబాబాద్ నర్సంపేట రహదారిలో భూపతి పేట వద్ద రోడ్డుపై నుంచి నీళ్లు పొంగి వెళ్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.మహబూబాబాద్ నెల్లికుదురు రహదారిలో రావిరాల స్టేజివద్ద, కేసముద్రం గూడూరు రహదారి, తొర్రూరు నెక్కొండ రహదారిలో అమలాపురం వద్ద, జిల్లెల వాగు పొంగి పోర్లడంతో చిన్న గూడూరు నుండి గుండం రాజు పెల్లి రహదారి, ఆకేరు వాగు పొంగి వర్లడంతో సోమవారం అనే గ్రామం నుంచి గుంటూరు వెళ్లే గ్రామానికి, మాదారపు చెరువు పొంగి పొల్లడంతో కంటాయపాలెం నుంచి గుంటూరు వెళ్ళే రహదారి, వట్టే వాగు పొంగి పోల్లడంతో చింతామణి గూడెం నుండి మొదల తిమ్మాపురం వెళ్లే రహదారి, పంది పంపుల వాగు పొంగి పొల్లడంతో కంబాలపల్లి నుంచి శుద్ద రేవు గ్రామానికి వెళ్లే రహదారులు స్తంభించిపోయాయి.అలిగేరు వాగు పొంగి పొర్లడంతో సంతులపోడు తండా నుంచి వ్యవసాయ పనులకు వెళ్లే రహదారులు, అర్పణ పెల్లి కాట్రపల్లి రాజన్నపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు, పాలేరు వాగు పొంగి వెళ్లడంతో తానంచెర్ల గ్రామం నుంచి వాళ్య తండాకు వెళ్లే రహదారి, జమ్ము కుంట చెరువు పొంగిపొర్లడంతో రాంపురం నుంచి బాబూజీ గూడెం వెళ్లే రహదారి స్తంభించిపోయింది. ఆకేర్‌వాగు పొంగి పొర్లడంతో మరిపెడరహదారిలో పురుషోత్తమాయగూడెం ఉల్లేపల్లి లూనావత్ తండా వద్దా రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లావ్యాప్తంగా 18 మండలాలలో రహదారులపై 50 చోట్ల నీళ్లు పొంగి పొర్లినాయి. జిల్లావ్యాప్తంగా 1594 చెరువులు ఉండగా అన్ని చెరువులో నేటితో పొంగిపొర్లాయి. 100కుపైగావిద్యుత్ స్తంభాలు డ్యామేజీ అయ్యాయి 300 పైగా గృహాలు వరద నష్టం తాకిడి కలిగింది. మానుకోట శివారు జమాల పెల్లి వద్ద మున్నేరు వాగు పక్కనే ఉన్న తోటలో రాత్రి కాపలాకు వెళ్లిన వృద్ధుడు మున్నేరు వాగు వరదలో చిక్కుకోగా స్థానిక ప్రజలు వెళ్లి రక్షించారు. జిల్లాలో వరద పరిస్థితిని మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్ఏ బానోత శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్చంద్ర పవర్ సమీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలని ఢిల్లీ నుంచి ఎంపీ మాలోతు కవిత అధికారులను ఆదేశించారు.

మానుకోటలో నీట మునిగిన కాలనీలు...

మహబూబాబాద్ పట్టణంలో గోపాలపురం ఆకుల లక్ష్మి నగర్, వేల్పుల సత్యంనగర్, స్నేహనగర్, సుందరయ్య నగర్, ఏటిగడ్డ తండా, జమాన్లపెల్లి , ఎమ్మార్పీఎస్ కాలనీ,ఎన్టీఆర్ కాలనీ, జ్యోతిబస్ కాలనీ,గుండ్లకుంట హనుమంతరావునగర్, కేటీఆర్ కాలనీ, మంద కొమరంనగర్, సిగ్నల్ కాలనీ, జగన్‌కాలనీ, ధర్మన్న కాలనీ, నందమూరి నగర్, రెడ్డికాలనీలకు వరద తాకిడి కనిపించింది. నేలమట్టమైన గృహాలు నష్టాన్ని అంచనా వేయడంలో అధికార యంత్రం సిద్ధమైంది. భారీ వర్షం మూలంగా మానుకోట పట్టణం అంధకారమైంది. రాత్రి పదిగంటల నుంచి ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కరెంటు లేకపోవడంతో మిక్సీలు గ్రైండర్లు తిరగకపోవడంతోహెూటల్లో మూసివేశారు. స్కూల్లో ఫైనాన్స్ సంస్థలు మూతపడ్డాయి. గత వారం రోజులుగా వర్షాల మూలంగా రాకపోకలు లేకపోవడంతో తొర్రూరు రహదారిలో రెండో పెట్రోల్ బంకులు డీజిలు కొరత ఏర్పడింది. రైతులు వ్యవసాయ పనులు మానివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ స్తంభం విరిగిపడింది...

చిన్నగూడూరు : భారీ వర్షాల నేపథ్యంలో మండల కేంద్రంలో విద్యుత్ స్తంభం విరిగి పడింది. అదే సమయంలో విద్యుత్ సరఫరా కూడా అవుతుంది. ఇంటి మీద కాకుండా ఇంటి ముందర పడడంతో పెద్ద ప్రమాదం తప్పిందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన సకాలంలో రాలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

ఏడు బావులను ఎవరు సందర్శించకూడదు

కొత్తగూడ : మండలంలోని వాగులతో పాటు గంగారం మండలంలోని ఏడు బావులను ఎవరు సందర్శించకూడదని కొత్తగూడ ఎస్సై నగేష్, గంగారం ఎస్సై దిలీప్‌లు హెచ్చరించారు. గురువారం మండలంలోని వాగులతో పాటు గంగారం మండలంలోని ఏడుబావుల జలపాతం వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎట్టి పరిస్థితిలోను బయటికి రాకూడదని, వరద తీవ్రత పెరిగిందని వాగులు పొంగిపొర్లుతున్నాయన్నారు. వాగులు జలపాతాల వద్దకు వెళ్లి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. వారివెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్ష ప్రభావిత ప్రాంతాల సందర్శించిన కలెక్టర్

బయ్యారం : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కే. శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ కలిసి మండలంలోని పాకాల ఏరు, నామాలపాడు జున్నుల వాగు, కోటగడ్డ, బంజారా తండా, మొట్ల తిమ్మాపురం, గౌరారం తదితర వరద ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిడిఒ చలపతి రావు, తహసీల్దార్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు నేలమట్టం, నీటిలో మునిగిన కోళ్ల ఫామ్ షెడ్

తొర్రూర్ రూరల్ : ఎడతెరిపిలేని వర్షాలతో సోమారపు కుంట తండాలోని బానోతు ధ్వలికి చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. మండలంలోని జన్మస్థానంపురం గ్రామం సుందర్ తండాలోని బానోత్ వెంకట్రామ్‌కు చెందిన కోళ్ల ఫారం వరదనీటిలో కొట్టుకుపోయింది సుమారు 4100 కోడి పిల్లలు చనిపోయాయి. సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది ప్రభుత్వం ఆదుకొని సహాయం చేయాలని వారు కోరారు.

బంధం చెరువుకు గండి : తహసిల్దార్ యోగేశ్వరరావు

నెల్లికుదురు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో గచ్చు బంధం చెరువు కుంట తెగిందని, ఆలేరు గ్రామంలో పెద్ద చెరువుకు బుంగ పడిందని నెల్లికుదురు తహసిల్దార్ యోగేశ్వర్, ఎంపీడీవో శేషాద్రి తెలిపారు. గురువారం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ఆలేరు గ్రామంలో బొంగబడితే ఇరిగేషన్ అధికారులతో కలిసి పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి రెడ్డి, అనిల్, కాలేరు శ్రీవేణి, ఇరిగేషన్ అధికారులతో పాటు మండలటిఆర్ఎస్అధ్యక్షుడు పరుపాటు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గచ్చు బంధం చెరువును వెంటనే మరమ్మతు చేపట్టి రైతులను ఆదుకోవాలి పట్టాలి : సర్పంచ్ ఉప్పలయ్య

మండలంలోని గ్రామంలో నరసింహుల గూడెం గ్రామంలో గచ్చుబంధం చెరువు గండిపడి నిరంత వెళ్లిపోయిందని వెంటనే ఆ గండిని గూర్చి రైతులను ఆదుకోవాలని గ్రామ ఉప్పలయ్య కోరారు. మా గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు నుండి గండిపడి నీరు అన్ని బయటికి వెళుతుంటే వెంటనే తహసిల్దార్‌కు ఆర్డీవోకు తెలిపారని వారు వచ్చి చూశారని ఇరిగేషన్ అధికారులు రేపు వస్తానని చెప్పారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు వచ్చి ఆ గండిని పూడ్చి ఉంటే మళ్ళీ ఆ చెరువు నుండి రైతులు వ్యవసాయం చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని లేకపోతే వ్యవసాయం చేసుకునే రైతులు చేసుకోలేక పోయి అనేక కుటుంబాలు ఇబ్బందులు పడతారన్నారు.

మమ్ములను ప్రభుత్వమే ఆదుకోవాలి...

నెల్లికుదురు : ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మా ఇల్లు నాని పూర్తిస్థాయిలో కూలిపోయాయని మేము ఇప్పుడు ఉండటానికి ఇల్లు లేవని మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని బాధితులు గోపగాని శ్రీలత, కాజికల్ గ్రామానికి చెందిన రాగిపెల్లి యాకయ్య, చెడుపాక ఉప్పలయ్య దాసర బోయిన సాయిలు, లింగాల దేవేందర్, గంజి సోమక్క, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల కొమరయ్య, గాదరి వెంకటమ్మ, పొట్ల కార్ల లచ్చమ్మలు అన్నారు. బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరు నుండి మత్తడి పోస్తున్న క్రమంలో మత్తడి ఉధృతంగా ప్రవహిస్తూ నీరు పోతున్న క్రమంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన కాజు వే ప్రక్కన వరదకు డాంబర్ మరియు రోడ్డు డ్యామేజ్ అయి మట్టి కొట్టుకొని పోయి ఆ కాజ్వే మీద కెళ్ళి ఇప్పుడు పోరాకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆ ప్రాంత రైతులు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ప్రజాప్రతిని కోరుతున్నామన్నారు. కానీ కొంతమంది ప్రజలు కాంట్రాక్టు నిర్లక్ష్యం నాణ్యతతో పోయకుండా నిర్మించిన కాజ్వే ఇంకా నాలుగు కాలువలు పెట్టినట్లయితే ఈ ప్రమాదం జరిగేది ఉండేది కాదన్నారు.

మండలంలో భారీగా వర్షపాతం నమోదు

పెద్దవంగర : మండలంలో 215.2 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. మండల పరిధిలోని 37 చెరువులతో పాటుగా, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. 22 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పదుల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి వెంకట్ రెడ్డి గేదె విద్యుదాఘాతంతో మృతి చెందింది. వరద ఉధృతి బాగా ఉండడంతో మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పెద్దవంగర-ఉప్పెరగూడెం, గంట్లకుంట-అవుతాపురం, చిట్యాల-బొమ్మకల్లు, ఉప్పెరగూడెం-అవుతాపురం గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై రాజులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

తొర్రూరు : పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దు అని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కమిషనర్ పీ.సరస్వతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వలన రోడ్లపై చెట్లు జెసిబి సహాయంతో తొలగించామన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 13వ వార్డులో కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్న వాళ్లను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 12 వ వార్డులో ఉంటున్న 21 కుటుంబాలను ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కు తరలించి వారికి వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లను జెసిబి సహాయంతో కూల్చివేశామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్లు భూసాని రాము, తుణం రోజా, సంగీత రవి, యమునా జంపా, సునీత జైసింగ్, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి శంకర్, నాగజ్యోతి నాగరాజు, గూగులోత్ శంకర్. కొలుపుల శంకర్ పాల్గొన్నారు.

ప్రజలకు సహాయక చర్యలు చేపట్టండి

తొర్రూర్ రూరల్ : ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం తొర్రూర్ నుండి అమ్మాపురం వెళ్లే ప్రధాన రహదారిపై వరద ఉధృతికి కల్వర్టు కూలిపోవడంతో పరిశీలించి అధికారులకు తొందరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వెల్లికట్టే, నాంచారి మడూర్, మాటేడు, గ్రామాల్లో పర్యటించారు చెరువులను పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వెల్లికట్టే గ్రామంలోని బంధు సంధ్య మృతి చెందగా అంత్యక్రియలకు హాజరయ్యారు. నాంచారి మడూర్ జామల తండాకు చెందిన పిక్ల నాయక్ మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏ సమస్య ఉన్న అధికారుల, నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య , జడ్పీ ఫ్లోర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, వైసీపీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు కడెం యాకయ్య, నాయకులు లకావత్ యాకుబ్ నాయక్, పోసాని రాములు, ముద్దం వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరదలతో అష్ట దిగ్బంధనంలో మండల కేంద్రం

గార్ల : గత నాలుగు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనజీవనం స్తంభించిపోయింది. మండల కేంద్రానికి వివిధ గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రాంపురం వద్ద పాకాల చెక్ డ్యాం పై వరదనీరు పరవళ్ళు తొక్కుతుండటం, చెక్ డ్యాం కు భారీగా చేరుకున్న వరదనీరు సత్యనారాయణ పురం వెళ్లే ప్రధాన రహదారి పై చేరుకోవడంతో రాంపురం, సత్యనారాయణ పురం, ఉమ్మడి ముల్కనూరు పంచాయతీ పరిధిలోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోపాలపురం సమీపంలో గంగమ్మ గుడి వద్ద తొక్కుడు వాగు పై వరద నీరు ప్రవహిస్తూ ఉండటంతో పోచారం ప్రాంతానికి రాకపోకలు స్తంభించిపోయి.గార్ల శివారు బంధం కాలువపై అధిక వరదనీరు ప్రవహించడంతో డోర్నకల్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. పాకాల ఏరు వరద ఉధతికి రాంపురం లోతట్టు ప్రాంతం జలమయమైంది. మండలంలోని చెరువులు, కుంటలు మత్తడిపోశాయి.

















గార్ల పెద్ద చెరువు అలుగు...

మండలంలోని సీతంపేట గ్రామ సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువుకు బయ్యారం చెరువు అలుగు నుండి ఎర్రకాలువ ద్వారా భారీగా వరద నీరు రావడంతో గురువారం మత్తడి పోసింది. గార్ల చెరువు అలుగు పోయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కూలిన ఇంటిని పరిశీలించిన సీపీఎం, ఐద్వా శ్రేణులు

గార్ల : మండల కేంద్రానికి చెందిన కంద్రాథి అన్నపూర్ణమ్మకు చెందిన పురాతన పెంకుటిల్లు శిధిలవస్థకు చేరి పాక్షికంగా కూలిపోవడంతో సిపిఎం, ఐద్వా అధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, సిపిఎం జిల్లా నాయకులు భూక్య హరినాయక్‌లు మాట్లాడుతూ ఇండ్లు కూలీన భాధితులకు ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం క్రింద డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, ప్రస్తుతం తాత్కలిక అవసరాలకు ఆర్థిక సహయం అందించాలని డిమాండ్ చేశారు. కూలిన ఇంటిని పరిశీలించిన వారిలో సిపియం, ఐద్వా నాయకులు ఎం.గిరిప్రసాద్, ఎ.సత్యవతి, స్వరూప, జ్యోతి, శోభ, శరత్ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తును సమష్టిగా ఎదుర్కొందాం : మేయర్

వరంగల్ : ప్రకృతి విపత్తును సమష్టిగా ఎదుర్కొందామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బల్దియా పరిధిలో నీటమునిగిన ప్రాంతాల్లో వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాలతో కలిసి మేయర్ పర్యటించారు.ఈ సందర్భంగా నీట మునిగిన ప్రాంతాలైన బీఆర్‌నగర్, ఎస్ఆర్ఆర్ తోట, హంటర్ రోడ్, రామన్నపేట, చిన్న వడ్డేపల్లి చెరువు, కీర్తి బార్ వద్ద గల నాలా, మర్రి వెంకటయ్య కాలనీ-2, వీవర్స్ కాలని, లోతుకుంట తదితర ప్రాంతాల్లో పర్యటించి వరద తీరును కార్పొరేటర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీవర్షం కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ లైన టోల్ ఫ్రీ నెం 18004251980 మొబైల్ నంబర్ 9701999645,వాట్స్ ఆప్ నంబర్ 7997100300లలో సంప్రదించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పురాన్, బస్వరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాగుపై బ్రిడ్జి నిర్మించాలి : జనసేన మండల పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో నాజీ తండకు వెళ్లే రహదారిలో గతంలో లో లెవెల్ మోరి నిర్మించారని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లో లెవెల్ మోరి నుండి అధికంగా వరద ప్రవహిస్తుందని కారణంగా రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నాజీ తండా వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వరద ప్రవాహాలకు నాజీ తండా వాగు భారీ వరద నీరు ప్రవహిస్తుందని తెలిపారు. ప్రయాణికులు, ఉద్యోగులు వరద కారణంగా రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ఈ రహదారి వెంట కొత్తగూడెం, గంగారం, నర్సంపేట, గూడూరు,ఖానాపురం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నాజీ తండా వాగు ప్రవాహానికి ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం కూడా ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాజీ తండా వాగుపై బ్రిడ్జి మంజూరు చేసి నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారాన్ని చూపెట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

వర్షాన్ని లెక్కచేయకుండా సమ్మెలో జీపీ పాల్గొన్న కార్మికులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మా వేదన పట్టించుకోండి సారూ... అంటూ జీపీ కార్మికులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా సమ్మె కొనసాగిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె గురువారంతో 22 రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వినూత్నంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గేదెకు విన్నవించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కందాలోజు రాజు మాట్లాడుతూ తమ సమస్యల్ని పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రావుల జగన్నాథం, మండల నాయకులు బోసురాజు, కుంభం రాజు, ఎడ్ల రాజు, గుర్రం పెంటమ్మ, గోవింద లక్ష్మి, సింగపురం కొమరమ్మ, గుర్రం లక్ష్మి, జలగం పీరమ్మ, సారయ్య, రాజేష్,హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజిని,బాబు, అరవింద్, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వరదల తాకిడికి వరంగల్ తూర్పు విలవిల









నవతెలంగాణ-మట్టెవాడ

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం వరంగల్ తూర్పు ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేసింది. 2020లో వచ్చిన వరదలకు మించిన వరదలు వరంగల్లును చుట్టుముట్టడంతో తూర్పునియోజకవర్గంలోనీ పలు కాలనీలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్ ఏరియాలోని శాఖరాశి కుంట, శివనగర్, పెరిక వాడ మేదరి వాడ, శివనగర్, రామన్నపేట, రంగంపేట, ఎస్ఆర్ఆర్ తోటలు ఆరు అడుగుల లోతు మేరకు నీళ్లు కాలనీలను చుట్టుముట్టడంతో ప్రజలు బయటికి వచ్చే పరిస్థితి లేక వారి వారి నివాసాలలో బందీలు అయ్యారు. అధికారులు వచ్చి ఎప్పుడు రక్షిస్తారో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. తినడానికి తిండి లేక తాగడానికి నీరు లేక తీవ్ర అవస్థల పాలు అయ్యారు.

గాలి వానకు నేల కూలిన భారీ వృక్షాలు

గాలులతో కూడిన వర్షాల కారణంగా తూర్పు నియోజకవర్గంలోని రహదారులపై భారీ వృక్షాలు నేల కుళాయి. వరంగల్ ఖమ్మం రహదారిపై, నాయుడుపంపు జంక్షన్‌వద్ద భారీ వక్షం వీరికి రహదారిపై పడడంతో అధికారులు చెట్టు కొమ్మలను తొలగించారు. కరీమాబాద్ రహదారిపైవృక్షాలు ఈదురు గాలుల కారణంగా నేలపై పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అలుగు పారిన ఖమ్మం రహదారి

వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్లే ప్రధాన రహదారి చెరువును తలపించింది. చెరువు అలుగు పారినట్టుగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ వెనుక వైపు నుండి వరద నీరు ఖమ్మం రహదారి డివైడర్ పై నుండి అలుగు పారడంతో ఖమ్మం వరంగల్ వైపుకు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి తూర్పు కోట వైపున ఉన్న మట్టి కోట చుట్టూ ఉన్న అగర్తల చెరువు ఆక్రమణాల కారణంగా కనుమరుగు అవడంతో వరద నీరు రోడ్డు వైపుకు వచ్చి లోతట్టు ప్రాంతాలైన ఉరుసు కరీమాబాద్ చెల్లల్లగడ్డ ప్రాంతాలను ముంచిందని కాలనీవాసులు లబోదిబోమన్నారు.

ఉద్భృతంగా ప్రవహించిన బొంది వాగు

హంటర్ రోడ్డు భద్రకాళి ట్యాంక్ బండ్ పోతన నగర్ రంగంపేట మీదుగా అలంకార్, పెద్దమ్మ గడ్డ మీదుగా నాగారం చెరువులో కలిసే బొంది వాగు ఉధృతంగా ప్రవహించింది దీంతో బొందివాగు పరిసరాల ప్రాంతాలైనభద్రకాళి ట్యాంక్ బండ్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్, బృందావన, సంతోష్ మాత కాలనీ, పోతన నగర్, రంగంపేట రామన్నపేట, కాలనీ, 12 మోరీల వద్ద రహదారులు అన్ని గోదావరి నది ప్రవాహాన్ని తలపించాయి. బొంది వాగుకు ఆనుకొని ఉన్న ఎన్టీఆర్ నగర్ మొదటి అంతస్తు మునిగి పోయే మేర బొంది వాగు వరద నీరు ప్రవహించింది.

భారీ వరదనీరులో అండర్ బ్రిడ్జి, ములుగు రోడ్డు, భద్రకాళి దేవాలయ రహదారులు

వరంగల్ చౌరస్తా నుండి శంభునిపేట వైపుకు వెళ్లే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు భారీగా నిలిచిపోయింది. అండర్ బ్రిడ్జి రైల్వే ట్రాక్‌ను మరో మూడు ఫీట్ల మేర వరద నీరు చేరితే తాకే అంత స్థాయిలో నీరు నిలిచిపోవడంతో శంభంపేట వరంగల్ చౌరస్తా మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ములుగు రోడ్డు వద్ద బుద్ధి వాగు ఉధృతికి ములుగు రోడ్డు పైన ఉన్న మసీదు శిఖరం మాత్రమే కనిపించింది అంటే వరద ఉధృతిని ఎంత భారీగా ఉందో ఊహించుకోవచ్చు. వరద ఉధృతికి హనుమకొండ, వరంగల్‌లను కలిపి ప్రధాన రహదారి అలంకార్ వరకు భారీగా నీరు చేరడంతో రాకపోకలు పూర్తిగా స్పందించాయి. భద్రకాళి ఆలయం వైపుకు వెళ్లే ప్రధాన రహదారి అయ్యప్ప టెంపుల్ వద్ద వాగు ప్రవాహానికి భద్రకాళి ఆలయం వైపు నుండి బయటికి వచ్చే వారికి దారి లేక తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కాపువాడ వైపు భద్రకాళి చెరువు మత్తడి పడడంతో అటువైపు మత్తడి నీరు, ఆలయానికి పొంది వాగు ప్రవాహం కారణంగా కాపువాడ ప్రాంతం మొత్తం నీట మునిగి ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ఇళ్లలో బందీలు అయినా పలువురిని అధికారులు బోట్ల ద్వారా పునరావాస కేంద్రాలకు తరలించారు. అడుగు తీసి బయట పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న ప్రజలను లైఫ్ జాకెట్లు వేసి బోట్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పునరావాస కేంద్రాలు ప్రజలతో కిక్కిరిసిపోయాయి.పునరావాస కేంద్రాలలో ప్రజలకు కావలసినభోజనం, నీటిసదుపాయాలను సమకూర్చారు.

జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి త్వరగా కోలుకోవాలి

యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి

నవతెలంగాణ-నెల్లికుదురు



ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని వివిధ గ్రామాల్లో వర్షంలోని పర్యటించి ప్రజల బాగోగులు చూసేందుకు తిరగడంతో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి అస్వస్థకు గురయ్యాడని వెంటనే త్వరగా కోలుకొని మీ సేవలు మండలానికి అందించాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లులింగమూర్తి అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తన సొంత స్వగృహానికి వెళ్లి పరామర్శిస్తు న్నారని గురువారం ఆయన కోలుకోవాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు వర్షాలకు ఎలాంటి ఇబ్బందులు పడవద్దు అని వర్షంలో నేను సైతం అంటూ తన ప్రాణాలను లెక్కచేయకుండా మండలము వివిధ గ్రామాలలో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల ప్రజాప్రతినిధులతో తిరుగుతూ అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఏ కష్టం వచ్చినా మనం తీర్చాలంటూ వర్షంలో పర్యటించి నేడు జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి అస్వస్థతకు గురవటం బాధాకరమన్నారు. జెడ్పిటిసి బ్రేకప్ శ్రీనివాస్ రెడ్డి ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ప్రజలకు దగ్గర్లో ఉండి ప్రతి విషయంలో వారి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతూ నెల్లికుదురు మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ అవసరమైతే మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారం తీసుకొని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాడన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు బాగుండాలని ఇబ్బందులు పడవదని ఉద్దేశంతో వర్షంలో తిరగడం వల్ల అతనికి జ్వరం వచ్చి అస్వాస్థతకు గురయ్యాడని అలాంటి మంచి గొప్ప వ్యక్తి వెంటనే కోలుకొని తిరిగి సేవలను మండలానికి అందించి ప్రజల బాగోగులకు చూసుకోవాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను కల్పించాలని మండలం వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పరామర్శిస్తూ ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాలు ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాలేరు గోపాల్, కారుపోతుల సుమన్,వేములపల్లి వెంకటేశ్వర్లు, బాణాల యాకన్న, యదగని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ఆర్థిక సహాయం అందజేసిన జెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన దొరపటేల్ సువర్ణపాక వరదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు పూసం రమేష్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, రావూరి సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత మూడు వారాలుగా చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం శోచనీయమని కామేపల్లి జెడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావులు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మకు గురువారం మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మె చేస్తున్న కార్మికులకు ఐదు వేల రూపాయలను విరాళంగా అ సంఘం రాష్ట్ర నాయకులు బి.అప్పిరెడ్డి, మండల నాయకులు పి.దాస్‌లకు అందించారు.

చెక్ డ్యాం వద్ద కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన

రాంపురం పాకాల ఏటిపై ప్రభుత్వం హై లెవల్ బ్రిడ్జి నిర్మించకపోవడం ప్రభుత్వ అసమర్థత పాలనకు నిదర్శనమని కామేపల్లి జెడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ మండిపడ్డారు. పాకాల ఏటి వరదనీటి ప్రవాహాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి ఆందోళన నిర్వహించారు.హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ అందోళనలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ తదితరులు ఉన్నారు.

కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 1 లక్ష 25 వేల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారని మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ కోటిరెడ్డి అన్నారు. గురువారం జరిగిన ప్రధానమంత్రి కార్యక్రమాన్ని మన గ్రోమోర్ తొర్రూరు సెంటర్లో 50 మందికి పైగా రైతులతో లైవ్ స్ట్రీమింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఇందులో భాగంగా పీఎం ప్రణామ అను కార్యక్రమాన్ని కూడా ఉద్దేశించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం మన భూమిని కాపాడుకోవడానికి రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడవల్సిందిగా కోరారు. భారతదేశంలో రైతులు 10 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు వాడుతున్నారనారు. దీనిని 3 లక్షల టన్నులకు తగ్గించుకొన వలసిన అవసరం ఉందని, దీనివలన 3000 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని అందులో 1500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వాలకి ఇచ్చి సేంద్రియ వాడకం ప్రోత్సహించవలసిందిగా కోరుచున్నామనారు. కోరమండల్ ఇంటర్నేషనల్ వంటి ప్రఖ్యాతి సంస్థలు ఇందులో పాలుపంచుకుంటున్నాయనారు. గంధక యూరియాని లాంచ్ చేశారు. దీనివలన భూమిలో గంధకం లోపాలను నివారించవచ్చు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 14వ విడత నిధులను విడుదల చేశారు. డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా 1600 రైతు సహకార సంఘాలను ఓఎన్డిసితో అనుసంధానం చేయబడునని తెలిపారు. మన గ్రోమోర్ సెంటర్లో ఉచిత భూసార పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. తద్వారా మన భూములకు ఎంత ఎరువులు అవసరం అవుతాయి అనేది తెలుసుకోవచ్చు. మన గ్రోమోర్ సెంటర్లో అన్ని రకాలైనటువంటి సేంద్రియ ఎరువులు, రసాయనక ఎరువులు, పురుగు మందులు లభ్యమవుతాయని తెలిపారు. మన వ్యవసాయానికి తగినటువంటి శాస్త్రవేత్తల సలహాలను అన్ని మన గ్రోమోర్ సెంటర్లలో ఉచితంగానే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ మధు, రైతులు పాల్గొన్నారు.

ఎంపీపీ అవిశ్వాస తీర్మానానికి హైకోర్టు బ్రేక్

నవతెలంగాణ-సంగెం

గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య పై మండల ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి బ్రేకులు పడ్డాయి. హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ పత్రాలను గురువారం ఆర్డిఓకు సమర్పించడానికి వెళ్తే కోర్టు నుండి డైరెక్ట్‌గా మాకు వస్తేనే ఆర్డర్ తీసుకుంటామని మీరు ఇచ్చే ఆర్డర్ తీసుకోమని ఎంపీపీ సౌజన్యతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎంపీపీ అధికారులను నిలదీయడంతో ఎట్టకేలకు హైకోర్టు ఆర్డర్ కాపీని తీసుకున్నారు.ఈ విషయమై ఎంపీపీ మాట్లాడుతూ అధికార పార్టీకి తొత్తులుగా అధికారులు మారకూడదని అన్నారు.సామాన్య ప్రజలు ఎవరు వినతి పత్రం ఇచ్చినా, ఆర్డర్ కాపీలు ఇచ్చిన స్వీకరించాలని అన్నారు. అధికార యంత్రాంగం ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉండాలే తప్ప అధికార పార్టీకి కొమ్ము కాయకూడదని ఆమె అన్నారు. అన్యాయంపై న్యాయమే గెలుస్తుందని అన్నారు.ఒక మహిళా ఎంపీపీ పై ఈ విధమైన రాజకీయ కక్ష సాధింపు చర్యలు ప్రజలు గమనిస్తున్నారని అధికార పార్టీని హెచ్చరించారు.

సర్టిఫికెట్, దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం బండ్లగూడెం గ్రామంలో గత 15 రోజులుగా నాక్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న వారికి భవన నిర్మాణ రంగం, ఎలక్ట్రిషన్ రంగాలలో నిర్వహిస్తున్నటువంటి శిక్షణ తరగతులు ముగిసినాయి. గురువారం మండలంలోని, బండ్లగూడెం గ్రామ సర్పంచ్ కాటన్ విజయ కుమారస్వామి అధ్యక్షతన శిక్షణ పూర్తి చేసుకున్న ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎంపీపీల ఫోరమ్ అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సర్టిఫికెట్స్, దుస్తులు హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాక్ శిక్షణ బృందం సభ్యులు వేణు గోపాల్, కరుణాకర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో చిక్కుకున్న ప్రజలకు అండగా సీపీఎం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరం వారం రోజుల నుండి ఎడతెగ కురుస్తున్న వర్షాలకు నగరం అంత జలమయం అయ్యి ఇండ్లలోకి వరద నీరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రంగసాయిపేట ఏరియా సిపిఎం పార్టీ అండగా ఉన్నామంటూ భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఏరియా శాఖ సభ్యులు, 41వ డివిజన్ కార్యదర్శి కానిపాక ఓదేలు ఆధ్వర్యంలో ముంపుకు గురైన కాలనీల వాసులను కలుసుకొని మేమున్నామని భరోసాను కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వపు అసమర్థ నిర్ణయాల వల్ల వరంగల్ నగరాన్ని వరదలు చుట్టుముట్టాయని, నాళాలు, చెరువులు విచ్చలవిడిగా కబ్జాలకు గురవుతున్న పట్టించుకోకపోవడం వల్లే నగరానికి ఈ పరిస్థితి దాపురించి ప్రజలు వరదల్లో చిక్కుకున్నారన్నారు. రంగసాయిపేట అగర్తల చెరువును నామరూపాలు లేకుండా చేశారని, నాళాలను నామరూపాలు లేకుండా చేశారని, చెరువులు నాళాలు లేకపోవడంతో చెరువులోకి వెళ్లాల్సిన వరద నీరు దిగువన ఉన్న కాశీకుంట, డీకే నగర్,విశ్వనాథ్ కాలనీ బచింమైల, నాగేంద్ర నగర్, శానుపురం నాగేంద్ర నగర్ విద్యానగర్, పలు డివిజన్లను ముంచేత్తాయని ఆరోపించారు.ప్రభుత్వం వరదల వల్ల ముంపునకు గురైన బాధితులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని , దెబ్బ తిన్న ఇండ్ల ప్రతికుటుంబానికి 25 కిలోల బియ్యం 10 వేల ఆర్థిక సహాయం అందించాలని అలాగే ఇండ్లు కూలిన వారికి లక్ష రూపాయలు సహాయం ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యదర్శులు వెలుగు మాదవి, మైరునిస్సా, ముంతాజ్, కోట విజయ్ కుమర్, మంద కిట్టు, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు ఆవాజ్ కమిటీ కార్యదర్శి ఏండి అజ్జు, మిట్టపెల్లి రమేష్, ఆయేషా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నార్లవాయి అంటుకుంట చెరువుకు గండి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని నార్లవాయి గ్రామంలో ఉన్న అంటుకుంట చెరువుకు గురువారం ఉదయం గండి పడింది.నాలుగైదు రోజులుగా పడుతున్న వర్షాలకు కట్ట మీద ఉన్న పెద్దచెట్టు కూలి కట్టకు గండి పడింది చెరువుకట్టకు వెంటనే మరమ్మత్తు చేసి గండిని పూడ్చితేనే చెరువు కట్ట తెగకుండా ఉంటుందని గ్రామస్తులు వేడుకుంటున్నారు. గండిని తక్షణమే పూడువకుంటే చెరువులో నీరంతా పంట పొలాల మీదికి పారి పంటలు నాశనం అయ్యే అవకాశంఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నెక్కొండలో వరద బీభత్సానికి 20 ఇళ్లు ధ్వంసం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలంలో బుధవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్ష బీభత్సానికి మండల వ్యాప్తంగా 20 ఇండ్లు పాక్షికంగా,కొన్ని పూర్తిగా ధ్వంసం అయినట్లు తాసిల్దార్ డీఎస్ వెంకన్న తెలిపారు. వరద బీభత్సానికి ముంపు గ్రామాల్లోని ప్రజలకు ముందస్తు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తరలించామన్నారు. మండలంలోని మంగళ్ తండా వాసులను కస్నతాండలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి 140 మందిని తరలించామన్నారు. అలాగే చంద్రుగొండలో 90 మందికి, బంజరుపల్లిలో 80 మందికి ముందస్తుగా పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ చెప్పారు. మండలంలో అవసరమైన మూడు చోట్ల కేంద్రాల ఏర్పాటు చేశామని, మరిన్ని అవసరమైన చోట్లలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఏర్పాటు చేసినటువంటి పునాస కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించామన్నారు. మండలంలోని అప్పలావుపేట గడ్డల సమ్మయ్య చెందిన ఇల్లు రాత్రి కురిసిన వర్ష బీభత్సానికి ఇంటి చుట్టు నీరు చేరడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే బయటికి రావడంతో అర్ధరాత్రి ఇల్లు కూలి నేలమట్టమయింది. ప్రమాదంలో బాధితులకు ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ వడ్డె రజిత సురేష్ పరామర్శించి ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు సిఫారసు చేస్తామన్నారు. నెక్కొండ మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు 237 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైందన్నారు.

వరద బాధితులకు ఆహారం అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిరాశ్రయులైన బాధితులకు గురువారం 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశం మేరకు వరద బాధితులకు నేడు, రేపు (గురు,శుక్రవారం) భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమా చారి, గిరిగిరి పుష్ప, సయ్యద్ వసీం, మక్తల్, రమణయ్య పాల్గొన్నారు.

14 వ డివిజన్‌లో...

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా జలమయం అయింది. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలిసిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకుడు గంట రవికుమార్ స్పందించి ప్రజలకు ఆహార ప్యాకెట్లు, మంచినీరు అందించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొత్త కొండ రాజు తదితరులు ఉన్నారు.

మణిపూర్ మంటలను పెంచుతున్న ప్రభుత్వాల విధానాలు

పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జావిద్

నవతెలంగాణ-తొర్రూరు

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్లో గత 80 రోజులుగా జరుగుతున్న ధమన కాండను అరికట్టడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఎస్కే జావీద్ అన్నారు. గురువారం తొర్రూర్‌లో జరిగిన పిడిస్యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తున్న ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్త రఫ్ చేయాలన్నారు. మైదాన ప్రాంత జాతులను ఎస్టీ జాబితాలో చేర్చి వారి మధ్య కుంపటి రాజేసిన రాష్ట్ర ప్రభుత్వం రెండు మతాల మధ్య కొట్లాటగా చిత్రీకరించటం అనాగరికం అన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసి శాంతిని పునరుద్ధరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, గోపీచంద్, భరత్, యాకూబ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి : రంగయ్య

నవతెలంగాణా-మట్టెవాడ



ముంపు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, గుడిసె వాసులకు సిపిఎం పార్టీ అండగా ఉందనే భరోసాను కల్పించేందుకు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని తలదాచుకుంటున్న ప్రజల కష్టాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య ప్రత్యక్షంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అధర్య పడద్దని సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కరీమాబాద్ ఏరియా శాఖ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం నగర్ కాలనీలో వరదలు ముంచెత్తడంతో గుడిసెలు నీట మునిగాయి. తినే వస్తువులు నేటి పాలయ్యాయి. అది గమనించిన రంగయ్య వారికి పార్టీ అండగా ఉంటుందని తినడానికి తిండి తాగడానికి నీరు అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం రంగశాయిపేట ఏరియాలో లక్ష్మీపురం, ప్రగతినగర్‌లలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలను కలిసిన వారి బాధలు తెలుసుకొని మేమున్నాం అని భరోసాను కల్పించారు. నీటి ప్రాంతంలో వ్యాధులు ప్రబల కుండా పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిపిఎం నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యుడు మాలోతు సాగర్, సిపిఎం నాయకులు గణేపాక ఓదెలు, మాలోతు ప్రత్యూష, జ్యోతి, గజ్జ చందు, ఏండి అజ్జు మంద కిట్టు జన్ను భరత్ తదితరులు పాల్గొన్నారు.

మాధన్నపేట పెద్ద చెరువుకు పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-నర్సంపేట



అత్యధిక సాగు విస్తీర్ణత కలిగిన పాకాల సరస్సు మత్తడి పరవళ్లు తొక్కుతోంది. డివిజన్ వ్యాప్తంగా వాగులు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు పలు మార్గాల్లో రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. మాధన్నపేట పెద్ద చెరువు కట్టపై చెట్టు కూలింది. కట్టకు కోత పడి ప్రమాదం పొంచి ఉంది.17 అడుగుల నీటి సామర్థ్యం కలిగిన ఈ చెరువు మత్తడి మూడున్నర అడుగుల ఎత్తులో అలుగు పెడుతూ చూపరులను కనుల విందు చేస్తుంది. రానున్న రెండ్రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున చెరువుకు కట్టకు గండి పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు చిన్న తూము కింది భాగంలోని ఉప కాల్వ మాటుకు గండి పండింది. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి తహసీల్దార్ రాంమూర్తి కట్ట ప్రదేశాన్ని సందర్శించారు. కట్టకు ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డీఈ రాంప్రసాద్, ఏఈ నితిన్ వెంటనే కంకర డస్టు బస్తాలతో కోత పడిన కట్ట అడ్డుకట్ట వేసే పనులు చేపట్టారు. చెరువు దుబ్బ కాల్వ మాటు వద్ద గండి పడింది. మాధన్నపేట వట్టెవాగు ఉధృతి పెరగి సమీప ఎన్టీఆర్ నగర్‌కు ముంపు ప్రమాదం ఉన్నందున అక్కడి జనాన్ని అధికారులు ముందస్తుగా అక్కడి నుంచి తరలింపజేశారు. ఇదిలా ఉంటే నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై ముగ్ధంపురం వద్ద లోలెవల్ కాజ్‌వే వద్ద వాగు ప్రవాహంతో ఐదు అడుగుల ఎత్తులో పోతున్నందున రాకపోకలు నిలిచాయి. ఈ మార్గంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాలతో పాటు తొర్రూర్ తదితర మార్గాలలో రవాణ వ్యవస్థ స్థంభించిపోయింది. మాధన్నపేట వట్టెవాగు వద్ద రాకపోకలు నిలిచిపోయి12 గ్రామాల ప్రజలకు అంతరాయం ఏర్పడింది. గురిజాల పెద్దం చెరువు లో లెవల్ కాజ్‌వే ప్రవాహం వద్ద తీవ్ర స్థాయిలో ఉన్నందున రాకపోకలు రెండ్రోజుల నుంచి ఆగిపోయాయి. 6 గ్రామాల ప్రజలు నర్సంపేట, వరంగల్ పట్టణాలకు వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. ఇక పాకాల చెరువు మత్తడి పడుతున్నందున అశోక్ నగర్ వద్ద లోలెవల్ కాజ్‌వే పొంగి ప్రవహించడంలో ఖానాపురం, కొత్తగూడ మండలం, ఇల్లందు వంటి ఇతర ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

నేడు కామ్రేడ్ నరసింహారెడ్డి 32వ వర్ధంతి సభ

హాజరుకానున్న సీపీఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు జనగామ మాజీ ఎమ్మెల్యే సీపీఎం జనగామ ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రజలకు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం రోజున పార్టీ కార్యాలయంలో జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కనుక రెడ్డి మాట్లాడుతూ మహనీయులు యేసు రెడ్డి నరసింహ రెడ్డి వర్ధంతి సభను నేడు (శుక్రవారం) పట్టణంలోని వైష్ణవి గార్డె న్లో నిర్వహించినట్లు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక అణచివేత వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎస్ రెడ్డి ముఖ్య భూమిక పోషించాలన్నారు. సాయుధ పోరాట అనంతరం జనగామ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాతగా ఉండి ఈ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు జనగామ శాసనసభ్యులు ఎన్నికై జనగామ ప్రాంత అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. చనిపోయే నాటికి రెండు జతల బట్టలు తప్ప ఎలాంటి ఆస్తులు లేని మహా నాయకుడు ఎస్ రెడ్డి ప్రజలే తన బిడ్డలుగా భావించి ప్రజల కోసం పనిచేయడం జరిగింది. నిస్వార్థంగా ప్రజాసేవ చేయడం కాకుండా జనగామ ప్రాంతానికి సాగు తాగుడు అందించాలని దానికోసం ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఈ ప్రాంతానికి సాగు తాగుతాను అందించాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటం కొనసాగింపులో భాగంగా జనగామ ప్రాంతానికి సిపిఎం నిర్వహించిన ప్రజా ఉద్యమాల ఫలితంగా దేవాదాల ప్రాజెక్టు రావడం జరిగిందన్నారు అభివృద్ధికి ఎంతో కీలకపాత్ర పోషించిన మహనీయుడు నరసింహారెడ్డి 32వ వర్ధంతిసభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులు ప్రజల్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు, యాదగిరి, అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, నాయకులు కళ్యాణం లింగం, వెంకటేష్, విష్ణు పాల్గొన్నారు.

లక్ష్మీపురం గుడిసె వాసుల వరద తిప్పలు

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గం 43వ డివిజన్ లక్ష్మీపురం గుడిసె వాసుల బాధలు వర్ణానాతీతం. తినడానికి తిండి లేక పడుకోవడానికి చోటు లేక వరదల వల్ల తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. గుడిసె తమ జీవనోపాధి అని గుడిసెల్లోనే బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నవారికి బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలు గుడిసెలను చిద్రంచేసాయి. ఈదురుగాలులకు గుడిసె పైన వేసుకున్న పైకప్పులు లేచిపోయి భారీవరద చుట్టుముట్టడంతో వంటసామాగ్రి నిత్యవసరవస్తువులు పడుకునే మంచాలునీటి పాలయ్యాయి.

ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు

బుధవారం రాత్రి కురిసిన భారీవర్షం కారణంగా గుడిసెలను వరదలు ముంచెత్తడంతో వంట సామాగ్రి మొత్తం నీళ్ల పాలు అవ్వడంతో పాటు బతుకుతెరువు కోసం తెచ్చుకున్న కుట్టు మిషిని పాడైందని గుడిసెవాసి తినడానికి తిండి లేక పడు కోవడానికి సరైన చోటు లేక తిప్పలు పడుతున్నమని గుడిసెల్లో ఉంటున్న తమను ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదనీ లక్ష్మీపురం గుడిసె వాసి, చుక్క రమా, ఎలీషాలు తమ గోడును వెల్లబోసుకున్నారు.

ఈదురు గాలులకు వేసుకున్న గుడిసె కొట్టుకుపోయింది

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు బుధవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షం కారణంగా అప్పు తెచ్చుకొని వేసుకున్న గుడిసె పైన రేకులు గాలికి లేచిపోయి తీవ్ర నష్టాన్ని తెచ్చింది ఇంట్లో వంట సామాగ్రి వరద నీటిలో కొట్టుకుపోయి ఉన్నగా నొక్క నిలువ నీడ లేకుండా కోలుకోలేని విధంగా వరదలు దెబ్బతీసాయి. గుడిసె వాసులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

వరద ఉద్రిక్తతతో రాకపోకలు బంద్

నవతెలంగాణ-బయ్యారం

భారీ వర్షాలకు మండల ప్రజలు అతలాకుతులమవుతున్నారు. మండలంలోని పాకాలేరు, అలిగేరు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహిస్తున్నాయి. మండలంలోని నామాలపాడు డౌన్ వంతెన వద్ద మహబూబాబాద్-ఇల్లందు ప్రధాన జాతీయ రహదారిపై నీరు తీవ్రంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ప్రధాన జలపాతాలు జల సవ్వడులతో పరవళ్ళు తొక్కుతున్నాయి. మండలంలోని నామాలపాడు వద్ద డౌన్ వంతెన పై ఉద్రిక్తంగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని కంబాలపల్లి-సుద్దరేపు గ్రామాల మధ్య గల వాగు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహించి ఆ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అల్లిగూడెం-పంది పంపులు గ్రామాల మధ్య గల పంది పంపుల వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తపేట గ్రామం నుంచి కోటగడ్డ వెళ్లే బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించడంతో ఆ గ్రామాల మధ్య రాకపోకలు మరిచిపోయాయి. మండలంలోని మోట్ల తిమ్మాపురం గ్రామానికి రాళ్ళయేరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బయ్యారం పెద్ద చెరువుకు వరద నీరు భారీగా చేరడంతో 4 అడుగుల ఎత్తుతో బయ్యారం పెద్ద చెరువు మత్తడి పోస్తుంది. మండల కేంద్రానికి ఇరువైపులా గల పాకలేరు, అలిగేరు తీవ్ర ఉద్రిక్తతతో ప్రవహించి పంట పొలాలు మునిగిపోయాయి. భారీ వర్షాలకు మండలంలోని పెద్దగుట్టపైగల పాండవుల జలపాతం, చింతొని గుంపు వద్దగల మినీ భోగత, 7 భావుల జలపాతాలు జల సవ్వనులతో ప్రకృతి ప్రియులను ఆకర్షిస్తున్నాయి. జలపాతాల వద్దకు యువతీ, యువకులు, ప్రజలు సందర్శనకు వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సంతాప సభలు గ్రామ గ్రామాన జరపండి : ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 25 న తుదిశ్వాస విడిచిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ జిల్లా నాయకులు దేశెట్టి రామచంద్రయ్య సంతాప కార్యక్రమాలను ఆగస్టు 6 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రామచంద్రయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణానికి పునాదులు వేసిన వారిలో రామచంద్రయ్య ఒకరని, ప్రజా ఉద్యమాలలో, భూ పోరాటాలలో, రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ముందు భాగాన నిలిచి ప్రజా నాయకుడిగా పేరు గడించాడని ఆయన అన్నారు. గుర్తింపు కలిగిన నాయకుడిగా, న్యూడేమోక్రసీకి పెద్దదిక్కుగా ఉన్న రామచంద్రయ్య మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఫాసిస్టు ప్రమాద ఘంటికలు మోగుతున్న తరుణంలో రామచంద్రయ్య లాంటి సీనియర్ నాయకులు మన ముందు లేకపోవడం ప్రజాఉద్యమాలకు నష్ట కరమన్నారు.రామచంద్రయ్య మరణం పట్ల పార్టీ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నదని, ఆయన మరణానికి సంతాప సూచకంగా జిల్లా వ్యాప్తంగా సంతాప సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 6వ తేదీన మహబూబాబాద్ పట్టణంలోని గంగపుత్ర భవనంలో ఉదయం 11 గంటలకు రామచంద్రయ్య సంతాప సభ జరుగుతుందని, దానికి పార్టీ శ్రేణులు, ఉద్యమాభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు లాకావత్ తారాచండ్, పార్టీ గ్రామ నాయకులు కోనూరి యుగంధర్, కొదుమూరి నాగేశ్వర రావు, దారావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత..

నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 68 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం కాజీపేట ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆర్పీఎఫ్ సిఐ సంజీవరావు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం... కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలులో వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య కోచ్ నెంబర్ ఎస్ 8 లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకొని ఆరు బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించాడు. అతనిని అదుపులోకి తీసుకొని బ్యాగులను తనిఖీ చేయగా 37 ప్యాకెట్లలో 68 కిలోల ఎండు గంజాయి లభ్యమైనట్టు తెలిపారు. దాని విలు సుమారు 68 లక్షలు ఉంటుందన్నారు. నిందితుడు ఓం సాయి బిహార్ అపార్ట్మెంట్, కేలు చరణ్ పార్క్ సమీపంలోని రంగమాటియ, కొర్ధ జిల్లా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రదీప్ కుమార్ జేనగా గుర్తించడం జరిగిందని, నిందితుడు భువనేశ్వర్ నుండి సికింద్రాబాద్ గంజాయి రవాణా చేసినట్లు తెలిపారు. అక్రమ గంజాయి తరలిస్తున్న ప్రదీప్ కుమార్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

వరదలు తగ్గే వరకు పునరావాసం కల్పిస్తాం

వలస కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

వరదలు తగ్గే వరకు పునరావాసం కల్పిస్తామని జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. చత్తీష్ ఘడ్ రాష్ట్రం జగదల్ పూర్ కు చెందిన ఆదివాసీ గోండీలు కూలీ పనుల నిమిత్తం వెల్తున్న క్రమంలో పరదలు దాటుకుంటూ పస్రా చేరుకున్నారు. వలస కూలీలను గమనించిన జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి విషయం కనుకున్నారు. కూలీ పనుల కోసం వెల్తున్నామని చెప్పడంతో భారీ వర్షాల కారణంగా వరద ఉదతీతో రోడ్లు కోతకు గురై రవాణాకు ఇబ్బంది ఉందని. పస్రాలో పునవాసం కల్పిస్తామని, అప్పటి వరకు ఇక్కడే ఉండాలని సూచించి పునరాసావా కేంద్రానికి తరలించారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వరదలు తగ్గే వరకు బయటకు వెళ్ల కూడదని సూచించారు గోవిందరావు పేట, ములుగు,తాడ్వాయి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాయికుమార్, బాదం ప్రవీణ్,మల్లయ్య ఇంచర్ల, పిఎసిఎస్ అధ్యక్షులు రాములు,ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ఆత్మా ఛైర్మెన్ దుర్గం.రమణయ్య,విజయ రామ్ నాయక్, బైకని సాగర్, కోగిల మహేష్,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి ములుగు జిల్లా అతలాకుతలం

- రహదారులకు గండ్లు
- స్తంభించిన రవాణా, నిలిచిపోయిన విద్యుత్
- నీటి మునిగిన వందలాది గహాలు
- జలదిగ్బంధంలో ఏజెన్సీ గుడాలు
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బందాలు
- జంపన్న వాగు వరద ఉధతికి మునిగిన మేడారం
- వరదల్లో ఐదుగురు గల్లంతు ఒక్కరి మతదేహం లభ్యం
- జిల్లాలో 12 పునరావాస కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ- ములుగు

భారీ వర్షానికి ములుగు జిల్లా జనజీవనం అతలాకుతలమైంది. అసాధారణ రీతిలో జిల్లాలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు, చెరువులు ఉవ్వెత్తిన ఉప్పంగి ప్రవహించాయి. అధికారుల లెక్కల ప్రకారం బుధవారం అర్ధరాత్రి కురిసిన వర్షపాతం జిల్లా వ్యాప్తంగా 1684 .4 మిల్లీమీటర్ల వర్షపాతం కాక యావరేజ్ వర్షపాతం 187.1 మిల్లీమీటర్లుగా నమోదయింది. రామప్ప, లక్నవరం, మల్లూరు, గుండ్ల వాగు ప్రాజెక్టులు భారీ వరదలతో మత్తళ్లు పడి పర్వాళ్లు తొక్కుతున్నాయి. గోదావరి పరిహార ప్రాంతంతో పాటు లోతట్టు ముంపు గ్రామాల ప్రజల కోసం 12 పునరవాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

జల ప్రవాహ సన్నివేశాలు సినిమాలో లాగా గహపకరణ వస్తువులన్నీ నీళ్లలో తేలేలా లోతట్టి ప్రాంతాలని జలమయం అయ్యాయి. ఆపన్న హస్తం కోసం బాధితులు ఆక్రందనలు పెట్టుకుంటున్నారు. వెంకటాపూర్ మండలం బూరుపేట సమీపంలోని మారేడుగొండ చెరువు కు మూడు దిక్కుల గండ్లు పడడంతో చెరువు పక్కన నివసిస్తున్న ముగ్గురు గల్లంతగా ఒకరి మతదేహం లభ్యమైంది. మిగతా ఇద్దరి మతదేహాలు కోసం వెతుకుతున్నారు. తాడువాయి మండలం వెంగలాపూర్ లో ఇద్దరు యువకులు గొల్లంతయ్యారు. జంపన్న సమీపంలో ఆరుగురు వరదల్లో చిక్కుకొగ ఎన్డీఆర్ఎఫ్ బందాలు వారిని రక్షించారు.ములుగు మండలం జాకారం గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సు వరద ఉధతిలో దిగుబడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న 36 మంది ప్రయాణికులను సురక్షితంగా అధికారులు కాపాడారు. వరద ఉధతి పై స్పందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గాష్ ఆలం ఎన్డిఆర్ఎఫ్ బందాలతో పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టడంతో ప్రాణ నష్టం జరగలేదు. వందలాది పశువులు, మేకలు, గొర్రెలు వరద ఉధతిలో కొట్టుకుపోయాయి. పలు ద్విచక్ర వాహనాలు, కార్లు సైతం గుండ్లవాగు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. గోవిందరావుపేట మండలం పసరా గ్రామంలోని అభ్యుదయకాలనీ జల దిగ్బంధంలో బంధంలో చిక్కుకుపోయింది. జిల్లాల ప్రధాన లక్నవరం చెరువు పూర్తిస్థాయిలో నుండి మత్తడి వరద ప్రవాహానికి దయ్యాలవాగు జంపన్న వాగు వరద ఉధతికి మేడారం మొత్తం జరమయమైంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి గద్దెల వరకు జంపన్న వాగు వరద నీరు వచ్చి చేరడంతో స్థానిక ప్రజలు, దుకాణ సముదాయాల వ్యాపారులు అస్తవ్యస్తమయ్యారు. వరదల వల్ల విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. మేడివాగు వరద ఉధతి వల్ల ములుగు నుండి ఏటూరునాగారం వైపు రవాణా స్తంభించగా పసర తాడువాయి మధ్యలో బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పూర్తిగా తెగిపోయింది. దీంతో వాహనాలను ముందుకు వెళ్లకుండా పోలీసులు అన్ని రక్షణ చర్యలను చేపట్టారు. పొలాలన్నీ జలమయమై ఎటుచూసిన వరద నీరే కనిపించింది. జల ప్రళయానికి జిల్లా మొత్తం అస్తవ్యస్తంగా పదుల సంఖ్యలో గిరిజన పల్లెలు బంధంలో చిక్కుకొని పోయాయి. ముత్యం ద్వారా పర్యాటక ప్రాంతం వద్ద చిక్కుకుపోయిన 80 మంది పర్యాటకులను పోలీసులు రెవెన్యూ అధికారులు సురక్షితంగా బయటికి తీసుకుని వచ్చి వారికి అన్ని రకాల సేవలు అందించారు. వర్షాల వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం కాగా కాలువలకు చెరువులకు గండ్లు పడి అంచనాలకు అందని స్థాయిలో నష్ట ప్రమాదం జరిగింది. వందలాది ఇల్లు నీలమట్టం కాక ఎంతో మంది నిరుపేదలు నిరాశ్రయులయి తాత్కాలిక ఆవాసాల్లో కాలం వెల్లదీస్తున్నారు ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులను కోడంతపాటు స్వయంగా ఎమ్మెల్యే సీతక్క వరద బాధితులకు భరోసా కల్పిస్తూ ఓదారుస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి వరద ముప్పు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులతో ఫోన్లో మాట్లాడి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ ను కోరారు.



ముంచెత్తిన వరదలు అపార నష్టం

నవతెలంగాణ-గోవిందరావుపేట

గోవిందరావుపేట మండలాన్ని గురువారం వరదలు ముంచెత్తి అపార నష్టాన్ని కలుగజేసాయి. మండల కేంద్రంలోని దయ్యాల వాగు పసరాలోని గుండ్ల వాగు ఉదతంగా ప్రవహించడంతో పలు ప్రాంతాలు ముంపుకు గురై నివాసాన్ని కోల్పోయారు. మండల కేంద్రంతో పాటు పసర పాఠశాలలో కూడా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మండల కేంద్రంలో 500 మందికి పసర కేంద్రంలో 250 మందికి పునరావాస సౌకర్యం కల్పించి మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. చంద్రు తండా నుండి కూడా ఒక ఐదు కుటుంబాలను కర్లపెల్లి పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వరదల వల్ల మండలంలోని పసర గ్రామంలో ఇతర ప్రాంతాలలో 256 గోర్లు రాంనగర్ గ్రామంలో ఒక ఎద్దు పసరలో ఒక బర్రె 200 కోళ్ల మతి చెందడంతో పాటు అభ్యుదయ కాలనీ ప్రాంతంలో 50 మీటర్ల మేర 163 వ జాతీయ రహదారి ధ్వంసం అయిందని, గుండ్ల వాగు వంతెన వద్ద వంతెనకు ఇరువైపులా రహదారి కోతకు గురైందని అన్నారు. మొట్లగూడెం పంచాయతీ ప్రాజెక్టు నగర్ గ్రామంలో ముగ్గురి ఆచూకీ గల్లంతు కాగా సాయంత్రానికి ఆరు సంవత్సరాల బాలుని మతదేహం లభ్యమైనట్లు తెలిపారు. పసర నార్లపూర్ రహదారిలో టపా మంచే సమీపంలో రహదారి కోతకు గురైనట్లు ఆ రహదారి ఇంకా వరద నీటిలోనే ఉన్నట్లు తెలిపారు. పునరావస కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ఉదయం టిఫిన్ మధ్యాహ్నము రాత్రి వేళ భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో 250 కుటుంబాలు పసరలో 100 కుటుంబాలు పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిస్థితులను గమనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, డిపిఓ వెంకయ్య, డిఎస్పి రవీందర్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంపీఓ సాజిదా బేగం, ఆర్ఐలు సుధాకర్ రాజేందర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



గూడు చెదిరింది నీడ కరువైయ్యింది

నవతెలంగాణ పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంకెన గ్రామానికి చెందిన ఏర. లక్ష్మి ఇంటి గోడలు కూలిపోయాయి. వరదనీరు ఒక్కసారిగా ఇంట్లోకి రావడంతో ఇల్లంత నీటి మడుగైంది. అసలే భర్త లేక ఆర్థికంగా వెనకబడి ఉన్న, తమకు ఉన్న ఒక్క ఇల్లు గోడలు కూలి, నీరు ఇంటిలోనికి రావడంతో ఇంటిలోని సామాను బియ్యం, వంట సామాగ్రీ మొత్తం తడిసిందని, రెండు నెలలకు సరిపడు బియ్యం మొత్తం తడిసిందని వాపోయారు. ప్రభుత్వం, అధికారులు, నాయకులు తమను ఆదుకోవాలని కోరారు.

మండలంలో 55 చెరువులకు మత్తడిలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని గత రెండు మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో మొత్తం68 చెరువులు ఉండగా ఇందులో 9 పెద్ద చెరువులు మిగతావి చెరువులు ఉన్నాయని నీటిపారుదల శాఖఏ ఈ సురేష్ బుధవారం తెలిపారు. ఇందులో 55 చెరువులు మత్తళ్లు పోస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ-మహదేవపూర్

ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలం లోని పెద్దంపేట వాగు, కొంగలవాగు, సోగలవాగు, కుదురుపల్లి వాగు, చంద్రుపల్లి వాగు, నల్లవాగు, సుద్దవాగులు ఉదతంగా ప్రవహిస్తున్న క్రమంలో పరివాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ రాణి భాయ్ రామారావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు ఇంకా మూడు రోజులు వర్ష ప్రభావం ఉన్నందున ప్రజలు బయటకు రావద్దని సూచించారు.

ఆర్టీసీ బస్సులు రాక అనేక ఇబ్బందులు

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా మోరంచవాగుతో పాటు బాంబుల గడ్డ వద్దవాగు వర ఉధ్ధుతికి భూపాలపల్లి డిపో తో పాటు, హనుమకొండ వరంగల్ డిపో నుండి బస్సులు నిలిచిపోయాయి. దీంతో మహాదేవపూర్ మండలం తో పాటు కాళేశ్వరం వచ్చే వారు ఇబ్బందులు పడ్డారు. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వయా మహాదేవపూర్ పలిమెల ముకునూరు మీదుగా ఏటూర్నాగారం నైట్ హాల్ట్ చేసి వయా ముకునూరు మీదుగా తిరుగు ప్రయాణంలో చింతూరు వద్దవాగు ఉధతంగారావడంతో బస్సు ఏటూరు నగరంలో ఆగిపోయింది. పలిమల మహాదేవపూర్ మండల్ ప్రయాణికులకు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు వాహనాల ద్వారా అధిక మొత్తం కిరాయిలు చెల్లించిప్రయాణం చేయాల్సి వచ్చిందని ప్రయాణికులు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనిచంద్రుపల్లి గ్రామ పంచాయతీ ని బుధవారం మహాదేవపూర్ సిఐకిరణ్ సందర్శించారు. స్థానిక ప్రజలు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం ఉండాలని సూచించారు. స్థానిక సర్పంచ్ జాడి సురేందర్ పంచాయితీ కార్యదర్శి మంజూరొద్దీన్ ఖాన్ పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలుగా కురువని వర్షాలు

ఈ సీజన్‌లో కురిసాయి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో గత 40 సంవత్సరాలుగా కురువని విధంగా వర్షాలు ఈ వానకాలం సీజన్లో భారీ స్థాయిలో కురుస్తున్నాయని, ప్రజలు తమ ప్రాణాల విలువ తెలుసుకొని అధికారుల సూచనలు పాటిస్తూ వరదల నుండి వానల నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలపై, రాబోయే 48 గంటల్లో కురిసే వర్షాలపై జిల్లా అధికార యంత్రాంగం ప్రజల రక్షణ కోసం చేపట్టిన వివరాలను వెల్లడించేందుకు జిల్లా ఎస్పీ గౌస్ అలంతో కలిసి కలెక్టర్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.జిల్లాలో ఇప్పటివరకు 440 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అన్నారు వర్షాల కారణంగా జిల్లాలోని మేజర్ మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలోని ఎనిమిది వందల ఐదు కుంటలు, చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని మత్తల్లు పడుతున్నాయి అన్నారు. ఇందులో ఇప్పటివరకు వెంకటాపూర్ మండలంలోని మారేడుగొండ చెరువుకు గండిపడిందన్నారు. ఈ క్రమంలో బూరుగుపేట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గల్లంతు కాగా ఒకరి మతదేహం లభ్యమైందన్నారు. మిగిలిన ఇద్దరి కోసం గాలింపు చర్యలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటకి రాకుడదని, అత్యవసర సాయం కోసం 24 గంటలు పనిచేసే హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా అత్యవసర సేవల కొరకు ప్రజలు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి

నవతెలంగాణ-వాజేడు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాజేడు మండలంలో వాగులు, చెరువులు జలపాతాలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. గోదావరి వరద క్రమ క్రమంగా పెరుగుతూ 14.980 మీటర్ల ఎత్తున గోదావరి ఉదతం గా ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. గోదావరి పరివాహక ప్రాంతాలలో రాకపోకలు నిలిచి పోయాయి. బొమ్మనపల్లి గ్రామానికి రెండు వైపులా గోదావరి ముంపు, మరోవైపు చెరువు నీటితో నిండిపోవడంతో గ్రామం చుట్టూ వరద ముంపుతో ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితిలో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ నివసిస్తున్నారు. చాకలివాగుకు గోదావరి వరద పంపు పోటెత్తడంతో గత పది రోజులుగా కోయ వీరాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఇసుక వాగు వద్ద జాతీయ రహదారి 163 కుంగిపోయింది. వాజేడు నుండి గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్య గోదావరి వరద ముంపుతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. వాజేడు గుమ్మడి దొడ్డి గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి సైతం గోదావరి ముంపుకి ముని పోవడంతో బ్రిడ్జి వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, డబ్బులు వృధా అవుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ముంపు ప్రాంతాలను పర్యటించిన అధికారులు

ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీటితో వాగులకు జలపాతాలకు వరద పోటెత్తడంతో ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. గోదావరి వరద పోటెత్తి వాగుల ఉదతికి రాకపోకలు నిలిచిపోయిన గ్రామాలను గురువారం మండల అధికారులు పర్యటించారు. గోదావరి వరద ముంపు పెరిగే అవకాశం వున్నందున ముంపు ప్రాంతాలకు వెళ్ళకూడదని చేపల వేటకు సైతం వెళ్లోద్దని గ్రామస్తులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సర్వర్ పాషా, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

విస్తతంగా కురుస్తున్న వర్షాలకు, బీభత్సంగామారిన మేడారం ముంపు ప్రాంతాలను గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ముంపుగురై ఆర్థికంగా నష్టపోయిన బాధ్యత కుటుంబాలను కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పస్రా - తాడ్వాయి మధ్యలో 163 వ జాతీయ రహదారిపై ఉన్న జలగలంచ బ్రిడ్జిని సందర్శించి పరిశీలించారు. రాకపోకలకు అంతరాయం లేకుండా ఉన్నతాధికారులతో సహకరించాలని ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ మేడారం పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు ముంపు గురై నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చింతల వద్ద జంపన్న వాగు హై లెవెల్ బ్రిడ్జి, కొంగలమడుగు వద్ద ఐదు ఫీట్ల ఎత్తు తో కల్వర్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ఊరటం బ్రిడ్జి కూడా నిర్మించాలని తెలిపారు. ఎన్ని వానలు కొట్టిన జంపన్న వాగు ముంపుకు గురి కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మండల గౌరవ అధ్యక్షులు జాలాపు అనంత రెడ్డి,జిల్లా నాయకులు అర్రేం లచ్చు పటేల్, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, వెంకన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ స్వచ్ఛంద సంస్థ చేయూత

నవతెలంగాణ-వెంకటాపురం

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాత్రపురం గ్రామానికి చెందిన సతీష్,శృతి దంపతులకు చెందిన నివాసగహం కూలి పోయింది. విషయం తెలుసుకున్న అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు గురువారం సందర్శించి 25 కేజీల బియ్యం ,రూ.3000 ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం స్పందించి వారి కుటుంబానికి రెండు పడక గదుల ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ సేవా సంస్థ సభ్యులు బాడిస రాఘవులు, కాక శేఖర్, కనితి తిరుపతి పాల్గొన్నారు.

సామాజిక చైతన్య యాత్ర, అమరుల యాదిలో పోస్టర్ ఆవిష్కరణ

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-హనుమకొండ



అగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి 18న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర, అమరుల యాదిలో పేరుతో రాష్ట్ర వ్యాపితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో గీత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో హరిత హెూటల్లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లుగీత వత్తిలో ఉపాధి ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గత 20 సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. 2016 లో ఖిలాషాపురం నుండి గోల్కొండ కోటకు రాష్ట్ర బస్సు యాత్ర నిర్వహించామని, 2017లో పాపన్న యాదిలో పది యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా జరిపామని తెలిపారు. 2018లో పాపన్న సందేశ యాత్ర నిర్వహించి ముగింపుగా వివిధ సామాజిక సంఘాల నాయకులను ఆహ్వానించి ఉప్పల్ లో భారీ బహిరంగ సభ జరిపామన్నారు. 2019 లో పాపన్న యాదిలో వెయ్యి సభలు నిర్వహించామమని, లాక్డౌన్ లో సహితం 2020 లో లక్ష మందితో ఆన్లైన్ భహిరంగ సభ నిర్వహించామన్నారు. అమరుల యాదిలో పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 2 నుండి 18 వరకు 17 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామని, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన బొమ్మగాని దర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేళ్ళి బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు జరుగుతున్నాయన్నారు. మహానుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేస్తున్నామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికులను రాజకీయ పార్టీలకతీంతగా ఐక్యం చేసి హక్కుల కొరకు పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవా కార్య కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలు అమలు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనం, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, బీసీ కుల వత్తిదారులకు ఇస్తామన్న లక్ష రూపాయలు గీత కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జులై 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందితో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించామన్నారు. అన్నమాట ప్రకారం వారు అమలు చేయకపోతే సెప్టెంబర్లో హైదరాబాదులో వేలాది మందితో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట్ నర్సయ్య, సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్, కేజీ కేస్ రాష్ట్ర గౌరవ సలహాదారు తాళ్లపల్లి రామస్వామి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వల్లాల గంగాధర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బుర్ర రాజన్ బాబు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కు ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేసి

సహాయక బృందాలు పంపించాలి

ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కు ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేసి సహాయక బందాలు పంపించాలనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని కోరారు. ములుగు జిల్లా లోని ముంపు ప్రాంతాలతో పాటు ములుగుమండలం లోని జంగాలపల్లి జాతీయ రహదారి పై ప్రవహిస్తున్న నీరు నిలిచిపోయిన రాక పోకలు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరిశీలించారు. మదన పల్లి,బండారు పల్లి, సింగర కుంటపల్లి,గ్రామాల్లో వరుద ముంపు ప్రాంతాలను పరిశీలించిన సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న మొన్న రాష్ట్ర వ్యాప్తంగా ములు భారీ వర్షాలు కురువడం తో వరుద నీరు ఇండల్లోకి చేరడం రోడ్ల పై నుండి వరుద నీరు ప్రవహిస్తుండటంతో రాక పోకలు నిలువడం తో పాటు కొన్ని గ్రామాల్లో ఇండ్లు నేలమట్టం అయి ఇండ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిస్థితి ఉందని ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి,వాగుల వద్దకి వెళ్ళకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని భారీ వర్షాల దష్ట్యా జిల్లాలో ఉన్న వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీస్ విధ్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నునేటి శ్యామ్‌బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజుమాజీ సర్పంచ్ అశోక్‌బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండ బోయిన రమేష్ సహకార సంఘం డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జంక్షన్ లో పట్టాల పైకి చేరిన వర్షం నీరు

ప్రైవేట్ వాహనాలలో వెళ్లిన ప్రయాణికులు..

నవతెలంగాణ-కాజీపేట



గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాలతో కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలో రైల్వే వ్యవస్థ పూర్తిగా అతలాకుతలంగా మారింది. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షాలతో స్థానిక రైల్వే అధికారుల ఆధ్వర్యంలో ఖాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని రైల్వే బ్రిడ్జిలు, రైలు పట్టాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పలు ప్రాంతాలలోని రైల్వే బ్రిడ్జిలకు వరద నీటి తాకిడి ఎక్కువ అవడంతో రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేశారు. పలు ప్రయాణికుల రైళ్ల వేగం తగ్గించి నెమ్మదిగా నడిపించారు. వడ్డేపల్లి చెరువు రైల్వే బ్రిడ్జి వరకు వరద నీరు చేరడంతో నీటి తాకిడి అధికమవడంతో కాజీపేట రైల్వే జంక్షన్ బల్లర్ష సెక్షన్లో రైళ్ల రద్దు పరిచారు. బల్లార్షా వైపునకు వెళ్తున్న నాలుగు ప్రయాణికుల రైలును కాజీపేట టౌన్ స్టేషన్లో నిలిపివేశారు. రైల్వే జంక్షన్ లో రైల్వే అధికా రులు ప్రయాణికులకు రైలు సమాచారం తెలిపేందుకు ప్రత్యక్ష హెల్ప్ లైన్ కౌంటర్ ను ఏర్పాటు చేసి వివరాలను ప్రయాణికులకు తెలిపారు. వర్షాల కారణంగా రద్దయిన రైలు ప్రయాణికులకు టికెట్ డబ్బులను రిఫండ్ చేశారు. కాజీపేట రైల్వే స్టేషన్ లోని రైలు పట్టాల పైకి వర్షపు నీరు చేరింది. రెండు కిలోమీటర్ల పొడవున్న ప్లాట్ఫారం పై నాలుగు ఫీట్ల లోతు నీరు చేరడంతో రైల్వే అధికారులు నీటిని డ్రైనేజీ గుండా పంపించడానికి చర్యలు చేపట్టారు.

వడ్డేపల్లి చెరువు రైల్వే బ్రిడ్జికి తాకిన వరద నీరు..

గురువారం తెల్లవారు కురిసిన వర్షం నీరు భారీగా వడ్డేపల్లి చెరువులోకి చేరే క్రమంలో వడ్డేపల్లి రైల్వే బ్రిడ్జి వంతెనకి వరద నీరు తాకుతుంది. వడ్డేపల్లి చెరువు రైల్వే బ్రిడ్జి సామర్థ్యాన్ని పరిశీలించేందుకు ఆరు వ్యగెన్ భోగిలో రైలు ఇంజన్‌తో నిలిపారు. నాలుగు గంటల తర్వాత ఆ ప్రాంతంలో మట్టి కొంగకపోతే రైలు రాకపోకలు జరిపిస్తామన్నారు. ఇబ్బందులు తలితితే రైళ్ల రాకపోకలు రద్దు పరుస్తామని అధికారులు తెలిపారు.

టౌన్ స్టేషన్లో నాలుగు రైలు నిలిపివేత..

వడ్డేపల్లి చెరువు రైల్వే బ్రిడ్జికి వరద నీరు వచ్చి చేరడంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉందని రైల్వే అధికారులు గ్రహించి కాజీపేట రైల్వే జంక్షన్ వరంగల్ రైల్వే స్టేషన్ మీదుగా ఢిల్లీ వైపు నడిచే నాలుగు ప్రయాణికుల రైలును కాజీపేట టౌన్ స్టేషన్లో నిలిపివేశారు. తిరుపతి కరీంనగర్ స్టేషన్లో మధ్య నడిచే కరీంనగర్ ఎక్స్ప్రెస్, ఎర్నాకులం బిలాస్పూర్ల మధ్య నడిచే విలాస్పూర్ ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ లక్నోల మధ్య నడిచే లక్నో ఎక్స్ప్రెస్, బెంగళూరు హజరత్ నిజాముద్దీన్ ల మధ్య నడిచే రాజధాని సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలును టౌన్ స్టేషన్ నిలిపివేశారు. స్టేషన్లో ఎలాంటి భోజనం తదితర సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాజీపేట మీదుగా రాకపోకలు సాగించే పలు రైలను రద్దు చేసి మరికొన్ని రైలులను ఆలస్యంగా నడిపించారు. భాగ్యనగర్ ఎక్స్ప్రెస్, సిర్పూర్ కాగజ్నగర్ ఇంటర్సిటీ రైళ్లను రద్దు చేశారు. దానాపూర్ తెలంగాణ సూపర్ ఫాస్ట్ రైళ్లను బల్లార్షా అదిలాబాద్ మీదుగా పెద్దపల్లి కరీంనగర్ మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాగా ఈ రోడ్డును కాంట్రాక్ట్ తీసుకున్న వంశీకష్ణను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని గత ప్రజావాణిలోనే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశానని స్థానిక కార్పొరేటర్ మామిళ్ల రాజు తెలిపారు. అయినా ఇంతవరకు ఎలాంటి ఫలితం లేదని వర్షాలు తగ్గిన తర్వాత మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి ఈ రోడ్డును పూర్తి చేయాలని విన్నవిస్తానని అప్పటివరకు ప్రజలు సహకరించాలని కోరారు

వరద ప్రవాహంలో కొట్టుకపోయిన రోడ్లు,కల్వర్టులు,పశువులు

నవతెలంగాణ-మల్హర్‌రావు :



భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ మండలంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.వరద ప్రవాహంతో లోతట్టు గ్రామాలైన మల్లారం, రావుపల్లి, చిన్నతూండ్ల, కుంభంపల్లి జలదిగ్బంధంలో ఇరుకున్నాయి. దీంతో లక్షల నిత్యవసర వస్తువులు తడిసి ముద్ద య్యాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రజలు నెత్తిన ముల్లెలు పెట్టుకొని సంరక్షణ ప్రాంతాలకు వెళ్లారు. ఆన్ సాన్ పల్లి గ్రామానికి చుట్టూ ప్రక్కన ఉన్న భూపాలపల్లి, ఖాసింపల్లి, గొర్లవేడు, లంబడి తండాకు వెళ్లే రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో గ్రామ ప్రజలకు సంబంధాలు కట్ అయ్యాయి.మల్లారం అరేవాగు ప్రవహించి బ్రిడ్జి మునగడంతో కొయ్యూర్ తాడిచెర్లకు రాకపోకలు నిలిసి పోయాయి. తాడిచెర్ల,నాచారం, షాత్రాజ్ పల్లి గ్రామాల్లో ఇండ్లు నెలమట్టమైయ్యాయి.చిన్న తరహా ప్రాజెక్టులైన కాపురం చెరువు,బొగ్గుల వాగు ప్రాజెక్టులు అలుగుపడ్డాయి.మానేరు ఉదతంతో పలువురు రైతుల పత్తి పంటలు, కరెంట్ మోటార్లు, విద్యుత్ స్తబాలు, పలువురి రైతుల పశువులు కొట్టుకుపోయాయి.వరద ప్రవాహంలో ఇరుక్కున్న పలువురిని రక్షించడానికి మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,కొయ్యూర్ ఎస్ఐ నరేశ్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ తోపాటు రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపడుతున్నారు.

బ్యాక్ వాటర్ భయం ?

మానేరు, అరేవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణాలతోనే బ్యాక్ వాటర్ ముంపునకు గురిచేసింది ఎంపిపి మల్హర్ రావు, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య,ఎంపిటిసి ప్రకాశ్ రావు తోపాటు పలువురు ఆరోపించారు.చెక్ డ్యామ్ లు కట్టడంతో గుత్తేదారుల జేబులు నిండాయి కానీ రైతులకు మాత్రం తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. వర్షాలతో ఆర్థికంగా నష్టపో యిన రైతులను,ప్రజలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.

అధిక నీటి ప్రవహానికి కూలిన టేకుమట్ల బ్రిడ్జి



నవతెలంగాణ-టేకుమట్ల

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, మరో అల్పపీడనం తోడై భారీ వర్షం కురియగా అధిక నీటి ప్రవాహంతో టేకుమట్ల, రాఘవరెడ్డి గ్రామాల వాగు పై నిర్మించిన బ్రిడ్జి కూలిపోవడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా జలమయం అయ్యాయి. మండలోని సుబ్బాక్కపల్లి, గుమ్మడివెల్లి, కుందనపల్లి, రాఘవరెడ్డి పేట, గ్రామాలకు రాకపోకలు బందు అయ్యాయి. ఇండ్లు నీట మునిగాయి. స్థానిక ఎస్సై చల్ల రాజు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

మొరంచపల్లి బాధితులను పరామర్శించిన మాజీ స్పీకర్

నవతెలంగాణ-గణపురం

మోరంచపల్లి బాధితులను మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గురువారం పరామర్శించారు కర్కపల్లి సర్పంచ్ పొట్ల నగేష్ భోజనాలు పండ్లు పంపిణీ చేశారు. భారీ వర్షం కారణంగా మోరంచపల్లి గ్రామంలో చిక్కుకున్న బాధితులను కర్కపల్లి ప్రభుత్వ పాఠశాలకు తరలించి పునరావాసం కల్పించారు. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి బాధితులను పరామర్శించి ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.





ఆపరేషన్ సక్సెస్...

ముత్యందార వద్ద 80 మందిని రక్షించిన పోలీసులు

నవతెలంగాణ-వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం సమీపంలోని ముత్యందార జలపాతం సందర్శనకు బుధవారం ఖమ్మం,వరంగల్, కరీంనగర్, హన్మకొండ నగరాల నుంచి 80మంది సందర్శకులు వెళ్లారు. ఉదయం నుండి జలపాతం అందాలను అస్వాదీంచారు. సాయంత్రం తిరుగుపయనం అవుతున్న సమయంలో ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల కారణం గా గజ్జల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వాగు దాటడానికి సాయంత్రం 9 గంటల వరకు వేచి ఉన్న సందర్శకులు, రాత్రి సుమయం అవుతుండటం, ఆప్రాంతం దట్టమైన అటవీ ప్రాంతం కావడం తో భయాందోళ చెందిన సందర్శకులు ఒకరు పోలీస్ కంట్రోల్ రూమ్ 100 కు డైల్ చేసి ఆందోళనను వ్యక్తం చేశారు. ములుగు ఎస్పీ గౌస్ ఆలం స్పందించి జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ , ఎండీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. ఏటూరునాగారం ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,స్థానిక సీఐ బండారు కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ,లను అప్రమత్తం చేసి ఏటూరునాగారం ఏఎస్పీతో కలిసి రెస్క్యూ ఆపరేషన్ 'ముత్యందార గురువారం తెల్లవారు జాము 5.30 వరకు కొనసాగించారు. అడవిలో చిక్కుకున్న 80 మంది పర్యాటకులను సురక్షింతంగా తీసుకొచ్చారు.

అటవీశాఖ వైఫల్యం...

వారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణం గా వాగులు పొంగిపొర్లుతున్నాయి. వాజేడు మండలంలోని బొగత జలపాత సందర్శనను తాత్కాలికంగా అటవీశాఖ నిలిపివేశారు. వెంకటాపురం మండలం లోని ముత్యందార జలపాతం వీరభద్రవరం ప్రధాన రహదారి నుండి దట్టమైన అడవిలో సుమారు 9 కి లో మీ.దూరంలో ఉంది. మామూలు సంయల్లోనే ఈ జలపాతం సందర్శనకు అనుమతులు లేవు .అసలే జోరుగా కురుస్తున్న వానలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం అటవీశాఖ అధికారులు వాజేడు మండలంలోని బొగత సందర్శన నిలిపివేయడం తో మండల కేంద్రానికి కార్లలో, ద్విచక్ర వాహనాల్లో చేరుకొని వీరభద్రవరం గ్రామ సమీపంలో పార్కింగ్ చేసే సందర్శకులు ముత్యందార జలాపాతనికి వెళ్లారు. బోగతసందర్శనను నిలిపోవేసిన అటవీశాఖ అధికారులు ముందుచూపుగా ముత్యందార జలాపాతనికి వెళ్లే దారి వద్దే నిలిపివేసేలా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

గోదారమ్మ ఉగ్రరూపం...

వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు గోదావరి నదిపై ఎగువ భాగాన ఉన్న ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం తో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. తుపాకులగుడెం సమ్మక్క సారక్క బ్యారేజ్ 59 గేట్లను ఎత్తడం తో ఏటూరునాగారం రామన్న గుడెం పుష్కర ఘాట్ వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటలకు 13.94 మీటర్ల తో గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ప్రవహిస్తుంది. రేపటి కళ్ల మొదటి ప్రమాద హెచ్చరిక దాటే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ముంపుప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అలుబాక పంచాయతీ జిన్నెలవాగు వద్ద రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో బారికేడ్ల ను ఏర్పాటు చేసి సీతారాంపురం, పెంకవాగు,కొత్తగుంపు, తిప్పాపురం గిరిజనులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ముందస్తూ చర్యల్లో భాగంగా మండల పరిధిలోని 18 పంచాయితీల్లో ప్రజలు అప్రమత్తంగా వుండాలని చెరువుల వద్దకు చేపల వేటకు వెళ్లకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ముంపుప్రాంతాల్లో ప్రజలకు ప్రత్యేక అధికారి, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ బాబు లు పర్యటిస్తూ .గోదావరి వరదల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.





పెరుగుతున్న గోదావరి, పొంగుతున్న వాగులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గత రెండు రోజుల నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో గోదావరి పెరగడమే కాకుండా నదులు ,కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మండల కేంద్రానికి సమీపాన గల జంపన్న వాగులో భారీ వరద చేరడంతో వరద ఉధతి ఎక్కువై నిండుగా ప్రవహిస్తుంది. జంపన్న వాగు వంతెనలకు సమీపంగా ప్రవహిస్తునడంతో ప్రయాణికులు బిక్కు బిక్కు మంటూ వంతెనలు దాటుతున్నారు. మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద గురువారం సాయంత్రం నాటికి 14 మీటర్ల ఎత్తున ప్రవహిస్తుంది. ఇదే తీరుగా వరద పెరిగి 14.830 మీటర్లకు చేరితే అధికారులు మొదటి హెచ్చరికను జారీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కాగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, ఆకులవారి ఘనపూర్ ప్రాంతంలోని హైవే రోడ్డు పక్కన గల ఇళ్లల్లోకి జంపన్న వాగు వరద నీరు చేరుతుంది.

పునరాస కేంద్రాలకు తరలింపు

మండలంలోని కొండాయి వద్ద సమీపిస్తున్న జంపన్న వాగు వరద ఉధతి కి కొండాయి, మల్యాల ,దొడ్ల గ్రామాల్లోకి వరదనీరు భారీగా చేరడంతో ఆ ప్రాంత ప్రజలను స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది సురక్షితంగా మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న అధికారులు

ఏఎస్పీ సంకీర్త్, తాసిల్దార్ వీరస్వామి, ఎంపీడీవో కుమార్, జడ్పీ సీఈవో ప్రసన్న రాణి లతోపాటు ఇతర శాఖల అధికారులు ముంపు ప్రాంతాలైన దొడ్ల కొండాయి మల్యాల గ్రామాలతో పాటు మండలంలోని దళిత కాలనీ వోడవాడ , రాంనగర్, లంబాడి తండ గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వరద ఉధతి ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మోపు ప్రాంతాల్లోకి వరద నీరు చేరినట్లయితే మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలకు ప్రజలను తరలించడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

గోవిందరావుపేట మండలం జలమయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

గోవిందరావుపేట మండలం భారీ వర్షాలకు అతలాకుతలమైంది. పస్రాలో 163వ జాతీయ రహదారి కోతకు గురై రాకపోకలు బంద్ అయ్యాయి. గ్రామ పొలిమేరలోని గుండ్ల వాగు బ్రిడ్జి రెండు వైపులా కోతకు గురైంది. పలువురి మూగజీవాలు కొట్టుకుపోగా కొన్ని జీవాలు మృతిచెందాయి. వందలాధి ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయి. ఎస్సీ కాలనీ అభ్యుదయ కాలనీలో నీరు చేరడంతో పాఠశాలలో పునరావసకేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. రంగాపురం, రాఘవపట్నం, ప్రాజెక్ట్ నగర్, ఫ్రూట్ ఫారం, సోమల గడ్డ, ముత్త పురం, మొట్ల గూడెం, టప మంచే, నేతాజీ నగర్, అమ తండా, గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. రాకపోకలు నిలిచిపోయాయి. మరదలా పరిస్థితి తాహసీల్దార్ అల్లం రాజకుమార్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.





500 మందికి పునరావాసం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 500 మందికి పునరావాసం కల్పించారు. బాధితులకు గురువారం ఉదయం నుండి టిఫిన్ భోజన సదుపాయాలను కల్పిస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు మూడు వార్డులలో 250 కుటుంబాలు ముంపుకు గురైనట్లు ఆర్ఐ సుధాకర్ కార్యదర్శి శంకర్ పేర్కొన్నారు. సర్పంచ్ లావుడియా లక్ష్మి జోగ పునరావస బాధితులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయి కుమార్, ఎంపీటీసీలు ఆలూరు శ్రీనివాసరావు, గోపి దాసు ఏడుకొండలు, ఉపసర్పంచ్ అల్లంనేనీ హను మంతరావు, వార్డు సభ్యులు పెండింగ్ శ్రీకాంత్ బాధితులకు ధైర్యం చెప్పారు.

మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు

మండలంలోని పర్యాటక కేంద్రం లక్నవరం చెరువు గురువారం నుండి ఉధృతంగా మత్తడి పోస్తుంది. గత అర్ధరాత్రి 33 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోగా మత్తడి ప్రారంభమైనట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలుపుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు నాలుగు నుండి ఆరు అడుగుల పైబడి ఎత్తుతో మత్తడి పోయడం కొత్తగా చూస్తున్నామని స్థానికులు తెలుపుతున్నారు. వేలాడే వంతెన పైకి సుమారు రెండు ఫీట్ల ఎత్తున నీరు చేరి నీటిలో ఊగుతూ సందర్శకులకు కనువిందు చేసింది.

వరద బాధితులు ధైర్యంగా ఉండాలి

జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

వరదల వల్ల ఇబ్బంది పడ్డవారు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో మనోధైర్యంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని దయ్యాలవాగు గుండ్ల వాగు పరిసర ప్రాంతాల్లో దెబ్బతిన్న గహాలను ముంపుకు గురైన ప్రాంతాలను పరామర్శించి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. బాధితులను ధైర్యంగా ఉండాలని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ వరద బాధితులు గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికీ తరలి రావాలని సూచించారు.

జలదిగ్బంధంలో గణపురం మండల గ్రామాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని మొరంచవాగు పరిసర ప్రాంత గ్రామాలు జలదిగ్బంధంలో మునిగిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో మొరంచవాగు ఉదతంగా ప్రవహించడంతో పలు గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. గ్రామ ప్రజలు కాలు తీసి బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉండిపోయారు. బుధవారం రాత్రి నుండి 12 గంటల వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడడంతో కుంటలు చెరువులు పూర్తిగా నిండిపోయి. మత్తల్లు పడుతుండగా పలు కుంటలు తెగిపోయాయి. సీతారాంపురం గ్రామంలోని సిర్ర చెరువు. ధర్మ రావు పేట లోని ఊర చెరువు తెగిపోయాయి. గణప సముద్రం చెరువు పూర్తిగా నిండి ఆరు ఫీట్ల ఎత్తులో మత్తడి పడుతుండడంతో ఆ పరిసర ప్రాంతంలో ఉన్న ఇండ్లు పూర్తిగా మునిగిపోవడంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వారిని ప్రభుత్వ పాఠశాలలో కి తీసుకువచ్చి భోజన వసతులు కల్పించారు.



జలమయమైన కేటీపీపీ. ఓసి త్రీ ప్రాజెక్ట్

కేటీపీపీ సింగరేణి ఓసి త్రీ లో భారీగా నీరు చేరింది. దీంతో ఓసి త్రీ లో పనులు నిలిపివేయగా విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. మొదటి దశ 500 మెగావాట్లు రెండవ దశ 600 మెగావాట్లు ఉత్పత్తి జరుగుతుండగా భారీ వర్షానికి విద్యుత్తు కేంద్రం జలమమయమైంది . దీంతో విద్యుత్ ఉత్పత్తిని నిలిపి వేసే ఆలోచన లో అధికారులు ఉన్నారు. దీంతో రాష్ట్రంలో 1100 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి విఘాతం కలుగనుంది. విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేతపై కేటీపీపీ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారు.

ఆరు గంటల్లో 8 అడుగులు చేరిన నీరు

బుధవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి గణప సముద్రం చెరువు నిండి మత్తడి పడుతుంది. 6 గంటల్లో ఎనిమిది అడుగులకు నీరు చేరి 6 ఫీట్ల ఎత్తుతో మత్తడి పడుతుండడంతో పోసిన వరి నార్లు నీట మునిగాయి. 6 గంటల్లో చెరువు నిండి మత్తడి పోవడం చరిత్రలో మొదటిసారి అంటూ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గణప సముద్రం చెరువు మత్తడి 30 అడుగుల ఎత్తు ఉంటుంది. 30 అడుగులకు చేరితేనే మత్తడి పడుతుంది. బుధవారం ఉదయం వరకు 22 అడుగులు ఉన్న గణపసముద్రం చెరువు. రాత్రి కురిసిన వర్షానికి ఒక్కసారిగా చెరువు నుండి 6 ఫీట్ల ఎత్తుతో మత్తడి పోసింది.

మెడికల్ ఎమెర్జెన్సీ నిమిత్తం మాత్రమే బయటకు రావాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా జిల్లాలోని వాగులు, వంకలు,చెరువులు మరియు గోదావరి నది, మానేరు నది ఉదతంగా ప్రవహిస్తున్నాయని, జిల్లాలోని చాలా ప్రాంతాలలో రహదారులపై,లో లెవెల్ బ్రిడ్జి లపై వరద నీరు ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారాయని ప్రజలు పరిస్థితులకు అనుగుణంగా జిల్లా అధికారుల సూచనలను పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ అన్నారు. భారీ వర్షాలతో పరకాల - భూపాలపల్లి జాతీయ రహదారి పై మోరంచ వాగు ఉధతంగా ప్రవహిస్తూ, మోరంచ గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో, కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి, పరిస్థితిని సమీక్షించి, జలమయమయిన ప్రాంతాలలోని ప్రజలను పునరావాస కేంద్రానికి తరలింపుతో పాటు, సహాయ చర్యల్లో ఎస్పి పుల్లా కరుణాకర్ పాల్గొన్నారు. ఎగువన నుండి నీటి ఉధతిని ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండటంతో ప్రజలుప్రమాదాల భారీన పడకుండా మోరంచ వాగు వంతెనపై రాకపోకలను నిషేధించి బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకున్నారు. మోరంచ పల్లి గ్రామంలో వరదల్లో చిక్కుకున్న వారిని, చిట్యాల మండలం నైన్ పాకలో మరో 6 గురురిని హెలికాప్టర్ ద్వారా, రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడారు. అలాగే కొయ్యూరు పియస్ పరిధిలో మానెరు నదిలో చికుకున్న ఇద్దరిని ఎస్ఐ నరేష్ కాపాడారు. కాటారం మండలం గంగారంలో నదిలో చిక్కుకున్న నలుగురు వ్యక్తులను కలెక్టర్ భవేశ్ మిశ్రా చొరవతో స్థానిక కాటారం పోలీసులు కాపాడారు. మెడికల్ ఎమర్జెన్సీ కొరకు మాత్రమే ప్రజలు బయటకు రావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాలోల పోలిస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వరద ఉధతంగా ఉన్న ప్రాంతాల్లో వాగులు, చెరువులు దాటవద్దని అన్నారు. మత్స్యకారులు, రైతులు పశువుల కాపర్లు, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సెల్ఫీ లు తీసుకోవడానికి మత్తడి పోస్తున్న చెరువులు, పారుతున్న కాలువల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 పాటు జిల్లా పోలీసు కార్యాలయంలో వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలిపారు.



మంగపేటలో దంచికొట్టిన వాన

ముంపు ప్రాంతాలకు తరలిన అధికారులు

తెగిన అబ్బాయిగూడెం రోడ్డు రాకపోకలు బంద్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తూరు మొట్లగూడెం, కోమటిపల్లి, అబ్బాయిగూడెం, రాజుపేట, రమణక్కపేట గ్రామాల్లోని పలు కాలనీలు జల దిగ్బంధంలో ఉండడంతో మండల అధికారులు అప్రమత్తమయ్యారు. మండల ప్రత్యేక అధికారి తుల రవి, తహసీల్దర్ ఎం.శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ కుమారస్వామిలతో కూడిన బ్రుందం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ట్రాక్టర్ లో బయలు దేరారు. మండలంలోని కొత్తూరు మొట్లగూడెం గ్రామం అడవుల్లోని వరదలతో ముంపులు ముంపుకు గురి కాగా ఇల్లలోకి నీరు చేరి గ్రామస్తులు నీటమునగడంతో వారిని తక్షణ రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా అబ్బాయిగూడెం ప్రధాన రహదారి తెగిపోవడంతో ఆ గ్రామానికి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్దమైనట్లు తెలిపారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు తెలుపుతున్నట్లు మండల ప్రత్యేక అధికారి తుల రవి తెలిపారు.

పొంగిపొర్లుతున్న 'గౌరారం' వాగు

మండల కేంద్రంలోని గౌరారం వాగు ఉద్రుతంగా పారుతూ పొంగిపొర్లుతుండగా మరో వైపు గోదావరి వరదతో ఒడ్డుకోతకు మండల కేంద్రానికి ముప్పు పొంచి ఉంది. దీంతో మండల కేంద్రంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దక్షిణాన గౌరారం ఉత్తరాన గోదావరి వరవల్లతో మండల కేంద్రం జలమయమైంది పొద్మూరులోని బెస్తవాడ, ముస్లింవాగడ లోతట్లు ప్రాంతాల్లో వరదనీరు చేరి ఇల్లలోకి చేరగా సినిమాహాల్ వడ్డెర కాలనీలోకి గౌరారం పోటుతో ఇళ్లు మునిగిపోయాయి. గంపోనీగూడెంలోని గ్రోమోర్ ప్రాంతంలో మంగపేట-మణుగూరు ప్రదాన రహదారిపై వరద పొంగిపొర్లుతూ బీసీ కాలనీలోకి చేరి ఇళ్లు నీటమునిగాయి. మండల కేంద్రాన్ని నలుదిక్కులా వరద ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యకత్ం చేస్తున్నారు. ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో గౌరారం వాగు ప్రాంతం వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పోలీస్, రెవిన్యూ అధికారులు అప్పమత్తమై బాధితులను ఆదుకోవాలని, ముంపు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరుతున్నారు.

నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు నారుమల్లు

మండల కేంద్రంలో వరదలకు పలు ప్రభుత్వ కార్యాలయాలు నీట మునగగా గౌరారం వాగు ఉప్పొంగడంతో సమీపంలోని మిరప నారుమల్లు మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల కేంద్రానికి ఎగువన ఉన్న



అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు వరదనీరు పొంగి మండల కేంద్రం వైపు రావడంతో రైతువేధిక(వ్యవసాయశాఖ కార్యాలయం) నీట మునిగింది. రైతువేధిక ఎదురుగా ఉన్న మంగపేట-ఏటూరునాగారం ప్రధాన రహదారి సైతం వరదకు పూర్తిగా కొట్టుకునిపోయి గండిపడింది. గౌరారం వాగు పాత బ్రిడ్జీ కొత్త బ్రిడ్జీల సమీపంలో రైతులు పోసిన మిరప నారుమల్లు సైతం నీట మునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సుమారు 50 ఎకరాల్లోని కింటాన్నర మిరప గింజలు ఇటీవలే రైతులు నారుమల్లు పోయగా గౌరారంవాగు పొంగి నారుమల్ల మునగడంతో పూర్తిగా పాడైపోయి వంద మంది రైతులకు చెందిన సుమారు కోటిన్నర రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ప్రభుత్వం రెవిన్యూ హార్టీకల్చర్ అధికారులతో జాయింట్ సర్వే చేయించి తమను ఆదుకోవాలని లేకుంటే చావే శరణ్యమని వాపోయారు.

బాధితుకలు నాయకుల పరామర్శలు

వరద బాధితులను బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. గౌరారంవాగు పొంగిపొర్లడంతో సినిమా హాల్ వడ్డెర కాలనీలోకి వరదనీరు చేరి ఇళ్లు ముంపుకు గురి కాగా బీఆర్ఎస్ మండల అద్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ పరాయర్శించి ప్రభుత్వం ఆదుకుంటుందని బాదితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వరద ముంపు బాదితులైన వడ్డెరలు తాము ప్రతి ఏటా వరదలకు ముంపుకు గురవుతున్నామని తమను వరదల సమయంలోనే తప్ప తర్వాత పట్టించుకోవడంలేదని తమ కాలనీలో పక్కా గహాలు, రోడ్డు, కరెంట్ వసతి కల్పించాలని కోరారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. కాగా సమస్యలను పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. అలాగే గౌరారం వాగు ముంపుకు గురైన మిరప నారు రైతులను కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలోని పార్టీ నాయకుల బృందం పరామర్శించింది 25 ఎకరాల్లో సుమారు కోటిన్నర వరకు రైతులు తీవ్రంగా నష్టపోయామని అకాలంగా జరిగిన నష్టంతో తాము వీధినపడ్డట్లు రైతులు తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క తమ వైపు నుండి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి తమను ఆదుకునేలా సహకరించాలని రైతులు కాంగ్రెస్ నాయకులను వేడుకున్నారు.



ములుగు జిల్లా అతలాకుతలం

వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

36 మంది ప్రయాణికులను కాపాడిన పోలీసులు

నవతెలంగాణ- ములుగు

గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లా అంత అతలాకుతలంగా మారింది. గ్రామాలు, రోడ్లన్నీ జలమయ్యాయి. వాగులు వంకలు వాగులు వంకలు పొంగిపొర్లుతుండడంతో జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు సమీపంలోని మేడి వాగు వద్ద వరద జాతీయ రహదారిపై ప్రవహించడం, పస్రా సమీపంలోని గుండ్ల వాగు బ్రిడ్జికి గండిపడడంతో కింది మండలాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. జంపన్న వాగు ఉధతికి మేడారం రెడ్డిగూడెం, ఊరటం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో పాటు జంపన్న సమీపంలో చిరు వ్యాపారులు 8 మంది వరదలో చిక్కుకోవడంతో రిస్కి టీం బృందాలు పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. మంగపేట సమీపంలోని బోర్ నర్సాపూర్ మధ్య అలా గౌరారం వాగు బ్రిడ్జిపై వరద ప్రవహిస్తుండడంతో అక్కడ కూడా రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపూర్ మండలం బూరుగు పేట, లక్ష్మీదేవి పేట్ గ్రామాల మధ్య గల మారేడుగొండ గండి చెరువులో నీరంతా వధాగా పోవడంతో పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు మండలం జాకారం సమీపంలోని పనేసా మోరి వద్ద హైదరాబాద్ నుంచి మంగపేట 36 మందితో వెళ్తున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు వరదలుచుకోకపోవడంతో ప్రయాణికులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో వారిని రక్షించారు. ఏలాంటి ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం సహాయ చర్యలో నిమగ్నమైంది.

వర్షానికి భూపాలపల్లి అతలాకుతలం

వరద సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భారీ వర్షాలతో, ముఖ్యంగా బుధవారం రాత్రి నుండి గురువారం కురిసిన వర్షంతో భూపాలపల్లి అతలాకుతులమైంది. జనజీవనం అస్తవ్యస్తమైంది. భూపాలపల్లి చుట్టూ వరద నీరు చేరడం, భూపాలపల్లి పరకాల మెయిన్ రోడ్డుపై నుండి వరద నీరు ప్రవహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడం జరిగింది. మోరంచవాగు ఉధతంగా ప్రవహించడంతో ఊరు మొత్తం మునిగిపోవడంతో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలో పాల్గొని అనేకమందిని రక్షించారు. ఏరియాలోని ఉపరితల గనులైన కేటికే ఓసి టూ, త్రీ గనులలో ఉత్పత్తి స్తంభించింది. బుధవారం రాత్రి కురిసిన వర్షంతో ఓసి టు గని వద్ద వరద విపరీతంగా రావడంతో గనిలోనికి ఉద్యోగులు రాలేని పరిస్థితిలో యాజమాన్యం మొదటి షిఫ్ట్ ఉద్యోగులకు లే ఆఫ్ ప్రకటించింది. వరద నీరు మిలీనియం క్వార్టర్స్ ను చుట్టుముట్టింది. అసలే భారీ వర్షం, వరద నీరు దీనికి తోడు జియో సెల్ ఫోన్ నెట్వర్క్ ఉదయం నుండి పనిచేయక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచార సేకరణకు విఘాతం కలిగింది.

ఏజెన్సీ అతలాకుతలం

నవతెలంగాణ -తాడ్వాయి

చా లామంది ఆదివాసి రైతుల ఇల్లు కూలిపోయాయి. ఆదివాసి రైతులు రోధనలు మిన్నం టాయి. ఇదే వరద ఉధృతికి పోచాపూర్ గ్రామం మీద ప్రభావం చూపించింది. పోచ పూర్ లో 12 దుక్కిటెద్దులు మతి చెందాయి. పోచ పూర్ గ్రామ ఆదివాసి రైతులు కూడా రోధనలు మిన్నంటాయి. ఇక లింగాల ఏజెన్సీలో పిడుగు పడి పూణెం రామయ్య అని ఆదివాసి రైతుకు చెందిన దుక్కిటేద్దు మతి చెందింది. లింగాల చెరువు అలుగుపడి పూసి పారింది. లింగాల స్తూపం నుండి మామిడిగూడెం మీదుగా గుండాల వేసిన డబల్ రోడ్డు బోటిలింగాల వద్ద పూర్తిగా ధ్వంసం అయింది. లింగాల బంధాల బొల్లెపెల్లి కోసాపురం అల్లిగూడెం గ్రామాల ఆదివాసి రైతుల పొలాలు ఇసుక మేటర్ కొట్టి లక్షల విలువ చేసే పంట పొలాలు నాశనం అయిపోయాయి. బంధాల స్థానిక సర్పంచులు ఊకే మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, లింగాల సర్పంచ్ ఊకే మౌనిక నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రశాంత్ లు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చుకుంటూ ఎప్పటికప్పటికీ సాహాయక చర్యలు చేపడుతున్నారు. లింగాల టూ పస్రా రోడ్డు కూడా ధ్వంసం అయింది. రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. నష్టపోయిన ఆదివాసి రైతులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని, పలు ఆదివాసి గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.

తెగిన చెరువులు, కుంటలు... రాకపోకలు బంద్

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని మడతపల్లి పెద్ద చెరువు, దమ్మన్నపేటలోని చెరువు చిన్న కొడపాక చెరువులకు తెగి గండ్లు పడడంతో గ్రామాల్లోకి పెద్ద ఎత్తున నీరు చేరింది. దీంతో ఆ నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు అవస్థలను ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీళ్ల చిన్న బస్టాండ్ సమీపంలోని ఇళ్లలోకి వరద నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో శిథిలావస్థలో ఇల్లు కూలిపోయాయి. సుల్తాన్పూర్ జంషెడ్ బిగ్ పేట మధ్యలోని లో లెవెల్ వంతెన ఒకసారిగా తెగిపోవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. గత రాత్రి కురిసిన అతి భారీ వర్షం కురవడంతో మండల కేంద్రంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల్లోని విద్యుత్తు స్తంభాలు విరిగిపడి, చెట్లు కూలిపడంతో రాత్రి నుండి నేటి సాయంత్రం వరకు విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి పై చలివాగు వద్ద చలి వాగు ఉదత ఉధత పెరగడంతో, రోడ్డు తెగిపోవడంతో పరకాల నుండి భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలు రవాణా వ్యవస్థ లేకపోవడంతో త్రీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని రుపిరెడ్డిపల్లి గ్రామంలోని రామాలయంలోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో గ్రామాల్లోకి ప్రవేశించేటట్లు ఉండడంతో, గ్రామస్తులందరూ కలిసి పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిని గండి కొట్టి నీటిని చెరువులోకి మళ్లించారు.

చిన్న కొడపాక చెరువు కట్ట మరమ్మతులు చేపట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గోరికొత్తపల్లి మండలం చిన్న కోడపాక చెరువు కట్ట మరమ్మత్తులను చేపట్టాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చిన్నకోడపాక గ్రామంలోని సుమారు 1500ఎకరాల ఆయకట్టుకు చుట్టూ పది గ్రామాలలో రైతుల పంటలకు సాగునీరు అందించే పెద్ద దిక్కు అయినా చిన్న కొడపాక పెద్ద చెరువు గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి చెరువు కట్ట తెగడం రైతాంగానికి 10 గ్రామాల ప్రజలకు తీవ్రని అన్యాయమన్నారు. గతంలో చెరువు మరమ్మతులు చేసినప్పుడు చాపలు పోకుండా వలపెట్టడంతో నాసు ఎరుకుపోయి కట్ట తెగడానికి కారణమైందని ఈ విషయంలో ఇంజనీరింగ్ అధికారులు సరిగా స్పందించకపోవడంతో చెరువు కట్ట తెగిందని ఆయన అన్నారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని కట్ట మరమ్మతులు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తెగిపోయిన కట్టను మరమ్మతు చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ - నడికూడ



ముంపు ప్రాంతాల గ్రామాలను తహసిల్దార్ వి మహేందర్, ఉప తహసిల్దార్ సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమ నాయక్ గురువారం పరిశీలించారు. మండలంలోని చౌట్ పర్తి నల్లకుంట చెరువు నిండి గండిపడి తెగిపోయింది. నార్లాపూర్ గ్రామానికి ఇతర గ్రామాల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కూడా వాగు పొంగిపోవడం వల్ల రోడ్లకు అంతరాయం కలిగింది. నార్లాపూర్ గ్రామంలో కొన్ని ఇండ్లలోకి నీళ్లు రావడం వలన వాళ్లను సురక్షితమైన ప్రదేశమునకు తరలించటం జరిగిందని తహసిల్దార్ మహేందర్ తెలిపారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

శుక్రవారం 28 జూలై 2023

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-హన్మకొండ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్ లో అనేక ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు కాలనీలో జలమయ్యే జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు వచ్చి ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రాంతంలో ప్రజలను స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు తన అనుచరులతో కలిసి స్వయంగా నీళ్ల లోకి దిగి బాధితులను పునరావాస కేంద్రాలకు చేర్పించారు. కాలనీవాసులు కార్పొరేటర్‌ను అభినందించారు.



నయీమ్‌నగర్ ప్రాంతం జలమయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కరీంనగర్ జాతీయ రహదారి నయీమ్ నగర్ పెద్ద మోరి వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షాకాలం వచ్చిందంటే స్థానికలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు చూడడం పోవడం ఎంతో చేసినట్టుగా ఫోటోలకు ఫోజు ఇవ్వడం తప్ప పెద్ద మోరి పరిస్థితి మారని దుస్థితి. దీంతో ఏటా ఇదే పరిస్థితి నెలకొంది. మంత్రి కేటీ రామారావు ఇక్కడి పరిస్థితిని పర్యవేక్షించి ఆరు నెలల్లో పెద్దమోరీ అభివద్ధి చేస్తామని చెప్పి విస్మరించారు. జాతీయ రహదారి కరీంనగర్ హైవే ఈ బ్రిడ్జి నుండి రోజుకు వందలాది మంది వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. వడ్డేపల్లి చెరువు మత్తడి పడడంతో ఆ వరద మొత్తం నయీమ్ నగర్ పెద్దమొరీ నుండి చుట్టుపక్క ప్రాంతాల గుండా పోతోంది. నిన్న సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షానికి కరెంటు లేకపోవడం, ఇంట్లోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడ్డారు. నయీమ్ నగర్ పెద్దమోరీ నుండి వరదల్లోకార్లు, ఆటోలు, బీరవాలు కొట్టుకు పోయాయి. ఇప్పటికైనా వెంటనే మోరీకి శాశ్వత మరమ్మతులు చేయాలని స్థానికులు కోరారు.

వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన రహీమ్

నయీమ్ నగర్, పోచమ్మ కుంట, లష్కర్ సింగారం, నందిత నగర్, రామ్ నగర్, రాజాజీ నగర్, విద్యా నగర్, కాలనీను టీడీపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ యండ రహీమ్ గురువారం పర్యటించి స్థానికులకు తగ్గు జాగ్రత్తలు చెప్పారు. గతంలో మునిసిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్థానికంగా పర్యటించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పి ఏడాదైనా పట్టించుకోవట్లేదన్నారు. హన్మకొండలో దాస్యం కుటుంబ పాలన సాగుతోందన్నారు. భూ కబ్జాల వల్లే నేడు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. భారీ వర్షాలకు కాకతీయ యూనివర్సిటీ సిగ్నల్ పాయింట్ జంక్షన్ లోని ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం విరిగి కింద పడిపోయింది. ఎవరికి ఏం ప్రమాదం జరగలేదు. హన్మకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని విరిగిన స్తంభాన్ని తీసివేయించారు. రోడ్లు అన్ని అంతల మాయమయ్యాయని వాహనదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పోచమ్మ కుంటలో వరద నీరు ఇండ్లలోకి చేరింది. ఈ రోడ్డులో పి.హెచ్.సి ఆస్పటల్ ఉంది. ఇక్కడికి రావడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాపతి నిధులు కార్పొరేటర్లు అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో హనుమకొండ చౌరస్తాలో సెల్లార్ లోకి నీరు చేరడంతో హనుమకొండ చౌరస్తా ప్రాంతం మొత్తం జలమైపోయింది వ్యాపారస్తులు ఆవేదనకు గురయ్యారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో నాయిని పర్యటన

హనుమకొండ , పెగడపల్లి డబ్బాల్ డబుల్ బెడ్ రూమ్ వద్ద హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించి బాధితులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు భోజనం అందించడం జరిగింది వర్షాకాలా సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట పవన్, రాహుల్ రెడ్డి, ఎర్ర మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరవ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు పర్యటన

గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 6వ డివిజన్ బొక్కలగడ్డ ప్రాంతంలో నడుములోతుగా ప్రవహిస్తున్న వరదలో స్థానిక కార్పొరేటర్ చెన్నంమధు పర్యటించాఉరు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేస్తానని వారికి హామీ ఇచ్చారు పలు కాలనీలలో విద్యుత్ వైర్లు తెగి పడడం భారీ వక్షాలు నేలకోరిగాయి. మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులను ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్, సీనియర్ నాయకులు రావర్తి రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.



జలమయమైన ఐనవోలు మండలం

నవతెలంగాణ - ఐనవోలు

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామంలో బంజరు చెరువు మత్తడి నీరు ఎక్కువగా ప్రవహిస్తున్న కారణంగా ఆయకట్టు భూములలో పంట పొలాలు నీట మునిగిపోయాయి. సాగుభూములు సైతం ఇసుక మేటలుగా మారాయి. వరద అధికముగా రావడం మూలముగా పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి, ప్రతి, మొక్కజొన్న పంటలు ఆదిలోనే దెబ్బతిన్నాయని రైతు కావటి వెంకన్న తన పొలంలో ఆందోళన వ్యక్తం చేశారు.

మత్తడి ఉధృతం తగ్గించే చర్యలు:

మండలంలో వరుసగా నాలుగు రోజులుగా వర్షాలు కురిసిన సందర్భంగా కొండపర్తి గ్రామంలో చెరువుల మత్తడి ఉధతం ఎక్కువ కావడం వల్ల చెరువులు తెగే ప్రమాదం పొంచి ఉంది. దీనిని గమనించి పిల్ల కాలువ వద్ద గండి పెట్టి చెరువు తెగిపోయే ప్రమాదం నుండి రక్షించారు. సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్, గ్రామస్తులు ఉప సర్పంచి కంజరల్ల సంపత్ రావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, ఉప అధ్యక్షుడు నీరటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నీరటి రాంబాబు, కార్యవర్గ సభ్యులు గురం వెంకటేశ్వర్లు, నీరటి బుచ్చిరాజు, బోళ్ల మలయ్య, మునిగేలా సాయిలు, నీరటి రాజు, పిట్టల యాదగిరి, సలహా దారులు నీరటి యాదగిరి, కేశ బోయిన వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

నవతెలంగాణ- హన్మకొండ



హనుమకొండలో నీట మునిగిన పలు ప్రాంతాల్లో బాధితులకు రోటరీ క్లబ్, ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. వర్షం బాధితులైన ఏషియన్ మాల్ ప్రాంత గుడి గుడిసె వాసులకు ఉదయం బ్రెడ్, స్నాక్స్ సుమారు 100 కుటుంబాలకు పంపిణీ చేశారు. కొందరు రోడ్ సైడ్ హాకర్స్ కు కూడా అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీ, పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా వారు రైతులకు ధైర్యం చెప్పి భవిష్యత్తులో కూడా ఏ అవసరం ఉన్నా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..

ఆపత్కాలంలో అండగా ఉందాం : చీఫ్‌విప్





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఆపత్కాలంలో అండగా ఉందామని, రాజకీయాలు వద్దని, వరద, ముంపు బాధితులకు సాయం చేద్దామని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం వరద ప్రవాహ ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించారు. ప్రత్యక్షంగా సహాయక చర్యలు పాల్గొని పునరావస కేంద్రాల్లో ఉన్నవారికి ఆహారాన్ని అందించారు. వడ్డేపల్లి చెరువు వరద ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ 61వ డివిజన్ అధ్యక్షులు రామ రాజ్ ఇల్లు వర్షానికి కూలిపోగా వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. వడ్డేపల్లి సీతారా మాలయం వద్ద చెట్టు కూలగడీఆర్ఎఫ్ బందంతో కూలిన చెట్టును తొలగించారు. అనంతరం ఎన్జీవోస్ కాలనీ రోడ్ లోని వడ్డేపల్లి చెరువు తూము వరద కాలువను పరిశీలించారు. కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, ఏసిపి కిరణ్ కుమార్, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను సీపీఐ(ఎం) సర్వే

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో టీఎన్జీఎస్ కాలనీ గోపాలపురం గుడిసె సెంటర్లో వడ్డేపల్లి చెరువు నుండి వచ్చే కాలువను టీఎన్జీవోస్ కాలనీని, చర్చి ఏరియా ని జవహర్ కాలనీని బుధవారం సర్వే చేశారు. వారం రోజుల నుండి పడుతున్న వర్షాల వల్ల టీఎన్జీఎస్ కాలనీ జవర్ కాలనీ జలమయమైందని వారు అన్నారు. వడ్డేపల్లి నుండి వచ్చేటువంటి కాల్వకు బాక్స్ డ్రైనేజీ నిర్మించి 100 ఫీట్ల రోడ్డు నుండి పోయే కాలువకు అనుసంధానం చేసినట్లయితే హనుమకొండ 56 డివిజన్ 53వ డివిజన్ ముంపుకు గురి కాదన్నారు. ప్రభుత్వం బాక్స్ డ్రైనేజీ నిర్మించాలని, కూడా డెవలప్మెంట్ అథారిటీ బాక్స్ డ్రైనేజీ కి నిధులు కేటాయించాలని కోరారు. మండల కమిటీ నాయకులు వల్లెపు రాజు, రవీంద్రచారి,శంకర్ ,శేఖర్,శ్రీను, ఎన్టీఆర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు

నిర్విరామంగా కురుస్తున్న వర్షాల కారణంగా గోపాల్ పూర్ చెరువు కట్టకి దిగువన ఉన్న అంగన్‌వాడీ సెంటర్ నీటి వరదలో మునిగిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, సీఐటీయూ జిల్లా కన్వీనర్ రజిత తెలిపారు. గోపాలపురం గుడిసె కేంద్రంలో వరద తాకిడికి గోపాలపురం గుడిసె కేంద్రంలో రొయ్యల పార్వతి రేకుల ఇల్లు కొట్టుకు పోయింది. గోపాల్ పూర్ చెరువులోవేసుకున్న గుడిసెలు విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తిగా నీటిలో మునిగిపోయియ. హనుమకొండ మండల తాసిల్దార్ అధికారి కార్యాలయము పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి ఫారెస్ట్ ఆఫీసు నుండి ఎన్ఐటి పెట్రోల్ పంపు వరకు ఉన్న రోడ్లు జలమయ మయ్యాయి. బ్యాంక్ కాలనీ ప్రశాంత్ నగర్, జవహర్ నగర్ ఎన్జీవోస్ కాలనీ అశోక్ కాలనీ రాజాజీ నగర్ గాంధీనగర్ విద్యానగర్‌సమ్మయ్య నగర్ వరద నీటితో నిండిపోయాయి.

పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు

అప్రమత్తమైన కార్పోరేషన్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం

నవతెలంగాణ-హసన్‌పర్తి




భారీ వర్షాలతో మండల కేంద్రం హసన్‌పర్తి పెద్ద చెరువుతో పాటు మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, పెంబర్తి, గంటూర్‌పల్లి, నాగారం, సూదన్‌పల్లి, మల్లారెడ్డిపల్లి, సిద్దాపూర్, బైరాన్‌పల్లి, వంగపహాడ్, ముచ్చెర్ల, సీతనాగారం, పెగడపల్లి, భీమారం, రామారం గ్రామాలలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో హసన్‌పర్తి నుంచి హన్మకొండకు వెళ్లే ప్రధాన రహదారి చింతగట్టు క్యాంపు వద్ద పెండ్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. చింతగట్టు పెండివాగు ఉప్పొంగడంతో ఒక కారు, ప్రైవేటు బస్సు వాగులో చిక్కుకుంది. దీవంతో కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య, కార్పోరేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ బాషానాయక్, కార్పోరేషన్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైన వరదలో చిక్కుకున్న కారు, బస్సు ప్రయాణికులను రక్షించి బయటకు తీసుకువచ్చారు. అలాగే హసన్‌పర్తి చెన్నంగి చెరువులోకి వరద నీరు చేరడంతో సినిమా థియేటర్ సమీప ప్రాంతాలలోని పలు కాలనీలు పూర్తిగా జలమయ మయ్యాయి. వెంటనే అప్రమత్తమైన హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, కార్పోరేషన్ జవాన్లు పరిస్థితిని సమీక్షించి వరద ప్రాంతాలను సందర్శించి రక్షణ చర్యలు చేపట్టారు. చెన్నంగి చెరువు సినిమా థియేటర్ ప్రాంతంలోని పలు కాలనీలకి చేరుతున్న వరద నీటి ఉధృతిని తగ్గించేందు సహాయక చర్యలు చేపట్టారు. అలాగే సీతంపేట, సిద్దాపూర్, నాగారం పలు గ్రామాలలో వరద నీటి ఉధృతిని సమీక్షించిన ఎంపీడీఓ రామక్రిష్ణ, ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు ఆయా గ్రామాలలో ముంపు ప్రాంతాలను పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాలలో ఇబ్బందులు తలెత్తకుంట అధికారులు సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. మండలంలోని ఆయా ప్రాంతాలలో భారీ వర్షాలతో రహదారులు దిగ్బంధమయ్యాయి. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు స్తంబించిపోయాయి. సీతంపేట-హసన్‌పర్తి గ్రామాల మధ్య సీతంపేట చెరువు మత్తడి ఉధృతితతో రెండు గ్రామాలకు రాకపోకాలు నిలిచిపోయాయి. అలాగే హసన్‌పర్తి-హన్మకొండ ప్రధాన రహదారిపై చింతగట్టు క్యాంపులో పెండ్లివాగు ఉధృతితో రహదారి జలదిగ్బంధంలో చిక్కుకొని రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో చింతగట్టు క్యాంపు ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా చింతగట్టు క్యాంపు నుంచి వివిధ ప్రాంతాలకు రహదారి రాకపోకలను మళ్లించారు. అలాగే మల్లారెడ్డిపల్లి, సిద్దాపూర్ గ్రామాలలో చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సీతానాగారం -బైరాన్‌పల్లి, సూదన్‌పల్లి-మల్లారెడ్డిపల్లి, గ్రామాలలో చెరువులు, కుంటలు అలుగుపారడవంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు భారీ వర్షాల కారణంగా అవసరమైతే తప్పా ఇంటి నుంచి బయటకు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మైలారం దళిత కాలనీలోకి చేరిన నీరు

నవతెలంగాణ-శాయంపేట





ఇటీవల మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని 24 గ్రామాలు పూర్తిగా జల మయమయ్యాయి. పంట చేలల్లో నీరు నిండి చెరువులను తలపిస్తున్నాయి. మండలంలోని మైలారం గ్రామంలోని పెద్ద చెరువులోకి భారీగా వరద నీరు రావడంతో సమీపంలోని దళిత కాలనీ లోని ఇండ్లలోకి బుధవారం రాత్రి వరద నీరు చేరింది. వెంటనే స్పందించిన స్థానిక సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ ట్రాక్టర్ సహాయంతో నిర్వాసితులను గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలించారు. వరద నీటిలో కాలనీవాసుల ఇండ్లలో ఉన్న నిత్యవసర వస్తువులు పత్తి నీటిలో మునిగిపోయాయి. గురువారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై డి. దేవేందర్ సందర్శించి శాయంపేట రైతు వేదికలో వసతి ఏర్పాటు చేస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. శాయంపేట మైలారం గ్రామాల మధ్య రోడ్డుపై చెట్లు కూలిపోవడంతో సర్పంచి ప్రసాద్ చెట్లను నరికి వేయించి తొలగించారు. నిర్వాసితులకు గ్రామపంచాయతీలోనే భోజన వసతిని సర్పంచ్ సమకూర్చారు. మైలారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, శాయంపేటలోని పశు వైద్యశాల ప్రాంగణాలు నీటితో నిండిపోయాయి. మండల పరిధిలోని చెరువులు కుంటలు మొత్తలు పోస్తూ పరవళ్ళు తొక్కుతున్నాయి. చలివాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరి అలుగు పోస్తుంది.

కల్వర్టుకు బుంగ, పొంచి ఉన్న ప్రమాదం

శాయంపేట మైలారం గ్రామాల మధ్య పశు వైద్యశాల సమీపంలో లో లెవెల్ వంతెన పై నిర్మించిన కల్వర్టు నిర్మాణం ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బుంగ పడింది. భారీ వాహనాలు ఆ దారి గుండా వెళ్తే పూర్తిగా కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. పశు వైద్యశాల సమీపంలో లో లెవెల్ వంతెన ఉండగా దాని పైనుండి ఎప్పటికీ నీరు ప్రవహిస్తుండడంతో పాకురు పడి వాహనాలు స్కిడ్ అయి ప్రమాదాల బారిన పడడంతో, ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ తో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. నాణ్యత లోపంతో పైపులు వేసి రెండు పక్కల కల్వర్టు నిర్మాణం చేసి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పైపుల మధ్య దూరం పెరిగి బుంగ పడింది. ఈ దారి గుండా భారీ వాహనాలు వెళితే రోడ్డు కూలిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విద్యుత్ స్తంభం పైన ఉన్న ఎలుకను తినేందుకు తాడిజెర్రీ పాము ట్రాన్స్ఫారం పక్కన ఉన్న ఆన్ ఆఫ్ పైకి వెళ్లి ఎలుకను తిని విద్యుత్ షాక్ తో మరణించింది. గాలి విచినప్పుడల్లా చనిపోయిన పాము ఫీజులకు తగిలి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దీంతో జేఎల్ఎం విష్ణు శాయంపేట గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్లు మొత్తం పరిశీలించగా, అల్లం వేణుమాధవ్ పౌల్ట్రీ ఫామ్ దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద నున్న ఆన్ ఆఫ్ సిస్టంపై పెద్ద తాడిజెర్రీ పాము విద్యుత్ షాక్ తో చనిపోయి కనిపించింది. కర్ర సహాయంతో పామును తొలగించి విద్యుత్తును క్రమబద్ధీకరించారు.



నీట మునిగిన కాజీపేట పరిసర ప్రాంతాలు

నవతెలంగాణ-కాజీపేట

గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాజీపేట పరిసర ప్రాంతాలలోని గ్రామాలు కాలనీలో నీడ మునిగాయి, కాజీపేట మండల పరిధిలోని కడిపికొండ ఎస్సీ కాలనీ, మడికొండ ఎం.ఎన్ నగర్, ఎస్సీ కాలనీ, తరాలపల్లి బట్టుపల్లి ఇందిరమ్మ కాలనీ, దర్గా కాజీపేట బియబాని నగర్, బోడ గుట్ట, రాంనగర్ కుమ్మరిగూడెం కొత్తపల్లి, సోమిడి గ్రామాలలో పలు కాలనీలో నీట మునిగాయి. భారీ వర్షాలతో నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నీట మునిగిన ప్రాంతాలను పలు శాఖల అధికారులు సందర్శించి నిలిచిపోయిన నీటిని డ్రైనేజీల గుండా బయటికి పంపించడానికి చర్యలు చేపట్టారు.

సురక్షిత ప్రాంతాలకు తరలింపు..

కాజీపేట మండల పరిధిలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలకు ఇల్లు సైతం నీట మునిగిపోవడంతో ప్రజలను పలు శాఖల అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాజీపేట మండలం లోని బట్టుపల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఇందిరమ్మ కాలనీ పూర్తిగా నీడమనగరంతో కాలనీవాసులను కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, మడికొండ సిఐ వేణు శాఖల అధికారులతో కలిసి స్థానికుల సహకారంతో కాలనీ ప్రజలను సురక్షితంగా ఇందులోంచి బయటికి తీసుకొచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఏసీపి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ దారి నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సమాచారం అందిస్తే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని అన్నారు..



ప్రభుత్వ విధానాలను నిరుద్యోగ యువత నిలదీయాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గద్దం వెంకటేష్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఇవ్వని బిజెపి ప్రభుత్వాన్ని సోషల్ మీడియా వేదికగా నిలదీయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి గద్దం వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ, రాంనగర్ లోని సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ జిల్లా సోషల్ మీడియా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏమి చేయకుండానే బాగా చేశామని సామాజిక మాధ్యమాలలో విస్తతంగా ప్రచారం చేసుకుంటుందని, దాన్ని యువత ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఎండగట్టాలని, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరుద్యోగ యువతలోకి తీసుకెళ్లాలని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు దాని ప్రస్తావన చేయకుండా, ప్రజల్లో అనైక్యతను సష్టిస్తూ, మతం పేరుతో ఉద్రిక్తలను రెచ్చగొడుతూ, యువతను ఆలోచించకుండా చేస్తుందని, వాస్తవాలను గ్రహించి యువత మోసపూరిత విధానాలపై సోషల్ మీడియా వేదికగా బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలని, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి దోగ్గెల తిరుపతి , జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్స్ చిరంజీవి, చిట్యాల విజయ్ కుమార్, నాయకులు మాటూరి సతీష్, శివరాత్రి కర్ణాకర్, అనంతగిరి దేవేందర్, సముద్రాల అనిల్, లింగాల ప్రణయ్, రాచపూడి యువన్, డి.సింధు లు పాల్గొన్నారు.

నడికూడలో జనం ఇక్కట్లు

ఇండ్ల పైకెక్కిన నార్లాపూర్ గ్రామస్తులు

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని పలు గ్రామాలు మంగళవారం నుండి కురుస్తున్న భారీ వర్షాలతో జలదిగ్బంధంలో చుట్టుకున్నాయి. గురువారం నార్లాపూర్ వాగు ఉధతితో గ్రామస్తులు ఇండ్లపై చేరుకొని ఆర్తనాదాలు చేశారు. ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్ గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులకు ధైర్యం చెబుతూ ఇండ్ల పైకెక్కిన గ్రామస్తులను తాడు సాయంతో బయటకు తీసుకొచ్చారు. గ్రామంలోని చెరువు నిండి కట్ట తెగిపోయే పరిస్థితికి రావడంతో అధికారుల సూచన మేరకు వరద గ్రామం వైపు రాకుండా గండిపెట్టినట్లు ఎంపీపీ తెలిపారు. నర్సక్కపల్లి, కంఠాత్మకూర్, నడికూడ, సర్వాపూర్, కౌకొండ తదితర గ్రామాలలో కొన్ని ప్రాంతాల్లో పాత ఇండ్లు కూలిపోయాయి. గ్రామస్తులు ఇండ్ల నుండి బయటకు రాకుండా అధికారులు, పోలీసులు, గ్రామ సర్పంచులు సహాయ సహకారలు అందిస్తున్నారు.



సముద్రాన్ని తలపించేలా కంటాత్మకూరు వాగు

నడికూడ మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో గ్రామ పాలకవర్గం, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది వర్షాలను సైతం లెక్కచేయకుండా రహదారుల వెంబడి ఎక్కడైతే వాగులు ఎక్కువ పారుతున్నయో అక్కడ దృష్టి పెట్టి ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉన్నారు. కంఠాత్మకూర్ వాగు పొంగి పొర్లడండంతో పరకాల హనుమకొండ వెళ్లే ప్రయాణికులు,కంటాత్మకూరు నుండి ఆరేపల్లి కి వెళ్లే కల్వర్టులో కూడా రాకపోకలు నిలిచి పోయాయి లోలెవెల బ్రిడ్జిపై వరద తగ్గేవరకు ప్రయాణికులు దాటే ప్రయత్నం చేయకూడదని పోలీసుల, అధికారులు హెచ్చరించారు

కొట్టుకుపోయిన రోడ్డు కల్వర్టు

మండలంలోని ధర్మారం గ్రామం నుండి కౌకొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన భారీ వర్షాల వరద ఉధతికి కల్వర్టు పక్కన రోడ్డు ధ్వంసమై పక్కనే ఉన్న చెట్టు వేర్లతో సహా తేలి ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరగక ముందే అధికారులు, పాలకులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇండ్లలోకి చేరిన వరద నీరు.

మండలంలోని సర్వాపూర్ గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఇండ్లలోకి చేరింది. గ్రామస్తులంతా అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ భోగి శ్రీలత రవీందర్ సూచించారు. ఇండ్లలోకి చేరిన వరద నీటిలో గ్రామస్తులు వలలు పట్టుకొని చేపలను వేటాడారు. వరద నీరు ఇండ్లలోకి చేరడంతో ప్రజలు ఇంట్లో సామాగ్రి మొత్తం తడిచిపోయి ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు మోకాలు బంటి నీరులో ఉండేదెలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం చుట్టూ చెరువులు ఉండడంతో చెరువుల వరద మొత్తం గ్రామం పైనుండే వెళ్తుంది. ఇప్పటికే గ్రామం మొత్తం జలమయమైపోయింది. ఇంకా వర్షాలు పడితే ఇండ్లు కూలి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



నీట మునిగిన కస్తూర్బా బాలిక పాఠశాల

నవతెలంగాణ-ఎల్కతుర్తి

భారీ వర్షాలకు అన్నదాతకు తీరని నష్టం ఎదురయింది. వాగులు వంకలు పొంగుతున్నాయి. అన్ని చెరువుల నుండి మత్తడులు దుంకుతున్నాయి. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాల పూర్తిగా నీట మునిగిపోయాయి. వందలాది ఎకరాల వరి నాట్లు మునిగిపోయాయి. ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శర్వాన్కర్, ఎస్సై గోదారి రాజకుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు ట్రాక్టర్లతో విద్యార్థినులను స్కూల్ నుండి బయటికి తీసుకువచ్చి, ప్రైవేటు స్కూల్ బస్సుల ద్వారా మోడల్ స్కూల్‌కు తరలించారు. వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలని తాసిల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ఆదేశించారు.



కమ్మరిపేటలో కూలిన 4 ఇండ్ల గోడలు

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం కమ్మరిపేట గ్రామపరిధిలో జరుపుల రాజమ్మ భర్త భిక్షపతి, జోడుముంతల రాజయ్య తండ్రి నర్సయ్య, గూటం సంపత్ తండ్రి రామస్వామి, చిలుపూరి రాకేష్ తండ్రి రవీందర్ నలుగురి ఇండ్ల గోడలు కూలాయి. దీంతో ఆయా కుటుంబాలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. మండల వ్యాప్తంగా వర్షాలవల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతుండడంతో వాగులు దాటలేని పరిస్థితి ఉంది. ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు .

